RNI NO.TELTEL / 2013 /50370

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

# జనంసాక్షి

www.janamsakshi.org

బుధవారం 17.09.2025 | సంపుటి :12 సంచిక : 59 | పేజీలు :12 వెల : రూ. 4/-

హైదరాబాద్ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

ప్రకటనల కోసం సంప్రదించండి
98483 28698

సామాన్యుని స్వరం
JANAMSAKSHI TV

## ఎస్‌పీడీసీఎల్, ఎన్‌పీడీసీఎల్‌లతోపాటు

# విద్యుత్ అవసరాలకు కొత్త డిస్కంల ఏర్పాటు

### విద్యుత్‌శాఖ పై ఉన్నతాధికారులతో సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష




హైదరాబాద్(జనంసాక్షి):విద్యుత్‌శాఖపై ఉన్నతాధికారులతో సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో ఎస్‌పీడీఎస్, ఎన్‌పీడీసీఎల్‌లతో పాటు మరో కొత్త డిస్కం ఏర్పాటు చేయాలని ఇప్పటికే సూత్రప్రాయంగా నిర్ణయించామని తెలిపారు. దీనికి సంబంధించి ప్రాథమిక ప్రణాళికను అధికారులు సీఎంకు వివరించా రు. వ్యవసాయం, మేజర్, మైనర్ లిఫ్ట్ ఇరిగేషన్, గ్రామీణ మంచినీటి సరఫరా , జీహెచ్‌ఎంసీ పరిధిలో మంచినీటి సరఫరాకు సంబంధించిన విద్యుత్ వినియోగాన్ని కొత్త డిస్కం పరిధిలోకి తీసుకురావాలన్న మిగతా 2లో..

### గ్రేటర్ హైదరాబాద్‌లో అండర్‌గ్రౌండ్ విద్యుత్ కేబులింగ్‌కు ప్రతిపాదన

2 లో..

- డిసెంబరులోగా ప్రాజెక్టుకు సంబంధించి పూర్తిస్థాయి ప్రణాళికలు రూపొందించాలి
- అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశం

## వాణిజ్య ఒప్పందంపై అమెరికాతో చర్చలు సానుకూలం



ఆ దేశ ప్రతినిధితో సమావేశం అనంతరం ప్రకటించిన భారత వాణిజ్య మంత్రిత్వ శాఖ

న్యూఢిల్లీ(జనంసాక్షి):అమెరికాతో వాణిజ్య ఒప్పందంపై చర్చలు సానుకూలంగా జరిగాయని వాణిజ్య మంత్రిత్వ శాఖ ప్రకటించింది. త్వరితగతిన పరస్పర ప్రయోజనకరమైన మిగతా 2లో..

## తెలంగాణ ప్రభుత్వ సలహాదారుగా ఎన్వీఎస్ రెడ్డి

- నియమించిన రాష్ట్ర ప్రభుత్వం
- పలువురు ఐఎఎస్‌ల బదిలీలు



హైదరాబాద్(జనంసాక్షి): తెలంగాణలో నలుగురు ఐఏఎస్‌లను బదిలీ చేస్తూ సీఎస్ ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుగా ఎన్వీఎస్ రెడ్డి నియమితులయ్యారు. ప్రభుత్వ పట్టణ రవాణా సలహాదారుగా ఆయన రెండేళ్ల పాటు పదవిలో కొనసాగనున్నారు. ఎన్వీఎస్ రెడ్డిని హెచ్‌ఎంఆర్‌ఎండీ బాధ్యతల నుంచి రిలీవ్ చేసిన ప్రభుత్వం.. మెట్రో రైలు ఎండీగా సర్ఫరాజ్ అహ్మద్‌కు అదనపు బాధ్యతలు అప్పగించింది. మహిళా, శిశు సంక్షేమశాఖ డైరెక్టర్‌గా శృతి ఓజా, ఎస్సీ గురుకులాల కార్యదర్శిగా కృష్ణ ఆదిత్య, హెచ్‌ఎండీఏ కార్యదర్శిగా కోట శ్రీవాత్సవకు అదనపు బాధ్యతలు అప్పగించారు. హైదరాబాద్ చీఫ్ రేషనింగ్ అధికారిగా ఎం.రాజారెడ్డి, ఆదిలాబాద్ జిల్లా అదనపు కలెక్టర్‌గా రాజేశ్వర్ నియమితులయ్యారు.

### మత మార్పిడి చట్టాలపై పిటీషన్లు.. మీ సమాధానం చెప్పండి

3 లో..

పలు రాష్ట్రాలకు సుప్రీంకోర్టు 4 వారాల గడువు



## సాగుచేసుకుంటున్న భూములపై

# రైతులకే హక్కులు

- ఈ విషయంలో మానవీయ కోణంలో నిర్ణయం తీసుకోవాలి
- రెవెన్యూ, అటవీ అధికారులకు మంత్రి పొంగులేటి సూచన
- సాగర్ నియోజకవర్గ భూసమస్యలపై సమీక్షా సమావేశం



హైదరాబాద్(జనంసాక్షి): పేద ప్రజలు దశాబ్దాల కాలంగా సాగు చేసుకుంటున్న భూములపై వారికి హక్కులు కల్పించే విషయంలో మానవీయ కోణంలో ఆలోచన చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులకు సూచించారు. డాక్టర్ బి. ఆర్, అంబేద్కర్ సచివాలయంలో మంగళవారంనాడు నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజకవర్గంలో భూ సమస్యలపై అటవీ శాఖ మంత్రి వర్యులు శ్రీమతి కొండా సురేఖతో కలిసి మంత్రి సమిక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి కె. జానా రెడ్డి, నాగార్జున సాగర్ శాసన సభ్యులు కె. జయవీర్ రెడ్డి, దేవరకొండ శాసనసభ్యులు బాలూ నాయిక్, రెవెన్యూ శాఖ సెక్రటరీ డి ఎస్.లోకేష్ కుమార్, పిసిసిఎఫ్ డాక్టర్ సి. సువర్ణ, నల్గొండ కలెక్టర్ ఐలా త్రిపాఠి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్బంగా మంత్రి మాట్లాడుతూ చిన్నచిన్న సమస్యలను సాకుగా చూపించి సమస్యలను జఠిలం చేయవద్దని అటవీశాఖ అధికారులకు సూచించారు. నాగార్జున సాగర్ నియోజకవర్గంలో 40-50 సంవత్సరాల నుంచి సాగు చేసుకుంటున్న భూములపై గిరిజనులకు హక్కులు కల్పించడానికి తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని అయితే వివిధ నిబంధనలు చూపుతూ ఆ భూములు అటవీ శాఖకు చెందినవని అటవీ అధికారులు కొర్రీ వేస్తున్నారని అన్నారు. ఈ అంశంపై రెవెన్యూ , ఫారెస్ట్ విభాగాలు సమన్వయంతో పనిచేసి వీలైనంత త్వరగా పరిష్కారం చూపేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భూభారతి పైలట్ ప్రాజెక్ట్ లో భాగంగా నాగార్జున సాగర్ అసెంబ్లీ నియోజకవర్గంలోని తిరుమలగిరి మండలాన్ని ఎంపిక చేసి ప్రయోగాత్మకంగా సర్వే నిర్వహించడం జరిగిందని ఈ పైలట్ ప్రాజెక్ట్ కోసం 235 సర్వే నెంబర్లను ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. మొత్తం 23వేల ఎకరాలో సర్వే నిర్వహించగా అందులో 12వేల ఎకరాలు ప్రభుత్వ భూమిగా గుర్తించడం జరిగిందని తెలిపారు. ఇందులో 8వేల ఎకరాలు సాగుకు అనుకూలంగా ఉన్నాయని తెలిపారు. వీటిలో 4 వేల ఎకరాలు పాసుపుస్తకాలతో సాగులో ఉన్నాయని వివరించారు. మిగిలిన 4037 ఎకరాలకు సంబంధించి కొత్త పాసు పుస్తకాలు ఇవ్వవలసి ఉందన్నారు. అంతేగాక ఈ సర్వేలో 2936 ఎకరాలకు సంబంధించి 3069 మంది వద్ద బోగస్ పాసు పుస్తకాలు ఉన్నట్లు- గుర్తించి మిగతా 2లో..



## కమర్షియల్ టాక్స్‌లో సర్కిల్ వారీగా ప్రగతిని సమీక్షించండి

- రిజిస్ట్రేషన్ శాఖలో ఆదాయం పెంపుపై 15 రోజుల్లో నివేదిక ఇవ్వండి
- వనరుల సమీక్ష సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

### జీఎస్టీ రేట్ల సవరణతో రాష్ట్రం రూ. 5 వేల కోట్ల ఆదాయం కోల్పోతుంది

- పేద, మధ్యతరగతి, రైతాంగ వర్గాల మేలు కోసం విధాన నిర్ణయం
- వ్యాపారుల సమస్యలు చర్చించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారాలు తెరిచే ఉన్నాయి: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

12 లో..

హైదరాబాద్(జనంసాక్షి):కమర్షియల్ టాక్స్ శాఖలో ఆదాయం పెంచేందుకు సర్కిల్ వారీగా సమీక్ష సమావేశాలు నిర్వహించాలని ఆ శాఖ ఉన్నతాధికారులను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఆదేశించారు. మంగళవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో రాష్ట్ర ఆదాయ వనరుల సమీకరణ సమావేశం సబ్ కమిటీ చైర్మన్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అధ్యక్షతన జరిగింది. సమావేశంలో క్యాబినెట్ సబ్ కమిటీ సభ్యులు, మంత్రులు జూపల్లి కృష్ణారావు, దుదిల్ల శ్రీధర్ బాబు పాల్గొన్నారు. వివిధ రకాల వస్తువుల వారీగా సమీక్ష చేయాలని ఆదేశించారు. కమర్షియల్ టాక్స్ విభాగానికి మిగతా 2లో..

## మీ రాజకీయాల కోసం ర్యాంకర్లను బలిచేయొద్దు

- మా పిల్లలు కష్టపడి చదివారు
- వారిని చులకన చేసి మాట్లాడడంసరికాదు
- గ్రూప్-1 ర్యాంకర్ల తల్లిదండ్రుల ఆవేదన

హైదరాబాద్(జనంసాక్షి):పిల్లల భవిష్యత్తుతో రాజకీయాలు వద్దని గ్రూప్-1 ర్యాంకర్ల తల్లిదండ్రులు కోరారు. తమ పిల్లలు కష్టపడి చదివి ర్యాంకులు సాధిస్తే కోట్లు పెట్టి కొన్నారని అభాండాలు వేస్తున్నారని వాపోయారు. రూ.3 కోట్లు- ఇచ్చి ఉద్యోగాలు కొనుక్కున్నారని కొందరు ఆరోపిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అంత డబ్బే ఉంటే తమ పిల్లఉ ఉద్యోగాలు కొనుక్కోవాల్సిన ఖర్మ లేదన్నారు. ఇటీవలి హైకోర్టు తీర్పు, వస్తున్న ఆరోపణల నేపథ్యంలో గ్రూప్-1 ర్యాంకర్లు, వారి తల్లిదండ్రులు కొందరు సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో మిగతా 2లో..



## మరింత యూరియా సరఫరా చేయండి



### తెలంగాణకు ఇంకా 2 లక్షల టన్నులు అవసరం

- బయ్యారం ఉక్కుపై నిర్ణయం తీసుకోండి
- కొత్తగూడెంలో విమానాశ్రయం ఏర్పాటు చేయండి
- కేంద్రమంత్రులను కోరిన మంత్రి తుమ్మల

న్యూఢిల్లీ(జనంసాక్షి):బయ్యారం ఉక్కును వినియోగించి తెలంగాణకు న్యాయం చేయాలని కేంద్ర ఉక్కు శాఖమంత్రి కుమారస్వామిని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు కోరారు. ఢిల్లీలో తెలంగాణ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పర్యటిస్తున్నారు. ఈ క్రమంలో కేంద్ర ఉక్కు శాఖమంత్రి కుమారస్వామితో తుమ్మల మంగళవారం సమావేశం అయ్యారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై చర్చించారు. ప్రధానంగా బయ్యారం స్టీల్ ప్లాంట్ గురించి మిగతా 2లో..

### తెలంగాణ రైతు సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శం

- రైతు పథకాలను ఒకే గొడుకు కిందకు తేవాలి
- రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రుల సమావేశంలో తుమ్మల

న్యూఢిల్లీ(జనంసాక్షి):రైతులందరికీ ఉపయోగపడే విధంగా పథకాలన్నిటిని ఒకే గొడుగు కిందకు తీసుకు రావాలని కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. మిగతా 2లో..

### రాష్ట్రంలో కొనసాగుతున్న యూరియా ఇక్కట్లు

అవే బారులు.. అవే బాధలు.. 2 లో

యూరియా కోసం రైతులకు తప్పని తిప్పలు



## అవినీతి తిమింగలం

- విద్యుత్ శాఖ ఏడీఈ అంబేద్కర్ ఇంట్లో భారీగా నగదు పట్టివేత
- బినామీ సతీష్ ఇంట్లో రూ. 2 కోట్ల నగదును గుర్తింపు
- మరికొందరు బినామీల ఇళ్లలో కొనసాగుతున్న ఏసీబీ సోదాలు
- మొత్తం 18 చోట్ల ఏసీబీ అధికారుల తనిఖీలు
- రూ. 200 కోట్లకు పైగా ఆస్తులు ఉన్నట్లు గుర్తింపు



హైదరాబాద్/రాజేంద్రనగర్(జనంసాక్షి): ఆదాయానికి మించిన ఆస్తులు కలిగి ఉన్నారనే ఆరోపణల నేపథ్యంలో విద్యుత్ శాఖ అసిస్టెంట్ డివిజనల్ ఇంజినీర్ అంబేద్కర్ ఇల్లు, ఆయన బంధువులు, బినామీల ఇళ్లపై అవినీతి నిరోధక శాఖ అధికారులు సోదాలు నిర్వహించారు. ఈ దాడుల్లో అక్రమ ఆస్తులు భారీగా బయటపడ్డాయి. ఒకేసారి 18 చోట్ల సోదాలు నిర్వహించాయి. ఇందుకు సంబంధించి ఇంకా అంబేద్కర్, ఆయన బినామీలు, బంధువులకు సంబంధించిన ఇళ్లలో మిగతా 2లో..

## జూబ్లీహిల్స్ నుంచి బీఆర్ఎస్ విజయయాత్ర

- కాంగ్రెస్ అసమర్థ విధానాల వల్ల అన్నివర్గాలూ నష్టపోయాయి
- ఉప ఎన్నికపై బిఆర్ఎస్ సన్నాహక సమావేశంలో కేటీఆర్

హైదరాబాద్(జనంసాక్షి):భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీ జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఘన విజయం సాధిస్తుందని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. గత 22 నెలలుగా కాంగ్రెస్ పార్టీ అనుసరించిన ప్రజావ్యతిరేక విధానాలపై రాష్ట్ర ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని ఆయన తెలిపారు. హైదరాబాద్‌ను తెలంగాణ ఆర్థిక ఇంజిన్‌గా మార్చిన గత పదేళ్ల తమ ప్రభుత్వ పాలనకు భిన్నంగా, కాంగ్రెస్ పార్టీ విధానాలు నగరాన్ని పూర్తిగా కుప్పకూల్చేలా ఉన్నాయని, ఈ విషయాన్ని నగర ప్రజలు గమనిస్తున్నారని కేటీఆర్ అన్నారు. హైదరాబాద్ అభివృద్ధి కొనసాగాలంటే భారత రాష్ట్ర సమితి మళ్లీ అధికారంలోకి రావాల్సిందేనని ప్రజలు భావిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ, ముఖ్యంగా రేవంత్ రెడ్డి సృష్టించిన భయం కారణంగా హైదరాబాద్ ఆర్థిక వ్యవస్థ కుప్పకూలిందని, అన్ని రంగాలపై కాంగ్రెస్ మిగతా 2లో..





## గాజాలో మారణహోమం

- యుద్ధం మరింత ఉద్ధృతం..
- గాజా సిటీలో ఇజ్రాయెల్ భూతల దాడులు షురూ

గాజాస్ట్రిప్(జనంసాక్షి):గాజా నగరంలో పరిస్థితులు మరింత ఉద్రిక్తతంగా మారాయి. కొన్ని రోజులుగా వైమానిక దాడులతో విరుచుకుపడుతున్న ఇజ్రాయెల్ బలగాలు నేరుగా ఆ ప్రాంతంలో అడుగుపెట్టాయి. భూతల దాడులు ప్రారంభించాయి. ప్రాణభయంతో వేలాది మంది పాలస్తీనీయులు నగరాన్ని వీడుతున్నారు. గాజాలో ఇజ్రాయెల్ మారణహోమానికి పాల్పడుతోందని ఐరాస మిగతా 9లో..

## ఉత్తరాఖండ్‌లో మరోసారి క్లౌడ్ బరస్ట్

- మెరుపు వరదలతో ఇళ్లు,రోడ్లు ధ్వంసం
- ప్రవాహంలో కొట్టుకుపోయిన ట్రాక్టర్
- ఎనిమిది మంది కార్మికుల గల్లంతు
- ముఖ్యమంత్రి ధామికి మోదీ ఫోన్



డెహ్రాడూన్(జనంసాక్షి):ఉత్తరాఖండ్‌లో మరోసారి క్లౌడ్ బరస్ట్ సంభవించింది. డెహ్రాదూన్‌లో మెరుపు వరదలు బీభత్సం సృష్టించాయి. సహస్త్రధారలో వరద ధాటికి పలువురు గల్లంతయ్యారు. వరదతో పాటు వచ్చిన బురద,ఇతర శిథిలాల తాకిడికి అనేక ఇళ్లు,దుకాణాలు, హోటళ్లు దెబ్బతిన్నాయి. రహదారుల పైకి భారీగా వరద చేరడంతో వాహనాలు నీటిలో కొట్టుకుపోయాయి. రిషికేశ్‌లో చంద్రభాగానది ప్రమాదకర స్థితిలో ప్రవహిస్తోంది. నదీ ప్రవాహంలో చిక్కుకున్న ముగ్గురిని ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది రక్షించారు. తమ్సా, టన్స్, సాంగ్ నదులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలను ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు సురక్షిత ప్రాంతాలకు తరలించాయి. డెహ్రాడూన్‌లో సహస్త్రధార ప్రాంతంలో వరదలు సంభవించి రోడ్లు కొట్టుకుపోయాయని రాష్ట్ర విపత్తు మిగతా 2లో..

జనంసాక్షి www.janamsakshi.org | బుధవారం 17.09.2025



# అవినీతి తిమింగలం

సోదాలు కొనసాగుతున్నాయి. ఈ దాడుల్లో ఇప్పటివరకు దాదాపు రూ. 200 కోట్లకు పైగా విలువైన ఆస్తులు ఉన్నట్లు- ఏసీబీ గుర్తించింది. ప్రతి పనికి లంచం తీసుకునే అలవాటు అంబేద్కర్‌కు ఉన్నట్లు- ఆరోపణలున్నాయి. గచ్చిబౌలిలో ఉన్న అంబేద్కర్ బినామీ సతీష్ ఇంట్లో ఏసీబీ అధికారులు నిర్వహించిన సోదాల్లో రూ. 2 కోట్ల నగదు స్వాధీనం చేసుకున్నారు. అలాగే, గచ్చిబౌలిలో ఒక ఖరీదైన భవనాన్ని కూడా గుర్తించారు. అంతేకాకుండా, సూర్యాపేట జిల్లా పెన్‌పహాడ్‌లో అంబేద్కర్‌కు 10 ఎకరాల వ్యవసాయ భూమి, వెయ్యి గజాల్లో ఫామ్‌హౌస్ ఉన్నట్లు-గా అధికారులు వెల్లడించారు. హైదరాబాద్, రంగారెడ్డి, మెదక్, నల్గొండ జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో ఏసీబీ అధికారులు 15 బృందాలుగా విడిపోయి సోదాలు నిర్వహిస్తున్నారు. ఈ దాడుల్లో లభించిన వ్యవసాయ భూముల పత్రాలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. సోదాలు పూర్తయిన తర్వాత పూర్తి వివరాలు వెల్లడిస్తామని ఏసీబీ డీఎస్పీ ఆనంద్ తెలిపారు. ఈ కేసులో ఇంకా ఎవరెవరు భాగం పంచుకున్నారనే దానిపై విచారణ కొనసాగుతోంది.

## మన దేశంలోనే నాకు భద్రత లేదా?

**పోలీసులపై రాహుల్ ఫైర్**



**చండీగఢ్(జనంసాక్షి):**కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ పంజాబ్‌లోని అమృత్‌సర్, గురుదాస్‌పుర్ జిల్లాల్లోని వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన సంగతి తెలిసిందే.ఈ పర్యటన నేపథ్యంలో రాహుల్ అక్కడి పోలీసులపై ఫైర్ అయ్యారు. అక్కడ ఉన్న ఓ సరిహద్దు గ్రామాన్ని సందర్శించేందుకు పోలీసులు అభ్యంతరం తెలపడమే అందుకు కారణంగా తెలుస్తోంది.అసలేం జరిగిందంటే.. గురుదాస్‌పుర్‌లోని రావి నది అవతల ఉన్న సరిహద్దు గ్రామమైన తూర్‌లోని వరద బాధితులను కలవాలని రాహుల్ అనుకున్నారు. అయితే, భద్రతా కారణాల దృష్ట్యా పంజాబ్ పోలీసులు అందుకు నిరాకరించారు. ఈక్రమంలోనే రాహుల్ వారిపై విరుచుకుపడ్డారు.రాహుల్: భారత భూభాగంలోనే నన్ను సురక్షితంగా ఉంచలేమని చెబుతున్నారా?. పోలీసు అధికారి: మిమ్మల్ని రక్షించేందుకు ఎప్పుడూ సిద్ధంగా ఉంటాం.రాహుల్: కానీ, రావి నది అవతల ఉన్న గ్రామాన్ని చూపిస్తూ.. భారతదేశం అని చెబుతున్నారు. ఇది భారత్ కాదా?. మీరు రక్షించలేనందున నన్ను అక్కడికి వెళ్లొద్దని చెబుతున్నారా? అంటూ ఆయన పోలీసులపై విరుచుకుపడ్డారు. దీనికి సంబంధించిన వీడియో ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతుంది. ఈక్రమంలో కాంగ్రెస్ పంజాబ్ చీఫ్ అమరీందర్ సింగ్ రాజా వారింగ్ మాట్లాడుతూ.. వరద బాధితులను కలిసి, వారి క్షేమం తెలుసుకోవాలని రాహుల్ అనుకుంటున్నారని తెలిపారు. భద్రత పేరుతో పోలీసులు వెళ్లకుండా చేశారన్నారు. భారత్‌లో ఉన్న రాహుల్‌కు పాక్ నుంచి ముప్పు ఉందంటే.. దేశంలో మరెక్కడ సురక్షితంగా ఉంటామంటూ విరుచుకుపడ్డారు. ఈసందర్భంగా ఆప్ ప్రభుత్వంపై పార్టీ సీనియర్ నాయకుడు ప్రతాప్‌సింగ్ బజ్వా విమర్శలు గుప్పించారు.

## ప్రిజన్ డ్యూటీమీట్ విజేతలకు సీఎం అభినందనలు

హైదరాబాద్(జనంసాక్షి): 7వ ఆలిండియా ప్రిజన్ డ్యూటీ మీట్‌లో వివిధ పోటీలలో పతకాలు సాధించిన వారిని సీఎం రేవంత్ రెడ్డి అభినందించారు. దేశంలోని వివిధ రాష్ట్రాలతో జరిగిన పోటీలలో 133 పతకాల్లో 28 సాధించారు. ఇందులో 21 బంగారు, 4 రజతం, 3 కాంస్యంపతకాలను తెలంగాణ కైవసం చేసుకున్నది. ఈ కార్యక్రమంలో హోం శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవి గుప్తా, జైళ్ల విభాగం డీజీ సౌమ్య మిశ్రా, ఐజీ మురళి బాబు, వరంగల్ రేంజ్ డీఐజీ సంపత్, ఎస్పీలు శివ కుమార్ గౌడ్, కళాసాగర్, డ్యూటీ- మీట్ పోటీ విజేతలు పాల్గొన్నారు.

## నేడు ప్రజాపాలన దినోత్సవం

**పబ్లిక్ గార్డెన్‌లో జెండా ఎగురేయనున్న సీఎం రేవంత్**

**హైదరాబాద్(జనంసాక్షి):**తెలంగాణ విమోజన దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈనెల 17వ తేదీ బుధవారం నాడు ప్రజా పాలన దినోత్సవం నిర్వహించాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు అన్ని జిల్లా కేంద్రాల్లో ఆయా జిల్లా ఇంచార్జ్ మంత్రి జాతీయ జెండా ఎగురవేయాలని ప్రభుత్వం సర్క్యులర్ జారీ చేసింది. సిఎం రేవంత్ రెడ్డి సైతం 17వ తేదీన రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో జాతీయ జెండా ఎగురవేయనున్నారు. పబ్లిక్ గార్డెన్ జరిగే కార్యక్రమంలో సిఎం రేవంత్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి సందేశం ఇస్తారు. డిప్యూటీ- సిఎం భట్టి విక్రమార్క ఆయన సొంత జిల్లా ఖమ్మంలో జెండా ఆవిష్కరించనుండగా మంత్రులు వివేక్ మెదక్ జిల్లాలో, కొండా సురేఖ, వరంగల్‌లో, అడ్లూరి లక్ష్మణ్, కరీంనగర్‌లో, భద్రాద్రి కొత్తగూడెం తుమ్మల నాగేశ్వరరావు, మహబూబ్‌నగర్ జూపల్లి కృష్ణారావు, ములుగు సీతక్క, రంగారెడ్డిలో శ్రీధర్‌బాబు, సంగారెడ్డిలో దామోదర రాజనర్సింహ తదితరులు జెండా ఎగురేయనున్నారు.

# గ్రేటర్ హైదరాబాద్‌లో అండర్‌గ్రౌండ్ విద్యుత్ కేబులింగ్‌కు ప్రతిపాదన

- డిసెంబరులోగా ప్రాజెక్టుకు సంబంధించి పూర్తిస్థాయి ప్రణాళికలు రూపొందించాలి
- విద్యుత్ శాఖ అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశం

హైదరాబాద్(జనంసాక్షి):గ్రేటర్ హైదరాబాద్ లో అండర్ గ్రౌండ్ విద్యుత్ కేబులింగ్ విధానంపై పలు ప్రతిపాదనలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులు వివరించారు. అండర్ గ్రౌండ్ కేబులింగ్ డీపీఆర్ తయారీకి సంబంధించి పలు అంశాలను ఈ సందర్భంగావారు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ అండర్ గ్రౌండ్ కేబులింగ్ తో పాటు ముందుగా కోర్ అర్బన్ రీజియన్ లో విద్యుత్ సబ్ స్టేషన్లను అప్ గ్రేడ్ చేయాలని అధికారులకు సూచించారు. ఓవర్ లోడ్ సమస్య తలెత్తకుండా లోడ్ రీప్లేస్మెంట్ చర్యలు చేపట్టాలని, సబ్ స్టేషన్ కెపాసిటీ కంటే ఒక్క కనెక్షన్ కూడా ఎక్కువ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, అవసరమైనచోట సబ్ స్టేషన్ సామర్థ్యాన్ని పెంచుకోవాలని,కోర్ అర్బన్ రీజియన్ లో ఎక్కడెక్కడ కొత్త విద్యుత్ సబ్ స్టేషన్ల అవసరం ఉందో గుర్తించాలని అధికారులను ఆదేశించారు.అర్బన్ ఏరియాలలో విద్యుత్ సబ్ స్టేషన్ లలో అధునాతన సాంకేతికను ఉపయోగించాలని, విద్యుత్ కేబుల్స్ తో పాటు ఇతర కేబుల్స్ కూడా అండర్ గ్రౌండ్ కేబులింగ్ వ్యవస్థను ఉపయోగించుకునేందుకు వీలుగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, బెంగుళూరుతో పాటు ఇతర రాష్ట్రాలలో అండర్ గ్రౌండ్ కేబులింగ్ ప్రాజెక్ట్ లను అధ్యయనం చేయాలని, డిసెంబరులోగా అండర్ గ్రౌండ్ కేబులింగ్ కు ప్రాజెక్టుకు సంబంధించి పూర్తిస్థాయి ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు.వచ్చే రెండున్నరేళ్లలో కోర్ అర్బన్ రీజియన్ లో అండర్ గ్రౌండ్ కేబులింగ్ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

### విద్యుత్ అవసరాలకు కొత్త డిస్కంల ఏర్పాటు

ప్రతిపాదనపై చర్చించారు. డిస్కంల పునర్ విభజన తర్వాత పీపీఏ అలోకేషన్, సిబ్బంది, ఆస్తుల విభజన, బకాయిలు, ఇతర అంశాలపై అధికారులకు పలు సూచనలు చేశాను. కేబినెట్ ఆమోదం అనంతరం కొత్త డిస్కం ఏర్పాటుపై ముందుకెళ్లాలని సీఎం ఆదేశించారు. ఈ సమీక్షలో డిప్యూటీ సీఎం, ఇంధన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క పాల్గొన్నారు.

# కమర్షియల్ టాక్స్‌లో సర్కిల్ వారీగా ప్రగతిని సమీక్షించండి

సంబంధించి ఇతర రాష్ట్రాల్లో ఉన్న పరిస్థితులను అధ్యయనం చేసి ఆదాయం పెంపునకు మార్గాలు అన్వేషించాలి అన్నారు. స్టాంప్స్ మరియు రెవె న్యూ శాఖలో ఆదాయం పెంపునకు గత సంవత్సరం వేసిన కమిటీ, ఆ కమిటీ ఇచ్చిన రిపోర్టు పరిస్థితిపై డిప్యూటీ సీఎం సమీక్షించారు. స్టాంప్స్ మరియు రిజిస్ట్రేషన్ శాఖతో ముడిపడి ఉన్న హెచ్‌ఎండిఏ, జిహెచ్‌ఎంసి, హౌసింగ్ బోర్డు వంటి ఇతర శాఖలను సమన్వయం చేసుకొని ప్రత్యేక సమావేశం నిర్వహించాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. ఆదాయం పెంచేందుకు అన్ని శాఖలను సమన్వయం చేసుకునే అంశాన్ని చీఫ్ సెక్రటరీ సీరియస్గా తీసుకోవాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. స్టాంప్స్ రిజిస్ట్రేషన్ శాఖలో ఆదాయం పెంపుదలకు సంబంధించి లోతుగా అధ్యయనం చేసి 15 రోజుల్లో నివేదిక తెప్పించాలని చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావును డిప్యూటీ సీఎం ఆదేశించారు. రవాణా శాఖలో నిర్దేశించుకున్న లక్ష్యాలను చేరుకోకపోవడానికి కారణాలు వాటిని అధిగమించేందుకు అలాంటి చర్యలు తీసుకోవాలి, అవసరమైతే ప్రత్యేక పాలసీ రూపొందిస్తామని మంత్రులు తెలిపారు. ఆదాయ వనరుల సమీక్ష సమావేశానికి వచ్చే ముందు అన్ని శాఖల ఉన్నతాధికారులు ఆయా శాఖలో ఆదాయం పెంపుదలకు ఎలాంటి చర్యలు తీసుకోవాలో ఒక స్పష్టమైన నివేదికతో సమావేశానికి హాజరుకావాలని డిప్యూటీ సీఎం సూచించారు. సమావేశంలో చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, కమర్షియల్ టాక్స్ ప్రిన్సిపల్ సెక్రెటరీ రిజ్వీ, స్టాప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ శాఖ కమిషనర్ రాజీవ్ గాంధీ హనుమంతు, రవాణా శాఖ కమిషనర్ సురేంద్రమోహన్, కమర్షియల్ టాక్స్ కమిషనర్ హరిత, డిప్యూటీ సీఎం స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## సాగుచేసుకుంటున్న భూములపై

# రైతులకే హక్కులు

వారి పాసు పుస్తకాలను రద్దుచేశామని తెలిపారు. వీరికి రైతు భరోసా, రైతు భీమా తదితరాలను రద్దు చేశామన్నారు. సర్వేలో భాగంగా 7వేల ఎకరాలు అటవీ భూమిని గుర్తించామని, ఈ భూములకు సంబంధించిన వివాదాలను వీలైనంత త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు సూచించారు.

## వాణిజ్య ఒప్పందంపై అమెరికాతో చర్చలు సానుకూలం

ఒప్పందం చేసేందుకు ఇరు దేశాలు అంగీకరించాయని పేర్కొంది. ఈ మేరకు మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనను విడుదల చేసింది.'పరస్పర ప్రయోజనకరమైన వాణిజ్య ఒప్పందాన్ని త్వరగా పూర్తి చేసేందుకు ప్రయత్నాలు వేగవంతం చేయాలని ఇరు దేశాలు నిర్ణయించాయి. ప్రతిపాదిత ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై అమెరికా ప్రధాన చర్చాకర్త బ్రెండన్ లించ్‌తో జరిగిన చర్చలు సానుకూలంగా, భవిష్యత్తు దృక్పథంతో ఉన్నాయి' అని మంత్రిత్వ శాఖ తెలిపింది. ఇక ఈ వాణిజ్య చర్చల కోసం సోమవారం రాత్రి అమెరికా ప్రతినిధి బ్రెండెన్ లించ్ భారత్‌కు వచ్చారు. మన తరఫున వాణిజ్యశాఖకు చెందిన సీనియర్ అధికారి రాజేశ్ అగర్వాల్ ప్రాతినిధ్యం వహించారు.

## జూబ్లీహిల్స్ నుంచి బీఆర్ఎస్ విజయయాత్ర

అసమర్థ విధానాల ప్రతికూల ప్రభావం తీవ్రంగా ఉందని కేటీఆర్ గుర్తు చేశారు. సమాజంలోని అన్ని వర్గాలు కాంగ్రెస్ అసమర్థ విధానాల వల్ల నష్టపోయాయని ఆయన అన్నారు. మంగళవారం హైదరాబాద్‌లో జరిగిన జూబ్లీహిల్స్ నియోజకవర్గ సమావేశానికి కేటీఆర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఉప ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై పార్టీ సీనియర్ నేతలు కేటీఆర్‌తో చర్చించారు. ఈ ఉప ఎన్నికలో పార్టీ నేతలంతా కలిసికట్టుగా పనిచేసి, జూబ్లీహిల్స్ నుంచి భారత రాష్ట్ర సమితి విజయయాత్రను తిరిగి ప్రారంభించాలని కేటీఆర్ పిలుపునిచ్చారు.

# ఉత్తరాఖండ్‌లో మరోసారి క్లౌడ్ బరస్ట్

ప్రతిస్పందన దళం మంగళవారం వెల్లడించింది. ఈ వరదల్లో చిక్కుకుపోయిన వారికి ఎస్‌డిఆర్‌ఎఫ్ బృందం సహాయక చర్యలు చేపట్టింది. ఇక ఉత్తరాఖండ్ జిల్లాలో వరదలు రావడంతో ఇద్దరు వ్యక్తులు గల్లంతయ్యారని సమాచారం. దేవభూమి ఇనిస్టిట్యూట్ విద్యార్థులతో సహా వంద మందికిపైగా ప్రజలను రెస్క్యూ దళం కాపాడింది. వర్షాల వల్ల సహస్త్రధార, మాల్ దేవతా, ముస్సోరీ ప్రాంతాల్లో తీవ్ర నష్టం వాటిల్లినట్లు- విపత్తు నిర్వహణ కార్యదర్శి వినోద్ కుమార్ సుమన్ తెలిపారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో రెస్క్యూ సిబ్బంది బృందాలుగా ఏర్పడి 300 - 400 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు.కాగా, ఈ వరదల వల్ల సహస్త్రధార, డెహ్రాడూన్‌లో కొత్త దకాణలు దెబ్బతిన్నాయి. ఈ వార్తవిని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి పుష్కర్‌సింగ్ ధామి విచారం వ్యక్తం చేశారు. మంగళవారం డెహ్రాడూన్‌లో, సహస్త్రధార ప్రాంతాల్లో పర్యటించారు.

**ధామికి మోదీ ఫోన్**

అయితే ఉత్తరాఖండ్‌లో భారీ వర్షాల కారణంగా తలెత్తిన పరిస్థితిపై ఆరా తీయడానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామితో ఫోన్‌లో మాట్లాడారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా కూడా ఆరా తీశారు. "ఇళ్లు, ప్రభుత్వ ఆస్తులకు చాలా నష్టం జరిగింది. జీవనోపాధి దెబ్బతింది. ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షా నాతో మాట్లాడి అన్ని వివరాలను తీసుకున్నారు" అని ధామి తెలిపారు.ఈ సంక్షోభ సమయంలో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి అన్ని విధాలుగా సహాయం చేస్తామని మోదీ హామీ ఇచ్చినట్లు ధామి తెలిపారు. దీంతో కృతజ్ఞతలు చెప్పారు. వారి మార్గదర్శకత్వం, మద్దతు రాష్ట్రంలో సహాయక చర్యలను మరింత వేగవంతం చేస్తుందని పేర్కొన్నారు. ప్రభావిత ప్రాంతాల్లో పరిపాలనా యంత్రాంగం పూర్తిగా చురుగ్గా ఉందని, యుద్ధ ప్రాతిపదికన రక్షణ మరియు సహాయ కార్యకలాపాలు జరుగుతున్నాయని తెలియజేశారు.వరద ప్రభావిత ప్రాంతాలను క్షేత్రస్థాయిలో తనిఖీలు చేశారు. ఏ బాధిత కుటుంబానికి ఎటువంటి ఇబ్బందులు ఎదురుకాకుండా చూసుకోవాలని, సహాయ సామగ్రి, సురక్షితమైన ఆశ్రయం, ఆహారం, నీరు, వైద్య సౌకర్యాలు వెంటనే అందించాలని ఆయన అధికారులను ఆదేశించారు. "రాష్ట్ర ప్రభుత్వం ప్రతి బాధిత కుటుంబానికి అండగా నిలుస్తుంది. పరిపాలన ఇప్పటికే హై అలర్ట్‌లో ఉంది. పోలీసులు, స్థానిక అధికారులు క్షేత్రస్థాయిలో అవిశ్రాంతంగా పనిచేస్తున్నారు" అని ధామి తెలిపారు.



## రాష్ట్రంలో కొనసాగుతున్న యూరియా ఇక్కట్లు

**అవే బారులు.. అవే బాధలు..**

**యూరియా కోసం రైతులకు తప్పని తిప్పలు**

హైదరాబాద్(జనంసాక్షి):యూరియా కోసం రైతులకు ఎదురు చూపులు తప్పడం లేదు. ప్రతి రోజూ యూరియా వచ్చిందా.. అంటూ సరఫరా కేంద్రానికి వచ్చిపోవాల్సిన దుస్థితి ఏర్పడింది. ప్రస్తుతం వర్షాలు కురుస్తున్నందున రైతులకు యూరియా అవసరం చాలా ఉంటుంది. ఇలాంటి సమయంలో యూరియాను ప్రభుత్వం అందుబాటులో ఉంచడం లేదంటూ రైతులు మండి పడుతున్నారు. వ్యవసాయ పనులు వదిలేసి మీ చుట్టే తిరగాలా అంటూ మండిపడుతున్నారు. అరకొర వస్తున్నా అది సరిపోవడంలేదని అధికారులు పేర్కొంటున్నారు. ఆదివారం సెలవైనప్పటికీ రైతులకు యూరియా తిప్పలు తప్పడంలేదు. ఒక్కో రైతు ఒక ఎకరం నుంచి పది ఎకరాల వరకు సాగుచేస్తున్న పరిస్థితుల్లో రెండు బస్తాలు ఎలా సరిపోతాయని ప్రశ్నిస్తున్నారు. యూరియా కోసం రైతులు పడరాని పాట్లు పడుతుంటే ప్రభుత్వానికి చీమ కుట్టినట్లయినా లేదని రైతులు వాపోతున్నారు. గత పదేండ్లలో యూరియా కోసం ఇంతగా ఇబ్బందులు పడిన దాఖలాలు లేవని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాకే రైతులకు కష్టాలు మళ్లీ మొదలయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు సొసైటీ సిబ్బందితో గొడవ పడుతుండటంతో స్థానిక ఎస్ఐ అజ్మీరా రమేష్ ఆధ్వర్యంలో టోకెన్లు ఇచ్చి సోమవారం రావాలంటూ రైతులకు సూచించారు.

# మరింత యూరియా సరఫరా చేయండి

ఈ సమావేశంలో మాటా ్లడారు. బయ్యారం స్టీల్ ప్లాంట్ ఎన్నో ఏళ్ల నుంచి ఉన్న సమ స్య అని పేర్కొన్నారు. అక్కడ ఉన్న మినరల్‌ను ఏ విధంగా ఉపయోగించుకుంటారో కేందప్రభుత్వం పరిశీలించి తెలం గాణకు న్యాయం చేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోరారు. అలాగే, కేంద్రపౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడును కూడా మంత్రి తుమ్మల కలిశారు కొత్తగూడెంలో గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయం ఏర్పాటు- చేయాలని కోరారు. భద్రాద్రి కొత్తగూడెంలో కొత్త విమానాశ్రయం ఏర్పాటు- చేసేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని కేంద్రమంత్రి రామ్మోహన్ తెలిపారని అన్నారు. ఆదిలాబాద్, వరంగల్ విమానాశ్రయాలకు భూ సేకరణ పూర్తయిందని పేర్కొన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో దక్షిణ అయోధ్య గా ప్రసిద్ధి చెందిన భద్రాచలం రామాలయం దేశ వ్యాప్తంగానే కాదు ప్రపంచ వ్యాప్తంగా ఎంతో ప్రసిద్ధి చెందిందని తెలిపారు. జాతికి వెలుగులు అందించే సింగరేణి గనులు.. హెవీ వాటర్ ప్లాంట్..ఐటీ-సీ ,బీ. పీ.ఎల్ సంస్థలతో పారిశ్రామికంగా ఎంతో అభివృద్ధి చెందిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అరుదైన ఖనిజ నిక్షేపాలతో అటవీ ప్రాంతంతో ఎకో టూరిజం కు కేరాఫ్ గా నిలిచింది.దేశంలోనే తొలి ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ- కొత్తగూడెం లో ఏర్పాటు- చేశాం.గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ నిర్మాణం వల్ల పారిశ్రామికంగా విద్యా పరంగా టూరిజం పరంగా జిల్లా ఎంతో పురోగతి చెందే అవకాశం ఉందని, దేశ విదేశాల నుంచి భద్రాద్రి రామాలయం దర్శనానికి వచ్చే భక్తులకు ఎంతో సౌకర్యంగా ఉంటు-ందని గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ నిర్మాణం లో చొరవ తీసుకోవాలని రాంమోహన్ నాయుడు కు మంత్రి తుమ్మల సవివరంగా తెలిపారు. గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ నిర్మాణంలో చేపట్టాల్సిన పనులపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తామని మంత్రి తుమ్మల తెలిపారు. తెలుగు బి÷-డ్డైన రాంమోహన్ నాయుడు చొరవతో కొత్తగూడెం గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ కల సాకారం కానుందని మంత్రి తుమ్మల ఆశాభావం వ్యక్తం చేశారు

**ఇంకా 2లక్షల టన్నుల యూరియా ఇవ్వండి**

ఈ ఖరీఫ్ సీజన్‌లో తెలంగాణకు ఇంకా 2లక్షల టన్నుల యూరియా ఇవ్వాలని కేంద్రమంత్రి అనుప్రియ పటేల్‌ను కోరామని తెలంగాణ వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. కేంద్రమంత్రులతో సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.ఎరువుల విషయంలో రైతులకు వచ్చిన ఇబ్బందులను కూడా ప్రస్తావించాం. అధికంగా దిగుమతులపై ఆధారపడినందున ఇబ్బందులు వస్తున్నాయి. రైతులను కాపాడే విషయంలో కొన్ని చర్చలు జరిగాయి. 1968లో చేసిన విత్తన చట్టానికి మార్పులు చేయాల్సిన అవసరం ఉంది. వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో నూతన చట్టాన్ని ఆమోదించాలని కోరాం. దేశంలో ఏ రాష్ట్రంలో జరగని రైతు సంక్షేమ పథకాలు తెలంగాణలో అమలవుతున్నాయి. దేశంలో ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించేందుకు దిగుమతి సుంకాలు పెంచాలని కోరాం.కొత్తగూడెం విమానాశ్రయం గురించి కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడితో చర్చించాం. వరంగల్, ఆదిలాబాద్ విమానాశ్రయాల నిర్మాణానికి సంబంధించి భూ సేకరణ పూర్తయిందని తెలిపాం. కేంద్ర ఉక్కుశాఖమంత్రి కుమారస్వామిని కలిసి బయ్యారం స్టీల్ విషయంలో రాష్ట్రానికి న్యాయం చేయాలని కోరామని తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.

## తెలంగాణ రైతు సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శం

దేశ రైతాంగానికి ఉపయోగపడే పాలసీలను రూపొందించే కార్యక్రమం ఏర్పాటు- చేసినందుకు కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ని ఈ సందర్భంగా అభినందిస్తున్నానని పేర్కొన్నారు.మంగళవారం నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ అగ్రికల్చర్ రబీ క్యాంపెయిన్ - 2025ను కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఆధ్వర్యంలో పలు రాష్ట్రాల వ్యవసాయ శాఖ మంత్రులు, కార్యదర్శులు, వ్యవసాయ శాఖ నిపుణులతో నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు. రైతును ఏ రకంగా కాపాడాలి, రైతు ఆదాయాన్ని ఏ రకంగా పెంచాలి, భవిష్యత్తులో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఈ సమావేశంలో చర్చించారు. ఈ సమావేశంలో కొన్ని అంశాలపై ప్రస్తావించడం జరిగిందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. 1960లో చేసిన విత్తన చట్టం ఇప్పటికీ కొనసాగుతోందని చెప్పుకొచ్చారు. ఇప్పటివరకు ఈ అంశాన్ని ఎందుకు పున: పరిశీలించలేదని ప్రశ్నించారు. దానివల్ల విత్తన కంపెనీలు దగా, మోసం చేసిన రైతులు నష్టపోయిన ఏ మాత్రం వెసులుబాటు- లేదని తెలిపారు. రానున్న పార్లమెంట్ సమావేశాల్లో నూతన విత్తన చట్టాన్ని, భారత రైతాంగానికి శ్రేయస్సు చేకూర్చే విధంగా అంగీకరించాలని సూచించారు. భారతదేశంలోనే ఎక్కువ ఎకరాల్లో పామాయిల్ సాగుచేసే రాష్ట్రంగా తెలంగాణ ముందంజలో ఉందని ఉద్ఘాటించారు. పామాయిల్‌పై విధించిన ఇంపోర్ట్ ట్యాక్స్‌ను పెంచి భారత రైతులకు ఆయిల్ ఫామ్ వ్యవసాయానికి ఉపయోగపడే విధంగా చేయాలని ఆకాంక్షించారు. వ్యవసాయానికి సంబంధించి కేంద్రంలో అనేక స్కీంలు అమల్లో ఉన్నాయని పేర్కొన్నారు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు. తెలంగాణలో చేపట్టిన రైతు భరోసా, రైతు బీమా, రుణమాఫీ, 24 గంటల విద్యుత్ ఏ రాష్ట్రంలో జరుగని విధంగా రైతు సంక్షేమ కార్యక్రమాలు మన రాష్ట్రంలో జరుగుతున్నాయని వివరించారు. వీటిని దేశవ్యాప్తంగా అమలు చేయాలని సూచించారు. ఫెర్టిలైజర్స్‌ను రేషనలైజ్ చేయకపోవడంతో భూసారం పడిపోతుందని తెలిపారు. ఫలితంగా యూరియాను సరిగా సరఫరా చేయలేకపోతున్నారని అన్నారు. ఇందువల్ల రైతన్నకి యూరియా కొరత వచ్చిందని చెప్పుకొచ్చారు. విదేశాల నుంచి యూరియా దిగుమతులపై కేందప్రభుత్వం ఆధారపడిందని వెల్లడించారు. ఇక్కడ ఉన్న ఫ్యాక్టరీలు సైతం పనిచేయలేకపోయాయని అన్నారు.

# 'ఐస్‌క్రీమ్' కాదు.. 'ఎసుకిమో'..

**కోపంతో ఏకంగా పేరునే మార్చేసిన కిమ్**

పాగ్యాంగ్(జనంసాక్షి):ఉత్తర కొరియా అధినేత కిమ్ జోంగ్ ఉన్‌కు ఎందుకో ఐస్ క్రీమ్ మీద కోపం వచ్చింది. వెంటనే ఓ నిర్ణయం తీసుకొన్నారు. ఏకంగా దాని పేరునే మార్చేశారు. సాంస్కృతిక నియంత్రణ కోసం ఈ నిర్ణయం తీసుకొన్నట్లు అక్కడి ప్రభుత్వం చెబుతోంది. అంతేకాదు.. పనిలోపనిగా మరికొన్ని ఫేమస్ పదార్థాల పేర్లను కూడా మార్చేశారు. ప్రపంచవ్యాప్తంగా 'ఐస్‌క్రీమ్' అనేది ఎక్కడికి వెళ్లినా గుర్తుపట్టే పేరు. కానీ, ఉత్తరకొరియా అధినేత మాత్రం ఈ పేరు వల్ల విదేశీ ప్రభావం ప్రజలపై పడుతుందని అనుమానించారు. దీంతో ఉత్తరకొరియా భాషలో 'ఎసుకిమో'గా మార్చేశారు. లేకపోతే ఇయోరియెంబోసెంగిగా పిలవాలని మినహాయింపు ఇచ్చారు. వీటికి 'ఐసు మిఠాయి' అని అర్థం. ఈ విషయాన్ని డెయిలీ ఎన్‌కే పత్రిక పేర్కొంది. దక్షిణ కొరియా, పశ్చిమదేశాల పదాలను దేశ భాష నుంచి తొలగించడమే దీని లక్ష్యంగా వెల్లడించింది.ప్రస్తుతం ఉత్తరకొరియా లోని టూర్ గైడ్లకు వాన్సన్ సహా పలు ప్రదేశాల్లో మూడు నెలల శిక్షణ ప్రారంభించింది. దానిలోభాగంగా విదేశీ పర్యాటకులతో మాట్లాడే సమయంలో కూడా ఎటువంటి ఇంగ్లిష్ పదాలు రాకుండా ఎలా జాగ్రత్త తీసుకోవాలో వెల్లడించారు. అయితే విదేశీ పర్యాటకులతో అలా ఎలా మాట్లాడతామంటూ వారు తలలు పట్టుకొంటున్నారు. కిమ్ చెప్పాక చేయడం మినహా మరో ఆప్షన్ లేకపోవడంతో.. శిక్షణలకు హాజరవుతున్నారు. సాధా రణంగా ఆర్కిటిక్, అలాస్కా, కెనడా, గ్రీన్‌ల్యాండ్, సైబీరియాల్లో ఎస్కిమో అనే జాతి ఉందని మనకు తెలుసు. తాజాగా 'ఎసుకిమో' పదం కూడా దానిని పోలి ఉండటంతో గందరగోళం నెలకొంది .ప్రపంచవ్యాప్తంగా సుపరిచితమైన హామ్‌బర్గ్ పేరును కూడా కిమ్ మార్చేశారు. దీనిని డాజిన్-గోగి గియోపాంగ్‌గా పిలవాలని ఆదేశించారు. గ్రౌండ్ బీఫ్‌తో రెండు బ్రెడ్లు అని అర్థం. కారియోకి మెషిన్ల పేరును కూడా ఉత్తరకొరియా నియంత మార్చేశారు. పర్యా టకులు తమ దేశంలో ఉన్నప్పుడు వారు దక్షిణ కొరియా పదాలు వాడకుండా నివారించేందుకు ఈ నిర్ణయం తీసుకొన్నారు.ఇటీవల కంగ్వాన్ ప్రావిన్స్‌లోని బీచ్ వద్ద వాన్సన్ అనే విలాసవంతమైన రిసార్ట్ హబ్‌ను అభివృద్ధి చేశారు. దీని అధికారి ఒకరు మాట్లాడుతూ విదేశీ ప్రభావం నుంచి ఉత్తర కొరియా వాసులను రక్షిస్తూ టూరిజాన్ని ప్రమోట్ చేయడమే దీని లక్ష్యమని పేర్కొన్నారు.

## మీ రాజకీయాల కోసం ర్యాంకర్లను బలిచేయొద్దు

మీడియా సమావేశం నిర్వహించారు. ఈనెల 9న గ్రూప్-1 మెయిన్స్ ఫలితాలను రద్దు చేస్తూ హైకోర్టు తీర్పు ఇచ్చిన విషయం తెలిసిందే. గ్రూప్-1 పరీక్షల నిర్వహణ, మూల్యాంకనంలో అవకతవకలు జరిగాయని వాటిని రద్దు చేయాలని కోరుతూ కొందరు, వాటిని రద్దు చేయరాదంటూ మరికొందరు దాఖలు చేసిన 12 పిటిషన్‌లపై విచారించిన హైకోర్టు.. 222 పేజీల తీర్పును వెలువరించింది. ఈ నేపథ్యంలో తల్లిదండ్రులు మీడియా సమావేశం నిర్వహించారు.అసత్య ఆరోపణలతో మనోవేదనకు గురిచేస్తున్నారని పలువురు తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తూ కన్నీళ్లు పెట్టుకున్నారు.గ్రూప్-1 పరీక్షల వివాదాన్ని రాజకీయం చేయొద్దని,. కొందరు నేతలు అసత్య ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. ఆరోపణలు చేసేవారు వాటిని నిరూపించాలన్నారు. అప్పులు చేసి, ఓ పూట తిని.. మరో పూట తినక రెక్కలు ముక్కలయ్యేలా మా పిల్లలను కష్టపడి చదివించాం. ఎన్నో త్యాగాలు చేసి చదివిస్తే రూ.3 కోట్లు- ఇచ్చి ఉద్యోగాలు కొనుక్కున్నట్లు నిందలు వేస్తున్నారు. మాకు అంత స్థోమత లేదు. మీ రాజకీయాల కోసం మా పిల్లల భవిష్యత్తును నాశనం చేయొద్దని వేడుకున్నారు. అంతటి స్థోమతే ఉంటే ఈ ఉద్యోగాల కోసం వెంపర్లాడమని అన్నారు. పోస్టులు కొన్నామన్న ప్రచారంతో మా పిల్లలు ఇబ్బంది పడుతున్నారు. అవమానాలకు గురవుతున్నారని,పోస్టులు కొనుక్కున్నామన్న ఆరోపణలపై ఎలాంటి విచారణకైనా మేం సిద్ధం అన్నారు. నిందలు వేసి మమ్మల్ని మనోవేదనకు గురిచేయొద్దు. అన్ని పార్టీల నేతలు సహకరించి మా బాధలు అర్థం చేసుకోవాలన్నారు.


తెలంగాణ ప్రభుత్వం
వ్యవసాయ మార్కెట్ కమిటీ, గుడిమల్కాపూర్

నెం.వ్య.మా.క./గుడి/38/2025-26 | టెండర్ ప్రకటన | తేది:16.09.2025

వ్యవసాయ మార్కెట్ కమిటీ గుడిమల్కాపూర్ నందు ఈ క్రింద తెలిపిన పనుల నిర్వహణ చేయుటకు ఆసక్తి గల వారి నుండి టెండరు ఆహ్వానించడమైనది. పనికి అర్హతలు మరియు ఇతర వివరాలు కొరకు కార్యాలయము నందు సంప్రదించగలరు.అర్హతలు కలిగిన సంస్థలు లేదా వ్యక్తులు, అర్హతలు సంబంధించిన పత్రములు, టెండర్ ఫారం ధర మరియు ధరావత్తు సొమ్మును డిమాండు డ్రాఫ్ట్ ద్వారా సమర్పించినచో పొందవచ్చును. డిమాండు డ్రాఫ్టను సెక్రటరీ, అగ్రికల్చరల్ మార్కెట్ కమిటీ, గుడిమల్కాపూర్ వారి పేరు మీద ఉండవలయును.

| క్రమ సంఖ్య | పని పేరు | ధరావత్తు రూ. | టెండరు షెడ్యూలు ధర |
|---|---|---|---|
| 1 | హోల్‌సేల్ కూరగాయల మార్కెట్‌యార్డ్‌లో టాయిలెట్ బ్లాక్ నడుపుటకు. | 50,000/- | 3,000/- |
| 1 | హోల్‌సేల్ కూరగాయల మార్కెట్‌యార్డ్‌లో మొబైల్ కాంటీన్ నడుపుటకు | 1,00,000/- | 3,000/- |

టెండరు షెడ్యూలు జారీచేయుటకు తేది:17.09.2025 తేది ఉ॥దయం గం॥10.30.నుండి తేది:22.09.2024 రోజున మధ్యాహ్నం 3.00గం॥ల వరకు. కార్యాలయ పనివేళలో టెండరు షెడ్యులు అమ్మబడును. టెండరు షెడ్యులు సమర్పించుట తేది:23.09.2025 నాడు ఉదయం: గం॥ 11.00 నుండి మధ్నాహ్నం గం॥ 12.00 వరకు తేది: 23.09.2025 నాడు మ॥ 12.30లకు టెండరు షెడ్యులు తెరవబడును. అసంపూర్తిగా ఉన్న టెండర్ గాని, అభ్యంతరములు ఉన్న టెండర్లు అన్ని ఎలాంటి కారణము చూపకుండా టెండరు ఆమోదించుటకు లేదా తిరస్కరించుటకు లేదా వాయిదా వేయుటకు లేదా మార్పు చేయుటకు లేదా టెండరు ప్రక్రియను ఏ దశలోనైనా రద్దు చేయు అధికారము ఈ దిగువ సంతకందారునకు కలదు. ఇట్టి విషయము నందు ఎలాంటి ఉత్తర ప్రత్యుత్తరములు జరుపబడవు. ఇతర వివరాల కోసం కార్యాలయము నందు సంప్రదించలరు.

సం/- కార్యదర్శి(ఎఫ్ఏసీ),
వ్యవసాయ మార్కెట్ కమిటీ,గుడిమల్కాపూర్

DIPR No.8179-PP/CL/ADVT/1/2025-26




# గల్ఫ్ కార్మికులకు, ఎన్నారైలకు అండగా 'సీఎం ప్రవాసీ ప్రజావాణి'

హైదరాబాద్ (జనంసాక్షి) : విదేశాల్లో నివసిస్తున్న తెలంగాణ వాసులకు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆపన్న హస్తం అందిస్తున్నదని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ ఛైర్మన్, సీఎం ప్రజావాణి ఇన్‌ఛార్జి డా. జిల్లెల చిన్నారెడ్డి అన్నారు. మంగళవారం బేగంపేటలోని మహాత్మా జ్యోతిబా ఫూలే ప్రజాభవన్ లో నిర్వహించిన 'సీఎం ప్రవాసీ ప్రజావాణి' ప్రథమ వార్షికోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తెలంగాణ డయాస్పోరా (ప్రవాసుల) కు, వారి కుటుంబాలకు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు, భారత రాయబార కార్యాలయాలకు 'ప్రవాసీ ప్రజావాణి' ఒక బలమైన వారధిగా, అనుసంధాకర్తగా పనిచేస్తున్నదని, సీఎం ప్రజావాణి నోడల్ అధికారి, సీనియర్ ఐఏఎస్ దివ్యా దేవరాజన్ అన్నారు. గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం 2024 సెప్టెంబర్ 16న జీఓ జారీ చేసిన సందర్భాన్ని పురస్కరించుకుని 'సీఎం ప్రవాసీ ప్రజావాణి' ప్రథమ వార్షికోత్సవం, గల్ఫ్ కార్మికుల సంక్షేమ దినోత్సవం జరుపుకుంటున్నామని, ఎన్నారై అడ్వయిజరీ కమిటీ ఛైర్మన్ డా. బిఎం వినోద్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వ నియమిత ఎన్నారై అడ్వయిజరీ కమిటీ వైస్ ఛైర్మన్ మంద భీంరెడ్డి, మెంబర్లు సింగిరెడ్డి నరేష్ రెడ్డి, చెన్నమనేని శ్రీనివాస రావు, గుగ్గిల్ల రవిగౌడ్, స్వదేశ్ పరికిపండ్ల, ప్రవాసీ ప్రజావాణి కోఆర్డినేటర్ బొజ్జ అమరేందర్ రెడ్డి, లండన్ ఎన్నారై రంగుల సుధాకర్ గౌడ్, ఎమిగ్రంట్స్ వెల్ఫేర్ ఫోరం ప్రతినిధి మహ్మద్ బషీర్ అహ్మద్, గల్ఫ్ సినిమా దర్శకుడు పి. సునీల్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మతమార్పిడి చట్టాలపై పిటీషన్లు..

- మీ సమాధానం చెప్పండి
- పలు రాష్ట్రాలకు సుప్రీంకోర్టు 4 వారాల గడువు



న్యూఢిల్లీ (జనంసాక్షి) : వివిధ రాష్ట్రాలు రూపొందించిన మత మార్పిడి నిరోధక చట్టాలపై స్టే విధించాలని కోరుతూ దాఖల్కెన పిటిషన్లపై సుప్రీంకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. ఉత్తర్ ప్రదేశ్, మధ్యప్రదేశ్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, ఛత్తీస్‌గఢ్, గుజరాత్, హరియాణా, ఝార్ఖండ్, కర్ణాటక తమ సమాధానాలను తెలియజేయడానికి నాలుగు వారాల గడువును ఇచ్చింది. రాష్ట్రాల ప్రతిస్పందన అందిన తర్వాత మతమార్పిడి నిరోధక చట్టాల అమలును నిలిపివేయాలన్న విజ్ఞప్తులను పరిశీలిస్తామని స్పష్టం చేసింది. పిటిషనర్లను రెండు వారాల తర్వాత రిజాయిండర్లు దాఖలు చేయడానికి అనుమతించింది. మత మార్పిడి చట్టాలపై స్టే విధించాలన్న పిటిషనర్ల అభ్యర్థనను ఆరు వారాల తర్వాత పరిశీలిస్తామని వెల్లడిరచింది. పలు రాష్ట్రాలు రూపొందించిన మత మార్పిడి చట్టాల రాజ్యాంగబద్ధతను సవాలు చేస్తూ దాఖల్కెన పిటిషన్లను సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కె వినోద్ చంద్రన్ ధర్మాసనం విచారించింది. వివిధ రాష్ట్రాలు రూపొందించిన మత మార్పిడి నిరోధక చట్టాల చట్టబద్ధతను సవాలు చేస్తూ 'సిటిజన్స్ ఫర్ పీస్ అండ్ జస్టిస్' అనే స్వచ్ఛంద సంస్థ పిటిషన్ దాఖలు చేసింది. ఈ ఎన్జీఓ తరఫున సీనియర్ న్యాయవాది చందర్ ఉదయ్ సింగ్ సుప్రీంకోర్టు ఎదుట వాదనలు వినిపించారు. ప్రస్తుత మత మార్పిడి నిరోధక చట్టంలో ఉత్తర్ ప్రదేశ్ వంటి రాష్ట్రాలు మరింత కఠినమైన మార్పులను తీసుకొచ్చాయన్నారు. వాటిని దృష్టిలో ఉంచుకుని మత మార్పిడి నిరోధక చట్టం అమలుపై స్టే విధించాలని కోరారు. ఈ చట్టాలను మత స్వేచ్ఛ చట్టం అని పిలిచినప్పటికీ, అవి మైనారిటీల మత స్వేచ్ఛను హరిస్తున్నాయని తెలిపారు. ఈ చట్టం ప్రకారం మతమార్పిడులకు పాల్పడితే 20 ఏళ్లు జ్కెలు శిక్ష విధించే అవకాశం ఉందని, దీన్ని జీవిత ఖ్కెదుకు కూడా పెంచవచ్చని అన్నారు. బెయిల్ నిబంధనలు కూడా పీఎంఎల్‌ఏ చట్టంలాగే కఠినంగా ఉన్నాయని కోర్టుకు తెలియజేశారు. అలాగే మతాంతర వివాహం చేసుకున్నవారికి బెయిల్ రావడం కష్టతరమవుతుందని పేర్కొన్నారు.చాలా రాష్ట్రాలు ఇప్పటికే ఇటువంటి చట్టాలను అమలు చేశాయని, ఈ విషయంలో తాజాగా రాజస్థాన్ ఒక చట్టాన్ని ఆమోదించిందని సుప్రీంకోర్టు ఎదుట సింగ్ వాదనలు వినిపించారు. ఉత్తర్?ప్రదేశ్?లో ప్రవేశపెట్టిన సవరణలు ప్రకారం ఎవరైనా వ్యక్తి ఫిర్యాదు చేయవచ్చని, పండగల సమయంలో గుంపులు మత మార్పిడి చేసుకున్న వారిని అడ్డుకుంటున్నాయని స్పష్టం చేశారు. స్పెషల్ లీవ్ పిటిషన్లలో దాఖలు చేసిన సవరణ దరఖాస్తులను అనుమతించాలని ఆయన కోరారు. అలాగే మధ్యప్రదేశ్ ఆమోదించిన మత మార్పిడి నిరోధక చట్టంపై మధ్యంతర స్టే విధించాలని సీనియర్ న్యాయవాది ఇందిరా జ్కె సింగ్ దేశ అత్యున్నత న్యాయస్థానాన్ని అభ్యర్థించారు. నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఉమెన్ తరఫున వాదిస్తున్న న్యాయవాది వృందా గ్రోవర్ కూడా తన క్లయింట్ కూడా ఈ చట్టాలను నిలిపివేయాలని పిటిషన్ దాఖలు చేశారని ధర్మాసనానికి తెలియజేశారు.మత మార్పిడి నిరోధక చట్టాల అమలుపై స్టే విధించాలని కోరుతూ దాఖల్కెన పిటిషన్లపై ప్రతిస్పందన తెలియజేయాలని రాష్ట్రాల తరఫున వాదిస్తున్న అదనపు సొలిసిటర్ జనరల్ కె.ఎం. నటరాజ్?కు ధర్మాసనం తెలిపింది. మూడు-నాలుగేళ్ల తర్వాత అకస్మాత్తుగా వారు స్టే కోసం దాఖలు చేస్తారని నటరాజ్ పేర్కొన్నారు. తాము ప్రతిస్పందనలు దాఖలు చేస్తామన్నారు. మోసపూరిత మత మార్పిడులపై నిషేధం కోరుతూ న్యాయవాది అశ్విని ఉపాధ్యాయ దాఖలు చేసిన ప్రత్యేక పిటిషన్‌ను కూడా ధర్మాసనం డీ-ట్యాగ్ చేయాలని ఆదేశించింది. ఈ కేసును కమ్యూనికేట్ చేసేందుకు పిటిషనర్ల తరఫున న్యాయవాది శ్రుష్టిని, రాష్ట్రాల తరఫున న్యాయవాది రుచిరాను నోడల్ న్యాయవాదిగా నియమించింది. మత మార్పిడి నిరోధక చట్టాలు రాజ్యాంగంలోని ఆర్టికల్ 21, 25 లను ఉల్లంఘిస్తున్నాయని 'సిటిజన్స్ ఫర్ పీస్ అండ్ జస్టిస్' అనే స్వచ్ఛంద సంస్థ పిటిషన్‌లో పేర్కొంది. ఎందుకంటే ఇవి ఒక పౌరుడి వ్యక్తిగత స్వేచ్ఛ, తనకు నచ్చిన మతాన్ని ఆచరించే స్వేచ్ఛను అణిచివేసే అధికారం రాష్ట్రాలకు కల్పిస్తున్నాయని ఆరోపించింది. ఈ క్రమంలో మతమార్పిడి నిరోధక చట్టాలపై స్టే కోరుతూ దాఖల్కెన పిటిషన్లపై సుప్రీంకోర్టు పలు రాష్ట్రాల స్పందన కోరింది.

## అంధ విద్యార్థులకు సిఎం చేతుల మీదుగా వాయిద్య పరికరాలు అందజేత



హైదరాబాద్, సెప్టెంబర్ 16 (జనంసాక్షి) : అంధ విద్యార్థులకు సంగీత వాయిద్య పరికరాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్‌లు పంపిణీ చేసారు. కరీంనగర్ జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంధ విద్యార్థులకు సంగీతంలో జిల్లా యంత్రాంగం శిక్షణ అందించింది. ఈ క్రమంలో వీరంతా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎదుట పాట పాడి వినిపించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పాడిన పాటల సీడీని ఆవిష్కరించిన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, జీహెచ్‌ఎంసీ మేయర్ విజయలక్ష్మి, సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాస్, కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, తదితరులు పాల్గొన్నారు.

## మెట్రో సెక్యూరిటీ గార్డులుగా ట్రాన్స్‌జెండర్లు

20మందికి నియామక పత్రాలు అందజేత

హైదరాబాద్, సెప్టెంబర్ 16 (జనంసాక్షి) : హైదరాబాద్ మెట్రో లో 20 మంది ట్రాన్స్‌జెండర్లను తెలంగాణ ప్రభుత్వం సెక్యూరిటీ గార్డులుగా నియమించింది.. ఈ క్రమంలో మెట్రో రైల్ లిమిటెడ్ సెక్యూరిటీ- గార్డులుగా నియమిస్తూ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ నియామక పత్రాలు అందజేశారు. సెక్యూరిటీ-గార్డు నియామకాల కోసం దాదాపు 300 నుంచి 400 మంది దరఖాస్తు చేసుకోగా, నైపుణ్యం కలిగిన వారిని ఎంపిక చేసింది రేవంత్‌రెడ్డి ప్రభుత్వం. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మీడియాతో మాట్లాడారు. ట్రాన్స్‌జెండర్ల అభ్యున్నతికి, వారు ఆత్మగౌరవంతో జీవించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంకల్పించారని.. ఈ నేపథ్యంలోనే వీరిని నియమించారని పేర్కొన్నారు. ట్రాన్స్‌జెండర్లు సమాజంలో గౌరవంగా బతకాలనే ఉద్దేశంతో ఈ అవకాశం కల్పించామని ఉద్ఘాటించారు. వారు కష్టపడి పనిచేయాలని సూచించారు. ఇతర ట్రాన్స్‌జెండర్లకు కూడా ఆదర్శంగా నిలవాలని చెప్పుకొచ్చారు. వీరు ఈ సమాజానికి ఏ మాత్రం తక్కువ కాదని నిరూపించుకోవాలని తెలిపారు. ట్రాన్స్‌జెండర్‌లకు ఇచ్చిన హామీలను సీఎం రేవంత్‌రెడ్డి కచ్చితంగా అమలు చేస్తారని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు.

# ఉస్మానియా మెడికల్ కాలేజీకి ప్రత్యేకత

- వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ



హైదరాబాద్ (జనంసాక్షి) : దేశంలోని ఏ మెడికల్ కాలేజీకీ లేని ప్రత్యేకత ఉస్మానియా మెడికల్ కాలేజీకి ఉందని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. మెడికల్ కాలేజీకి అనుబంధంగా ఒకటి లేదా రెండు హాస్పిటళ్లు మాత్రమే ఉంటాయని, కానీ, ఉస్మానియా కాలేజీకి మాత్రం 10 అనుబంధ హాస్పిటళ్లు ఉన్నాయని మంత్రి గుర్తు చేశారు. ఉస్మానియా మెడికల్ కాలేజీకి ఉస్మానియా హాస్పిటల్‌తో పాటు, నీలోఫర్ హాస్పిటల్, సరోజిని దేవి కంటి ఆస్పత్రి, ఎంఎన్‌జే కేన్సర్ హాస్పిటల్, టీబీ అండ్ చెస్ట్ హాస్పిటల్, ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెంటల్ హెల్త్, సుల్తాన్ బజార్ మెటర్నిటీ హాస్పిటల్, పెట్లబుర్జు మెటర్నిటీ హాస్పిటల్, ఈఎన్‌టీ హాస్పిటల్, ఫీవర్ హాస్పిటల్ అనుబంధంగా ఉన్నాయన్నారు. ఒకప్పుడు ఆంధ్ర, తెలంగాణ, కర్ణాటక ప్రాంత పేషెంట్ల ప్రాణాలను ఈ హాస్పిటళ్లే నిలిపాయని మంత్రి గుర్తు చేశారు. 5 వేలకుపైగా బెడ్లతో, ఒక్కో హాస్పిటల్ ఒక్కో స్పెషాలిటీలో లక్షల మందికి వైద్య సేవలు అందిస్తున్నాయన్నారు. వివిధ ప్రత్యేకతలతో ఎంతో ముందు చూపుతో ఏర్పాటైన ఈ హాస్పిటళ్లకు, పూర్వవైభవం తీసుకొద్దామని.. ఇందుకోసం ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేయాలని మంత్రి సూచించారు. ఈ మేరకు ఉస్మానియా మెడికల్ కాలేజీకి అనుబంధంగా ఉన్న టీచింగ్ హాస్పిటళ్ల పనితీరు, ఆయా హాస్పిటళ్లలో అత్యాధునిక వసతుల కల్పన, తదితర అంశాలపై మంత్రి దామోదర్ రాజనర్సింహ మంగళవారం, సెక్రటేరియట్‌లోని తన చాంబర్‌లో సమీక్ష సమావేశం నిర్వహించారు. హెల్త్ సెక్రటరీ క్రిస్టినా జడ్ చొంగ్తూ, టీజీఎంఎస్‌ఐడీసీ ఎండీ ఫణీంద్ర రెడ్డి, ఆరోగ్యశ్రీ సీఈవో ఉదయ్‌కుమార్, మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ నరేంద్ర కుమార్, టీవీవీపీ కమిషనర్ అజయ్‌కుమార్, అన్ని హాస్పిటళ్ల సూపరింటెండెంట్లు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఆయా హాస్పిటళ్ల పనితీరు, పేషెంట్లకు అందిస్తున్న సేవలు, సాధించిన విజయాలు, సమస్యలపై అధికారులు మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఉస్మానియాకు అనుబంధంగా ఉన్న ఒక్కో హాస్పిటల్‌కు వంద సంవత్సరాలకు పైగా చరిత్ర ఉందన్నారు. ఒకప్పుడు ఆంధ్ర, తెలంగాణ, కర్ణాటక ప్రాంత పేషెంట్ల ప్రాణాలను ఈ హాస్పిటళ్లే నిలిపాయని మంత్రి గుర్తు చేశారు. గత వైభవాన్ని పునరుద్ధరించేందుకు, ఇప్పటి అవసరాలకు అనుగుణంగా హాస్పిటళ్లలో అత్యాధునిక సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఇందుకు అనుగుణంగా అధికారులు కూడా చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. హాస్పిటళ్లను ఆధునీకరించడానికి అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని హెల్త్ సెక్రటరీ క్రిస్టినా, మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ నరేంద్ర కుమార్‌కు మంత్రి సూచించారు. ఈఎన్‌టీ హాస్పిటల్ కోసం కొత్త బిల్డింగ్ నిర్మాణానికి సంబంధించిన సమస్యలు, ఉస్మానియా డెంటల్ కాలేజీకి సంబంధించిన భూమి సమస్యల పరిష్కారంపై శ్రద్ధ పెట్టాలన్ని మంత్రి ఆదేశించారు. అన్ని హాస్పిటళ్లను నేరుగా విజిట్ చేస్తానని, పేషెంట్లకు అందుతున్న సేవలపై నేరుగా వారితోనే మాట్లాడుతానని ఈ సందర్భంగా అధికారులకు మంత్రి తెలిపారు.

## కళ్లు తిరిగి పడిపోయిన మధుయాష్కీ



హైదరాబాద్, సెప్టెంబర్ 16 (జనంసాక్షి) : కాంగ్రెస్ నేత, మాజీ ఎంపీ మధు యాష్కీ గౌడ్ అస్వస్థతకు గురయ్యారు. సెక్రటేరియట్‌లో మంత్రి శ్రీధర్ బాబును కలవడానికి వెళ్లిన ఆయన ఉన్నట్టుండి ఛాంబర్‌లో కళ్ళు తిరిగి పడిపోయారు. వెంటనే అప్రమత్తమైన మంత్రి శ్రీధర్ బాబు సిబ్బందిని అలర్ట్ చేశారు. హుటాహుటినా మధు యాష్కీనీ చికిత్స నిమిత్తం గచ్చిబౌలిలోని ఏఐజీ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయనకు వైద్యులు చికిత్స అందిస్తున్నారు. ఈ సంఘటనపై కుటుంబ సభ్యులు, పార్టీ నేతలు ఆందోళన వ్యక్తం చేస్తూ ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నిర్వహణకు సన్నద్ధంగా ఉండాలి

- నోడల్ అధికారులకు జిల్లా ఎన్నికల అధికారి ఆర్వీ కర్ణన్ ఆదేశం

హైదరాబాద్, సెప్టెంబర్ 16 (జనంసాక్షి) : జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నికను సజావుగా, సమర్థవంతంగా నిర్వహించడానికి వీలుగా నోడల్ అధికారులు సర్వ సన్నద్ధంగా ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్.వి కర్ణన్ ఆదేశించారు. మంగళవారం జీహెచ్‌ఎంసీ ప్రధాన కార్యాలయంలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నిర్వహణ పై జిల్లా ఎన్నికల అధికారి నోడల్ అధికారులతో ప్రాథమిక సన్నాహక సమావేశం నిర్వహించారు. మ్యాన్ పవర్, ఈవిఎం, వివి ప్యాట్ రవాణా, శిక్షణ, మెటీరియల్ మేనేజ్మెంట్, ప్రవర్తన నియమావళి, శాంతి భద్రతలు, వల్నరబులిటీ మ్యాపింగ్, జిల్లా సెక్యూరిటీ ప్లాన్, వ్యయ పర్యవేక్షణ, మీడియా కమ్యూనికేషన్, ఫిర్యాదుల పరిష్కారం, లైవ్ వెబ్ కాస్ట్, ఎస్.ఎం.ఎస్ మానిటరింగ్, కమ్యూనికేషన్ ప్లాన్, స్వీప్ యాక్టివిటీస్, పోలింగ్ కేంద్రాల్లో కనీస సౌకర్యాల కల్పన తదితర అంశాలపై సన్నద్ధతను సంబంధిత నోడల్ అధికారులను కమిషనర్ అడిగి తెలుసుకున్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఓటర్లను మ్యాన్ పవర్ జాబితాలో ఉండకుండా చూడాలన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం వ్యాప్తంగా ఓటర్ల అవగాహన కార్యక్రమాల కోసం ఈవీఎం, వీవీప్యాట్‌లను సిద్ధం చేయాలని సూచించారు. అన్ని పోలింగ్ కేంద్రాలలో కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం ప్రాథమిక సదుపాయాలు ఉండేలా చూడాలన్నారు. స్వీప్ కార్యకలాపాలను ముమ్మరం చేయాలని ఆదేశించారు. జోనల్ కమిషనర్లను స్వీప్ కార్యకలాపాల్లో భాగస్వామ్యం చేయాలన్నారు. మీడియా కమ్యూనికేషన్ కోసం మీడియా సెంటర్ ను ఏర్పాటు చేయాలన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం నోడల్ అధికారులు తమ విధులు నిర్వర్తించాలని కమిషనర్ తెలిపారు. వారం రోజుల తర్వాత మరోసారి నోడల్ అధికారులతో సమావేశం నిర్వహిస్తానని, నోడల్ అధికారులు తమ సన్నద్ధతను తెలిపే పవర్ పాయింట్ ప్రజెంటేషన్ తో సమావేశానికి హాజరు కావాలని తెలిపారు. సమావేశంలో జోనల్ కమిషనర్లు అనురాగ్ జయంతి, అపూర్వ్ చౌహాన్, శ్రీనివాస్ రెడ్డి, హేమంత్ కేశవ్ పాటిల్, హేమంత్ బోర్ఖడే, రవి కిరణ్, అదనపు కమిషనర్లు అలివేలు మంగతాయారు, కె.వేణు గోపాల్, గీతా రాధిక, విజిలెన్స్ ఏ.ఎస్.పి సుదర్శన్, సీవీవో డాక్టర్ అబ్దుల్ వకీల్, పి.ఆర్. ఎం. దశరథం హాజరయ్యారు.

# విమోచనపై మాటమార్చిన నేతలు

- తెలంగాణ చరిత్రపై వక్రభాష్యం
- బిజెపి అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావు



హైదరాబాద్, సెప్టెంబర్ 16 (జనంసాక్షి) : సెప్టెంబర్ 17ను విమోచన దినంగా జరుపుకోవడం తెలంగాణ సాయుధ పోరాటాన్ని గౌరవించడమేనని మాజీ ఎమ్మెల్సీ, బిజెపి అధ్యక్షుడు ఎన్.రామచంద్రరావు అన్నారు. బిఆర్‌ఎస్ బాటలోనే కాంగ్రెస్ కూడా దీనిని విస్మరించిందని అన్నారు. వీరికి కూడా మజ్లిస్ భయం పట్టుకుందన్నారు. ఇంతకన్నా దౌర్భాగ్యం మరోటి లేదనిసంతుష్టీకరణ చర్యలు తారస్థాయికి చేరుకున్నా యనడానికి కూడా ఇదో నిదర్శనమని అన్నారు. ఉమ్మడి ఎపిలో పాలకుల తీరులోనే కెసిఆర్ వ్యవహరించారు. ఇప్పుడు సిఎం రేవంత్ రెడ్డి అలాగే వ్యవహరిస్తున్నారు తప్ప తెలంగాణ వ్యక్తిలాగా వ్యవహరించడం లేదన్నారు. తెలంగాణ విమోచన దినాన్ని మరచిపోయి మాట్లాడుతున్న వారు గతంలో ఏం మాట్లాడారో గుర్తుకు తెచ్చుకుంటే మంచిదని రామచంద్రరావు అన్నారు. గతంలో తెలంగాణ ఉద్యమ సమయంలో విమోనోత్సవాలను జరపాలని డిమాండ్ చేసిన వారు, అధికారంలోకి రాగానే మాట మార్చడం తెలంగాణ ప్రజలను అవమానించడం తప్ప మరోటి కాదని అన్నారు. ప్రభుత్వం అధికారికంగా నిర్వహించే వరకు ఉద్యమాలు చేపట్టామని అన్నారు. చివరకు కేంద్రం ముందుకు రావడంతో విధిలేకనే ఉత్సవాల నిర్వహణకు ముందుకు వచ్చారని అన్నారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన తెలంగాణ అమరవీరుల త్యాగాలు వృథా అవుతున్నాయని, వాటి గురించి నేటి తరానికి తెలియాల్సిన అవసరముందని చెప్పారు. అమరుల జీవిత చరిత్రను పాఠ్యాంశాలుగా చేసి నేటి యువతకు తెలియ జెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని చెప్పారు. అధికారంలోకి రాగానే విమోచనా దినాన్ని అధికారికంగా నిర్వహిస్తామన్న సీఎం కేసీఆర్ మజ్లిస్ పార్టీకి భయపడి మాట మార్చారని ఆరోపించారు. ఇప్పుడు కాంగ్రెస ఆయన దారిలోనే నడుస్తోందని,. ఇలాంటి చర్యలను బీజేపీ చూస్తూ ఊరుకోదన్నారు. ప్రజలను చెట్టుకు కట్టేసి కాల్చడం, మహిళలపై అత్యాచారాలు చేసి బంగారాన్ని, ధనం, ధాన్యాన్ని లూటీ చేయడం వంటి ఘటనలు, రజాకార్ల ఆకృత్యాల గురించి నేటి తరానికి తెలియాల్సి ఉందన్నారు. నిర్మల్‌లో ఆ ప్రాంతంలో నిజాం రాక్షస పాలనకు అడుగడుగునా అడ్డుపడుతున్న రాంజీ గోండు, ఆయన అనుచరులు వెయ్యిమందిని మర్రి చెట్టుకు ఉరితీసిన నిజాం దుర్మార్గాల గురించి కూడా తెలంగాణ విద్యార్థులకు తెలవాల్సిన అవసరం ఉందన్నారు. అందుకే నాటి హైదరాబాద్ సంస్థానంలోని ప్రాంతాల్లో నిర్వహించే కార్యక్రమాల ద్వారా చరిత్రను తెలియచేయాల్సి ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయి పది సంవత్సరాలు గడిచినా విమోచన దినోత్సవాన్ని అధికారికంగా జరుపుకునేందుకు ఇష్టపడటం లేదు. ఇతర రాజకీయ పార్టీలు కూడా విమోచన దినాన్ని జరుపుకునే విషయంలో అర్థంలేని ప్రకటనలు చేస్తున్నాయి. నిజాంకు వ్యతిరేకంగా చాలా మంది ముస్లింలు కూడా పోరాడారని అన్నారు. నిజాంకు కంటిమీద కునుకులేకుండా చేసిన షోయబుల్లాఖాన్‌ను రజాకార్లే క్రూరాతిక్రూరంగా చంపించిన సంగతిని మనం గుర్తుచేసుకోవాలన్నారు.. విమోచన దినోత్సవాన్ని జరుపుకోవడం ద్వారా కుల, మతాలకు అతీతంగా నిజాం, రజాకార్లపై పోరాటం చేసిన వీరులందరినీ స్మరించుకోవాల్సిన అవసరం ఉందని రామచంద్రరావు అన్నారు. వీరందరి కృషి కారణంగానే తెలంగాణ, భారతదేశంలో విలీనమైంది. మన గడ్డమీద త్రివర్ణపతాకం ఎగిరింది. మనకు స్వేచ్ఛ, స్వాతంత్య్రాలు లభించాయన్నారు. ఇప్పటికైనా బానిసత్వపు ఆలోచనలను విడనాడి మన వాస్తవ చరిత్రను ప్రజలకు చేరవేసే లక్ష్యంతో ముందుకు కదలాలని అన్నారు.

# కృత్రిమ కాళ్ల అమరికకు ఆర్థికసాయం

- సిఎం రేవంత్‌ను కలసి కృతజ్ఞతలు తెలిపిన యువకుడు



హైదరాబాద్, సెప్టెంబర్ 16 (జనంసాక్షి) : కృత్రిమ కాళ్లను అమర్చుకునేందుకు ఆర్థిక సాయం అందించి, మళ్లీ నడవగలిగేలా చేసినందుకు సిఎంకు ఓ యువకుడు కృతజ్ఞతలు తెలిపారు. హనుమకొండ జిల్లా దామెర మండలం, పులకుర్తి గ్రామానికి చెందిన గుండేటి రాహుల్ తన కుటుంబ సభ్యులతో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి ని కలిశారు. ప్రమాదంలో రెండు కాళ్లు కోల్పోయిన తనకు ప్రోత్సాహకం అందించి మళ్లీ నడిచేలా చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. నవంబర్ 2, 2024న రైలులో రాజస్థాన్ వెళ్తున్న రాహుల్‌ను కొందరు దుండగులు రైలు నుంచి కిందికి తోసేశారు. ఈ ఘటనలో రెండు కాళ్లు కోల్పోయిన రాహుల్‌కు సీఎం సహాయనిధి ద్వారా చికిత్స అందించి, కృత్రిమ కాళ్లు అమర్చేందుకు ప్రభుత్వం సాయం చేసింది. అందుకు కృతజ్ఞతగా రాహుల్ తన కుటుంబంతో కలిసి వచ్చి మర్యాద పూర్వకంగా సీఎంను కలిశారు. తనను మళ్లీ నిలబెట్టినందుకు కృతజ్ఞతలు తెలిపారు. కటుఉంబ సభ్యులుకూడా సిఎం సాయం పట్ల అభినందనలు తెలిపారు.

# వివేకా హత్య కేసులో మళ్లీ దర్యాప్తు

- సిబిఐకి సుప్రీం ధర్మాసనం అనుమతి
- ట్రయల్ కోర్టులో పిటిషన్ దాఖలుకు సునీతకు ఆదేశం

న్యూఢిల్లీ, సెప్టెంబర్16 (జనంసాక్షి) : కాంగ్రెస్ మాజీ ఎంపీ, దివంగత నాయకుడు వైఎస్ వివేకా హత్య కేసు విచారణపై సుప్రీంకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. సీబీఐ దర్యాప్తు కొనసాగించే విషయంలో ట్రయల్ కోర్టులో తాజాగా మరో పిటిషన్ దాఖలు చేయాలని సునీతకు సుప్రీం ధర్మాసనం సూచించింది. రెండు వారాల్లో పిటిషన్ దాఖలు చేసేందుకు సుప్రీంకోర్టు అనుమతించింది. పిటిషన్ దాఖలు చేసిన ఎనిమిది వారాల్లో నిర్ణయం ప్రకటించాలని ట్రయల్ కోర్టును జస్టిస్ ఎంఎం సుందరేష్ ధర్మాసనం ఆదేశించింది. మెరిట్స్ ఆధారంగా నిర్ణయం తీసుకోవాలని ట్రయల్ కోర్టును ధర్మాసనం ఆదేశించింది. సీబీఐ తదుపరి దర్యాప్తు కొనసాగించే విషయంలో ట్రయల్ కోర్టు నిర్ణయం వెలువడే వరకు అన్ని బెయిల్ రద్దు పిటిషన్లపై విచారణ వాయిదా వేసింది సుప్రీంకోర్టు. మంగళవారం నాడు వివేకానంద రెడ్డి హత్య కేసుపై సుప్రీంకోర్టు లో విచారణ జరిగింది. ఈ విచారణ సందర్భంగా తదుపరి దర్యాప్తు కొనసాగించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని కోర్టుకు సీబీఐ తెలిపింది. పిటిషనర్ ఈ కేసులో ఇంకా దర్యాప్తు చేయాలని కోరుతున్నారని.. అందుకు కోర్టు తగిన ఆదేశాలిస్తే తాము దర్యాప్తు కొనసాగిస్తామని సీబీఐ పేర్కొంది. సీబీఐ అభిప్రాయాన్ని అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్వీ రాజు కోర్టుకు తెలిపారు. ఈ కేసులో ఇంకా దర్యాప్తు చేయాలని పిటిషనర్ కోరుతున్నారని, అందుకు కోర్టు తగిన ఆదేశాలు ఇస్తే.. దర్యాప్తు కొనసాగించేందుకు సీబీఐ సిద్ధంగా ఉందని అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్వీ రాజు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. పిటిషనర్ తరఫున సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూథ్రా వాదనలు వినిపించారు. వాదనలు విన్న ధర్మాసనం.. సీబీఐ దర్యాప్తు విషయంలో ట్రయల్ కోర్టులో మరో పిటిషన్ వేయాలని సునీతకు సూచించింది. రెండు వారాల్లో పిటిషన్ దాఖలు చేసేందుకు అనుమతించింది. పిటిషన్ వేసిన 8 వారాల్లో మెరిట్స్ ఆధారంగా నిర్ణయం ప్రకటించాలని ట్రయల్ కోర్టును ఆదేశించింది.

## పాఠశాలల్లో "ప్రతిజ్ఞ" రచయిత

# పైడిమర్రి సుబ్బారావు



మనదేశంలో ఉదయం దాదాపు ప్రతి పాఠశాలలో ప్రార్థనా సమయంలో ఇంగ్లీష్ లోనో, తెలుగులోనో, ఇతర భాషలలోనో తప్పనిసరిగా పిల్లలు చదివే "భారత దేశం నా మాతృభూమి, భారతీయు లందరూ నా సహోదర రులు.." అనే "ప్రతిజ్ఞ" (ప్లెడ్జ్) చదువుతారు. అయితే ఆ ప్రతిజ్ఞ రాసిన గొప్ప జాతీయ భావాలు కలిగిన రచయిత మాత్రం చాలా మందికి తెలియదు. ప్రతి రోజు విద్యార్థులు పాఠశాల దిన చర్యను ప్రారంభించే ముందు వందే మాతరం, జనగణమన జాతీయ గీతాలతో పాటు 'భారతదేశము నా మాతృభూమి..' అనే ప్రతిజ్ఞను సామూహికంగా చేసే విషయం నిత్య అనుసరణీయమే.
వందేమాతరం రాసింది బంకించంద్ర ఛటర్జీ, జనగణమన రాసింది రవీంద్రనాథ్ ఠాగూర్ అని, సారే జహాసే అచ్ఛా రాసింది మహమ్మద్ ఇక్బాల్ అని పిల్లలను అడిగితే సమాధానం చెప్తారు. పాఠశాల క్విజ్ పోటీలలో తప్పక వేసే ప్రశ్నలు ఇవి. కానీ ప్రతిజ్ఞ రచయిత గురించి పుస్తకాలలో లేక ఉపాధ్యాయులకు, విద్యార్థులకు తెలియ పరచకుండా ఉంచడమే బాధాకరం.
తెలంగాణలోని నల్గొండ సమీపంలోని అన్నెపర్తిలో పుట్టడమే ఆయన చేసుకున్న పాపమో, లేక ఈ తెలంగాణ గడ్డకు కలిగిన శాపమో? నాటి పాలకుల పక్షపాత వైఖరియో తెలియదు కాని...జాతీయ భావం ప్రేరేపించే ప్రతిజ్ఞ యాభై ఏళ్లకు పైబడి పాఠ్య పుస్తకాల్లో ముద్రితమై కనిపిస్తున్నా అది రాసిన రచయిత పేరు దశాబ్దాలుగా ఎక్కడా ప్రస్తావించక పోవడం బాధాకరం. తెలుగుతో పాటు సంస్కృతం, హిందీ, తమిళం, మలయాళం, కన్నడ, గుజరాతీ, మరాఠీ.. తొమ్మిది భాషల్లోకి అనువాదమై, ఆరు దశాబ్దాల కిందటి నుంచే పాఠ్య పుస్తకాల్లో ప్రచురించిన ఈ ప్రతిజ్ఞను తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాతే గుర్తించడం గమనార్హం. కారణం ఈ ప్రతిజ్ఞను రాసింది తెలంగాణ వాసి కావడమే. ఆయనే నల్గొండ జిల్లా, అన్నెపర్తికి చెందిన తెలుగు రచయిత పైడిమర్రి వెంకట సుబ్బారావు.
వెంకట సుబ్బారావు (1916 జూన్ 10 – 1988 ఆగష్టు 13) 1916, జూన్ 10న పైడిమర్రి వెంకట రామయ్య, రాంబాయమ్మ దంపతులకు నల్లగొండ కేంద్రానికి సమీపంలో ఉండే అన్నెపర్తిలో జన్మించారు. విద్యాభ్యాసం మొత్తం అన్నెపర్తి, నల్లగొండ లోనే సాగింది. తెలుగు, సంస్కృతం, హిందీ, ఇంగ్లీష్, అరబిక్ భాషల్లో నిష్ణాతులు. హైదరాబాద్ రాష్ట్రం లోనే ట్రెజరీ విభాగంలో ప్రభుత్వోద్యోగం సంపాదించారు. ఆ తర్వాత ఆంధ్ర ప్రదేశ్ ఏర్పడ్డాక ఖమ్మం, నిజామాబాద్, నెల్లూరు, విశాఖపట్నం, నల్లగొండ జిల్లాల్లో పనిచేశారు. ఉద్యోగ విరమణ అనంతరం 1988 ఆగష్టు 13 న అనారోగ్యంతో తుదిశ్వాస విడిచారు. ఆయన జమిందారీ, భూస్వామ్య వెట్టిచాకిరీని నిరసిస్తూ ఎన్నో కథలు రాశారు. ఆయన తన 18వ ఏటనే కాలభైరవుడు (1936) పేరున చిన్న నవల రాశారు. దేవదత్తుడు, తులసీదాసు, త్యాగరాజు మొదలైన పద్య కావ్యాలు, బ్రహ్మ చర్యము, గృహస్థ జీవితము, స్త్రీ ధర్మము, ఫిరదౌసి, తార, శ్రీమతి అనే నాటకాలు రాశారు. సింగపురీ నృకేసరీ శతకం, బాల రామాయణం మొదలైన రచనలు, అనేక అనువాద రచనలు కూడా చేశారు. గోలకొండ, సుజాత, ఆంధ్రపత్రిక, భారతి, నవజీవన్, ఆనందవాణి పత్రికలలో అయన రచనలు ప్రచురితమైనాయి. ఆయన పద్యాలు గోలకొండ కవుల సంచికలోను, కథలు ఉషస్సు కథా సంకలనం, తెలంగాణ తొలితరం కథలులో 'నౌకరి' కథ వచ్చింది. 1945లోనే ఉషస్సు కథల సంపుటిని వెలువరించారు. 1945–46 లలో నల్లగొండలో జరిగిన ఆంధ్రసారస్వత పరిషత్తు సభలలో ప్రముఖ పాత్ర వహించారు. పదవీ విరమణ తర్వాత సర్వేలు గురుకుల పాఠశాలలో కొంతకాలం స్వచ్ఛందంగా పనిచేశారు.
చైనా యుద్ధ సమయంలో ఆయన విశాఖ పట్టణంలో ట్రెజరీ అధికారిగా పనిచేస్తున్న కాలంలో, విద్యార్థులలో దేశభక్తిని పెంపొందిం చేందుకు పైడిమర్రి "ప్రతిజ్ఞ"కు 1962 సెప్టెంబర్ 17న రూపకల్పన చేశారు. రాసిన దానిని 1963లో విశాఖపట్నం లోని ఒక పాఠశాలలో తొలిసారిగా ప్రతిజ్ఞ చేయించారు. "ప్రతిజ్ఞ"ను ప్రముఖ రాజకీయవేత్త, స్వాతంత్ర్య సమర యోధుడు తెన్నేటి విశ్వనాథం దృష్టికి తీసుకెళ్లగా, సాహితీవేత్త అయిన అప్పటి విద్యాశాఖ మంత్రి, విజయ నగరం రాజాగా పేరు గాంచిన పీవీజీ రాజుకు అంద చేశారు. ఆయన నాటి ముఖ్య మంత్రి కాసు బ్రహ్మానంద రెడ్డితో చర్చించారు. 1963లో "ప్రతిజ్ఞ" ను పాఠ్య పుస్తకాలలో చేర్చి ప్రతిరోజు ప్రార్థనా సమయంలో చదివిం చాలని ఉత్తర్వులు జారీ చేసారు.
1964లో బెంగుళూరులో ప్రముఖ న్యాయ నిపుణుడు మహ్మద్ కరీం చాగ్లా అధ్యక్షతన కేంద్రీయ విద్యా సలహా మండలి సమావేశం జరిపి నపుడు జాతీయ ప్రతిజ్ఞగా స్వీకరించారు. తరువాత దీన్ని అన్ని భాషల్లోకి అనువాదం చేయించారు.
1965 తర్వాత కేంద్ర ప్రభుత్వం దీనిని ఇంగ్లిష్ లో పొందుపరచి దేశవ్యాప్తంగా అమలు చేశారు. పైడిమర్రి రాసిన ప్రతిజ్ఞలో కాలాను గుణంగా కొన్ని స్వల్ప మార్పులు జరిగి, కొన్ని గ్రాంథికం పదాల స్థానంలో వాడుక భాష వాడి, ఇతర భాషల్లోకి అనువదించి 1963 నుంచి దేశ ప్రతిజ్ఞగా అమలులోకి తెచ్చారు. 1965 జనవరి 26 నుంచి దేశ వ్యాప్తంగా పాఠశాలల్లో చదువు తున్నారు.
పాఠ్య పుస్తకాలలో ప్రచురిస్తున్న ప్రతిజ్ఞకు పైడిమర్రి వెంకట సుబ్బారావు పేరును ముద్రించాలని తెలంగాణ విద్యావంతుల వేదిక 2014 నవంబరు 27న రాష్ట్రపతికి, ప్రధాన మంత్రికి, రాష్ట్ర గవర్నర్‌కు తెలంగాణ సీఎం కేసీఆర్ కు విజ్ఞప్తి చేయగా, 2015–16 విద్యా సంవత్సరం నుంచి కేంద్ర, రాష్ట్ర స్థాయిల్లో అన్ని భాషల్లో అన్ని ప్రభుత్వ పాఠ్య పుస్తకాలలో జాతీయ ప్రతిజ్ఞతో పాటు రచయిత పైడిమర్రి వెంకట సుబ్బారావు పేరును ముద్రిస్తున్నారు.

సెప్టెంబర్ 17... ప్రతిజ్ఞ ఆవిర్భావ దినం

**రామ కిష్టయ్య సంగన భట్ల**
9440595494

# కమ్యూనిస్ట్ విప్లవయోధుడు కొల్లా వెంకయ్య



తెలుగు నేలలో ఎన్నటికీ చెరగని తనదైన ముద్ర వేసిన స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటకారుడు, మార్క్సిస్ట్ లెనినిస్ట్ కమ్యూనిస్ట్ విప్లవయోధుడు కొల్లా వెంకయ్య గుంటూరు జిల్లాలోని పెదనందిపాడులో కొల్లా కృష్ణయ్య మరియు కొల్లా రత్తమ్మ దంపతులకు గల ఆరుగురు సంతానంలో మొదటి సంతానంగా 1910 లో జన్మించారు. ఆయన చిన్ననాటి నుండే అనేక ఆందోళనల్లో పాల్గొని ఎందరికో ఆదర్శంగా నిలిచారు. గాంధీజీ శాంతియుత పోరాటాలతో స్ఫూర్తి పొందిన ఆయన 1921 లో పెదనందిపాడులో పన్నుల నిరాకరణోద్యమంతో పాటుగా బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా అనేక జాతీయ ఉద్యమాలలో పాల్గొని జైలు జీవితాన్ని గడిపారు. 1928 సంవత్సరంలో మహాత్మా గాంధీ పెదనందిపాడు వచ్చినప్పుడు అక్కడ జరిగిన సభా నిర్వహణలో ఆయన ప్రముఖ పాత్ర వహించారు.
పాత బాపట్ల తాలూకాలో అంటరానితనం మరియు కుల వివక్షతలకు వ్యతిరేకంగా కొల్లా వెంకయ్య 1931 లో గ్రామ గ్రామాన విస్తృతంగా ఉద్యమించారు. 1934 లో ఆయన బాంబే కాంగ్రెస్కు విద్యార్థి ప్రతినిధిగా హాజరయ్యారు. మొదటగా కాంగ్రెస్ పార్టీలో సభ్యుడుగా కొనసాగిన కొల్లా వెంకయ్య క్రమంగా 1936 లో గుంటూరులోని ఎ.సి కళాశాలలో చదువుతు న్నప్పుడు ప్రముఖ కమ్యూనిస్టు నాయకులు మాకినేని బసవపున్నయ్య, పులుపుల వెంకట శివయ్య, ప్రసాదరావు మరియు పోలేపెద్ది నరసింహమూర్తి మొదలగు వారి ప్రభావంతో కమ్యూనిజం వైపు ఆకర్షింపబడి కమ్యూనిస్టు పార్టీ సభ్యత్వం తీసుకున్నారు. భారతదేశ శ్రామిక వర్గ విముక్తి పోరాటాలు కొల్లా వెంకయ్యని కమ్యూనిస్టుగా పరిణామం చెందేలా చేశాయి. 1937 లో కొత్తపట్నం లో జరిగిన రాజకీయ పాఠశాలలో ఆయన పాల్గొన్నారు. ఆ పాఠశాలలో చేరిన విద్యార్థులందరూ ఆ తదనాంతరం భారతదేశంలో గొప్ప కమ్యూనిస్టు నాయకులుగా తీర్చిదిద్దబడడం గమనార్హం.
కొల్లా వెంకయ్య 1938 లో ఇచ్ఛాపురం నుండి తడ వరకు జరిగిన రైతుల మహాయాత్రలో ముఖ్యమైన పాత్ర పోషించారు. 1941 లో ఆయన గుంటూరు జిల్లా రైతు సంఘం అధ్యక్షుడయ్యారు. పొగాకు కంపెనీలు రైతులను దోపిడికి పాల్పడుతున్న క్రమంలో ఆయన గుంటూరు మరియు కృష్ణా జిల్లాల్లో రైతులను సమీకరించి 1944 నుండి 1948 వరకు గుంటూరు జిల్లా పొగాకు ఉత్పత్తిదారుల సమాఖ్య అధ్యక్షుడిగా అనేక ఉద్యమాలను ముందుండి నడిపించారు. అలాగే ఆయన గుంటూరు జిల్లా పొగాకు ఉత్పత్తిదారుల సహకార మార్కెట్టు యార్డుకు ప్రథమ చైర్మన్ గాను ఎన్నికయ్యారు.
తెలంగాణ సాయుధ పోరాట సమయంలో కేంద్ర కమ్యూనిస్ట్ నాయకత్వం లోని మాదాల నారాయణస్వామి మరియు పెదవలి శ్రీరాములుతో పాటు సభ్యులుగా కొల్లా వెంకయ్య మైదాన ప్రాంత కార్యదర్శిగా నియమించ బడ్డారు. ఆయన నాయకత్వంలో 200 మందికి పైగా యువత భూస్వామి వ్యతిరేక పోరాటంలో ఉద్యమించారు. తెలంగాణ సాయుధ పోరాటంలో (1948 నుండి 1951 వరకు) తీవ్రమైన అణచివేత జరిగిన కాలంలో ఆయన ఒక పక్క ఉద్యమ కార్యకలాపాలను కొనసాగిస్తూనే మరోపక్క పూర్తి రహస్యంగా పనిచేశారు. కొల్లా వెంకయ్య 1952 లో పొన్నూరు అసెంబ్లీ నియోజకవర్గం నుండి శాసనసభ్యుడు గాను ఎన్నికయ్యారు. 1953 లో ఆయన కేరళలోని మధురైలో జరిగిన భారత కమ్యూనిస్ట్ పార్టీ మూడవ కాంగ్రెస్లో ఆయన కేంద్ర నియంత్రణ కమిషన్ సభ్యుడిగా ఎన్నికయ్యారు.
రేవేంద్రపాడులో 1955 లో జరిగిన ఆంధ్ర రాష్ట్ర కమ్యూనిస్ట్ పార్టీ సమావేశంలో భూస్వాముల కుల ఆధిపత్యాన్ని విశ్లేషించే పత్రాన్ని కొల్లా వెంకయ్య సమర్పించారు. 'భూస్వాములు స్వతహాగా కులవాదులు. వారు గ్రామ ఆధిపత్యం కోసం వెనుకబడిన కులాల బలహీనతను ఉపయోగించుకుంటారు. భారతదేశంలో కులం భూస్వామ్యానికి పునాది రాయి. కులాన్ని విస్మరించడం ఒక తప్పు. కుల పోరాటాలను విభజనగా తిరస్కరించడం తీవ్రమైన తప్పు. భారతదేశంలో ఫ్యూడలిజం కులంతో లోతుగా చిక్కుకుంది. కులాన్ని విశ్లేషించకుండా ధనిక రైతులు, బూర్జువా మేధావులు లేదా రాజకీయ నాయకులు ఏ వైపు నిలబడతారో మనం అర్థం చేసుకోలేము. అగ్రవర్ణ భూస్వాములు కుల ఐక్యతను ఆధిపత్యం కోసం ఉపయోగిస్తుండగా బలహీన కులాలు మనుగడ కోసం ఉపయోగిస్తున్నారు' అని ఆయన విశ్లేషించారు. కులాన్ని శ్రమ విభజన యొక్క ప్రత్యేక రూపంగా కొల్లా వెంకయ్య విశ్లేషించడం గమనార్హం. 'సామాజిక మరియు కుల నిర్మాణాలు కూడా చరిత్రను రూపొందిస్తాయి. అందువల్ల సామాజిక మరియు ఆర్థిక పోరాటాలు పోటీలో కాకుండా సమన్వయంతో ముందుకు సాగాలి' అని కొల్లా వెంకయ్య పేర్కొనడాన్ని ప్రత్యేకంగా గమనించవచ్చు.
పాల్ఘాట్ 1956 లో జరిగిన నాల్గవ కాంగ్రెస్లో మరోసారి కేంద్ర నియంత్రణ కమిషన్ సభ్యుడిగా ఎన్నికైన కొల్లా వెంకయ్య 1957 లో స్థానిక సంస్థల నుండి శాసన మండలి సభ్యుడు గాను, 1962 లో తెనాలి పార్లమెంటు సభ్యుడు గాను లోక్ సభకు ఎన్నికయ్యారు. ఆ 1962 లోనే ఆయన భారత చైనా సరిహద్దు సంఘర్షణల సందర్భంగా ఆయన జైలులో నిర్బంధించ బడ్డారు. కమ్యూనిస్ట్ పార్టీ చీలిపోయిన తరువాత కొల్లా వెంకయ్య సి.పి. ఐ నుండి సి.పి.ఐ ( ఎం ) కి, ఆ తరువాత తరిమెల నాగిరెడ్డి, డి.వి రావు, చంద్ర పుల్లా రెడ్డిలతో కలిసి మార్క్సిస్ట్ – లెనినిస్ట్ ఉద్యమం వైపు మళ్లారు. 'విశాఖ ఉక్కు – ఆంధ్రుల హక్కు' అనే డిమాండ్ కొల్లా వెంకయ్య తన పార్లమెంటు సభ్యత్వానికి 1967 లో రాజీనామా చేసిన మొదటి ఎంపీగా చరిత్రలో నిలిచిపోయారు. ఆ రకంగా ఆయన 'పదవుల కన్నా ప్రజా పోరాటాలు అంతిమంగా ప్రజాప్రయోజనాలు ముఖ్యం' అని నినదించి ఎందరికో ఆదర్శంగా నిలిచారు. శ్రీకాకుళ రైతాంగ గిరిజన పోరాటానికి మద్దతుగా నిలిచినందుకు పార్వతీపురం కుట్ర కేసును 1968 లో కొల్లా వెంకయ్యపై బనాయించారు. ఆ కేసులో ఆయనకు విశాఖపట్నం సెషన్స్ కోర్టు యావజ్జీవ కారాగార శిక్ష విధించినను ఆ తరువాత ఆ కేసు హైకోర్టులో కొట్టివేయబడడం గమనార్హం.
బ్రిటిష్ సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటంలోనూ, 1962 ఇండియా చైనా సరిహద్దు ఘర్షణ సందర్భంలోనూ, 1975 అత్యవసర పరిస్థితి కాలంలోనూ మరియు పార్వతీపురం కుట్ర కేసులోనూ కొల్లా వెంకయ్య 10సంవత్సరాల పైగా జైలు జీవితాన్ని గడిపారు. ఆయన భూసంస్కరణల చట్టం అమలు కోసం ఉద్యమించారు. 1991 లో భూసంస్కరణల అమలుకు అనుకూలంగా సుప్రీంకోర్టు తీర్పును సాధించి అనేక గ్రామాలలో మిగులు భూమి పేదలకు పంచబడడంలో ఆయన విశేష కృషి ఉంది.
కొల్లా వెంకయ్య మార్క్సిజం– లెనినిజం మావో ఆలోచనలను విస్తృతంగా అధ్యయనం చేశారు. అలాగే అనేక కులాలు, జాతులు, భాషలు, దేశంలోని వివిధ ప్రాంతాల మధ్య అసమానతలను ఆయన అధ్యయనం చేసి నిర్దిష్ట రచనలు చేశారు. కొల్లా వెంకయ్య తుది శ్వాస దాకా ప్రజలకోసమే పరితపించి అంకితభావంతో ఉద్యమించారు. ఆయన అతి సామాన్య మరియు నిరాడంబర జీవితాన్ని గడిపారు. కొల్లా వెంకయ్య స్వాతంత్ర్య సమరయోధుల పెన్షన్ ని నిరాకరించారు. అలాగే ఆయన తనకు గల 4.5 ఎకరాల భూమిలో వాటా, దానిని అమ్మడం ద్వారా వచ్చిన ఆదాయం మరియు తన పార్లమెంటు సభ్యుడుగా పొందే పెన్షన్ను పార్టీకి విరాళంగా ఇచ్చారు. అతి నిరాడంబర జీవితాన్ని గడిపిన కొల్లా వెంకయ్య ఎందరికో మార్గదర్శిగా నిలిచి 1998 సెప్టెంబర్ 17 నాడు మరణించారు. నేడు ఆయన లేని లోటు చాలా స్పష్టంగా కనిపిస్తూనే ఉంది. అంతిమంగా ఆయన జీవితం నుండి భావితరాలు ముఖ్యంగా కమ్యూనిస్ట్ సమాజ స్వాప్నికులు నేర్చుకొని ఆచరించాల్సిన అంశాలు ఎన్నో ఉన్నాయి.

**(సెప్టెంబర్ 17 కొల్లా వెంకయ్య 27వ వర్ధంతి)**



**జె.జె.సి.పి.బాబూరావు**
రీసెర్చ్ స్కాలర్
సెల్: 94933 19690

## ఎడారి సింహం

ఒమర్ ముఖ్తార్ – ఒక సాధారణ ఉపాధ్యాయుడు, మాతృభూమి విముక్తి కోసం ఆయుధం చేపట్టిన యోధుడు. ఎడారి ఇసుక రేణువులకు గెరిల్లా యుద్ధతంత్రాలను నేర్పి, శిక్షణ ఇచ్చిన సాహసి. వృద్ధాప్యాన్ని గెలిచి, శత్రువుల గుండెల్లో మరణ భయాన్ని రగిల్చిన వీరుడు. తలవంచని తనాన్ని తరువాతి తరాలకు స్ఫూర్తిగా ఇచ్చి, ఉరితాడును సగర్వంగా ముద్దాడిన మహనీయుడు.
ఒమర్ ముఖ్తార్ లిబియా దేశానికి చెందిన ప్రసిద్ధ తిరుగుబాటు వీరుడు. 1912 నుండి సుమారు 20 సంవత్సరాల పాటు ఇటలీ వలసవాదానికి వ్యతిరేకంగా పోరాడాడు. 1858లో పాత ఒట్టోమాన్ సామ్రాజ్యంలోని ట్రిపోలిటానియా ప్రాంతంలోని సైరెనైకా సమీపంలోని జాన్‌జౌర్ గ్రామంలో జన్మించాడు. అనాథగా మిగిలిన ఒమర్‌ను షరీఫ్–ఇ–ఘురియానీ (సైరెనైకాలోని ప్రసిద్ధ హుస్సేన్ ఘురియానీ బంధువు) సంరక్షణలోకి తీసుకున్నాడు. ఒమర్ తొలి విద్య స్థానిక మసీదులో సాగగా, ఆ తర్వాత జఘ్‌బుబ్‌లోని సెనుస్సీ విశ్వవిద్యాలయంలో 8 సంవత్సరాలు చదివాడు. ఈ విశ్వవిద్యాలయం సెనుస్సీ ఉద్యమానికి కేంద్రస్థానం. 1899లో సెనుస్సీలతో కలిసి, చాద్‌లో ఫ్రెంచ్ వలసవాదులకు వ్యతిరేకంగా జరుగుతున్న తిరుగుబాటులో రబీహ్–అజ్–జుబాయిర్‌కు సహాయకుడిగా పాల్గొన్నాడు.
1911లో ఇటలీ–టర్కీ యుద్ధ సమయంలో, అడ్మిరల్ లూగీ ఫారవెల్లీ నేతృత్వంలోని ఇటలీ నౌకా దళం లిబియా తీరానికి చేరుకుంది. అప్పటికి లిబియా ఒట్టోమాన్ సామ్రాజ్యంలో భాగంగా ఉండేది. టర్కీ బలగాలు మరియు వారికి తోడైన లిబియా దళాలు లొంగిపోవాలని ఫారవెల్లీ ఆదేశించాడు, లేనియెడల లిబియా నగరాలపై తీవ్ర విధ్వంసం సృష్టిస్తామని హెచ్చరించాడు. అయినప్పటికీ, టర్కీ మరియు లిబియా బలగాలు లొంగలేదు. మూడు రోజుల దాడుల అనంతరం, ఫారవెల్లీ ట్రిపోలిటానియాను "ఇటలీకి కట్టుబడినట్లు" ప్రకటించాడు. ఇదే తూర్పు లిబియాలో ఒమర్ ముఖ్తార్ నేతృత్వంలో 22 సంవత్సరాల పాటు సాగిన తిరుగుబాటుకు నాంది.
వృత్తిరీత్యా ఉపాధ్యాయుడైన ఒమర్ ముఖ్తార్, ఎడారి యుద్ధతంత్రాల్లో అసాధారణ ప్రావీణ్యం కలిగినవాడు. స్థానిక భౌగోళిక జ్ఞానాన్ని ఆసరాగా చేసుకొని, ఇటలీ బలగాలపై గెరిల్లా దాడులు నిర్వహించాడు. 1931 సెప్టెంబరు 11న స్లోంటా యుద్ధంలో గాయపడి ఇటలీ సైన్యానికి చిక్కాడు. మూడు రోజుల విచారణ తర్వాత, అతడికి "బహిరంగ ఉరి" శిక్ష విధించబడింది. 1931 సెప్టెంబరు 16న, 73 సంవత్సరాల వయసులో, తన అనుచరుల సమక్షంలో ఒమర్ ముఖ్తార్ ఉరితీయబడ్డాడు.
లిబియా దేశపు 10 దినార్ల నోటుపై ఒమర్ ముఖ్తార్ చిత్రం ముద్రితమై ఉంది. "లయన్ ఆఫ్ ది డెసర్ట్" (ఎడారి సింహం) పేరుతో వచ్చిన చలనచిత్రంలో అతడి చివరి రోజులను చిత్రీకరించారు. 2009లో లిబియా అధ్యక్షుడు మొమర్ గడాఫీ రోమ్‌లో పర్యటించినప్పుడు, ఒమర్ ముఖ్తార్ పట్టుబడిన సమయంలోని ఫోటోను తన ఛాతీపై ధరించాడు. ఆ పర్యటనలో ఒమర్ ముఖ్తార్ పెద్ద కుమారుడు కూడా గడాఫీతో పాటు ఉన్నాడు.

*ఒమర్ ముఖ్తార్‌ను ఉరితీసిన చారిత్రక దినం*

## ఔను నేనూ అతడూ

వారసత్వపు మిత్రులం.
అంతకు మించి
అతి దగ్గరి శత్రువులం!!
ఎప్పుడూ మా మధ్య గెలుపోటముల
పోరాటమే!!
నాకు గెలుపు లక్ష్యమే ఉండదు
ఓడి పోవడానికి ఇష్టం పడక
గుడ్డిగా గుండెల బిగువుతో
పోరాడుతూ.....
అనూహ్యంగా
చివరి క్షణంలో గెలుస్తూ!!
అన్ని లీగ్ లూ.. క్వార్టర్ సెమీ
ఫైనల్సూ దాటుతూ...!!
ఇప్పుడు ఫైనల్స్ కాబోలు..
శక్తి సామర్థ్యాలన్నీ
గత పోటీల్లోనే ఉడిగి
చివరి పోటీలో
తలపడ్డమంటేనే
ఏదో అంతర్గత దిగులు!!
నా కోచ్ ధన్వంతరి
అధునికంగా అందించే
మందూ మాత్రల చిట్కాలే
ఇప్పుడు ఆటలో పోటీకి
సంసిద్ధం చేస్తూ...
వాడు..
నా ప్రత్యర్థిగాడు
నా గుట్టూ మట్టూ తెలిసి
మిత్రుని ముసుగేసిన శత్రువుగాడు.
ఓటమిని జీర్ణించుకో లేక
పాములా బుసకొడుతూ..
దానికి తోడు పిచ్‌లో
వాతావరణం
వానికే అనుకూలం!
అంతకు మించి వాడు నాకన్నా
ఏడెనిమిదేళ్ల చిన్నవాడు
పగ తీర్చుకోవాలని పట్టుదలతో
బలిసి ఉన్న మొండిగాడు!!
ఇక మీన మేషాలతో పని లేదు
చివరి పోరాటానికి సంసిద్ధం!!
గెలుపు అందుకోక పోయినా
సాధ్యమైనంత కాలం
డిఫెన్సు ఆడాలన్నదే
ప్రస్తుత కఠోర నిర్ణయం!!
ఆట అన్నాక గెలుపు
ఓటముల
సమాహారమే కదా!!
ఎలా తెల్లారుతుందో
అంతు తేలే వరకూ
ఆడి తీరాల్సిందే కదా!?

**సడ్లపల్లె చిదంబరరెడ్డి**

## "రైతే రాజట"


నీ నోటిన దేశం
అప్పుల మట్టి కొట్టిన
ఆ మట్టి పొరనుండి మెతుకుగా మారి
దేశ తనువుకు ప్రాణ భిక్షమెట్టిన త్యాగం నీది.
నీ శ్రమ కిలో "రూపాయేనని"
అంగళ్లలో గుండెలపై గుద్ది పంపినా
మళ్ళీ మన్నును
ముద్దాడి దున్ని
ఎద విరుచుకుని
"అన్నదాతగా"
జాతిని నిలిపిన ధైర్యం నీది
నువ్వే రాజనే మాటల కోటపై మరో
యుగమన్నా నిను కూర్చుండబెట్టి
పట్టాభిషేకాన్ని పొడిగించేసే
పన్నాగమేసిన ప్రజాస్వామ్యమిది
ఆత్మ గౌరవమనే
నీ పిడికెడి పొట్టకు
పలు తరాలుగా
పస్తులు పెట్టి
దళారీ నక్కల
"దోపిడీ పంటలు"
ఏపుగా పండే
రైతు సుభిక్ష
రాజ్యమిది.



**నేపా. సంతోష్ అచ్యుత్ కుమార్,**
అసిస్టెంట్ ప్రొఫెసర్, కాళోజి ప్రతిభ పురస్కార గ్రహీత,విజయవాడ,8639442397.

# భారత్‌లో నిరుద్యోగ విజృంభణ

## యువత భవిష్యత్తు ప్రశ్నార్థకం



భారతదేశం ప్రపంచంలోనే అతి వేగవంతమైన ఆర్థిక వృద్ధి సాధించిన దేశాల్లో ఒకటిగా మారినప్పటికీ, దాని మూలాల్లో దాగి ఉన్న నిరుద్యోగ సమస్య ఒక మునిగిపోని ఐస్‌బర్గ్‌లా ఉంది. ప్రధాని మోదీ 2014లో అధికారంలోకి వచ్చినప్పటి నుండి "ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు" అనే వాగ్దానం చేశారు. కానీ, 2025 సెప్టెంబర్ నాటికి, ఈ వాగ్దానం ఒక కలగా మారింది. ప్రభుత్వ ప్రారంభ పరిస్థితి సమీక్ష (పీఎల్ఎఫ్ఎస్) ప్రకారం, ఆగస్టు 2025లో దేశవ్యాప్త నిరుద్యోగ రేటు 5.1 శాతానికి పడిపోయినప్పటికీ, ఇది ఒక తాత్కాలిక ఉపశమనం మాత్రమే. సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ (సీఎమ్ఐఈ) డేటా ప్రకారం, జూలై 2025లో ఇది 6.8 శాతంగా ఉంది. ముఖ్యంగా 20–24 సంవత్సరాల వయస్సు గల యువతలో 35.9 శాతం వరకు చేరింది.
ఈ గణాంకాలు ఒక్కోసారి ఆశాకిరణాల్లా కనిపించినా, ఆధారాలు ఆందోళనకరంగా ఉన్నాయి. యువతలో 83 శాతం మంది నిరుద్యోగులు ఉండటం, మహిళల శ్రామిక శక్తి (ఎల్ఎఫ్‌పీఆర్) ప్రకారం 32 శాతానికి పెరిగినప్పటికీ, ఇది 2016లో 46 శాతం నుండి గణనీయంగా తగ్గిన స్థితిగా స్పష్టంగా కనపడుతుంది. ఈ విషయం భారత ఆర్థిక వ్యవస్థలోని లోతైన అసమతుల్యతను బహిర్గతం చేస్తుంది. జీడీపీ 7.4 శాతం వృద్ధి చెందుతున్నప్పుడు, ఉద్యోగాలు ఎందుకు సృష్టించబడటం లేదు? ఈ సమస్యలో మొదటి భాగం యువత నిరుద్యోగం. 15–29 సంవత్సరాల మధ్య పట్టణ యువతలో జూలై 2025లో 19 శాతం నిరుద్యోగులుగా ఉన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో 13.8 శాతం. అజీమ్ ప్రేమ్జీ యూనివర్సిటీ యొక్క 'స్టేట్ ఆఫ్ వర్కింగ్ ఇండియా 2023' రిపోర్టు ప్రకారం, డిగ్రీ ఉన్న వారిలో 42 శాతం మంది 25 ఏళ్ల లోపు నిరుద్యోగులు. ఇది 2024 ఐఎల్ఓ–ఐఎచ్‌డి 'ఇండియా ఎంప్లాయ్‌మెంట్ రిపోర్టు'లో కూడా పునరావృతమైంది. విద్యార్థులు మధ్య తక్కువ నైపుణ్యాల కారణంగా ఉద్యోగాలు పొందలేక పోతున్నారు.
ఈ యువత దేశ జనాభాలో 54 శాతాన్ని (2050 నాటికి) కలిగి ఉంటారు. కానీ వారి శక్తి ప్రతిభ ప్రతిఘటనగా మారుతోంది. పార్లమెంట్‌లో చొరబడిన మనోరంజన్, సాగర్ లాంటి యువకులు ఈ ఆక్రోశానికి చిహ్నాలు. వారి చర్యలు తప్పుగా ఉండవచ్చు. కానీ ఇది పాలకులకు ఒక హెచ్చరిక. ఓటు రాజకీయాలు యువత ఆవేదనను అణచివేయలేవు. మరో ముఖ్య అంశం మహిళల ఉపాధి. 2025 ఆగస్టులో మహిళల ఎల్ఎఫ్‌పీఆర్ 32 శాతానికి పెరిగింది, గ్రామీణ ప్రాంతాల్లో 35.4 శాతం వరకు. కానీ, ఇది కోవిడ్ ముందు 50 శాతం స్వయం ఉపాధి నుండి తగ్గి, తక్కువ ఆదాయాలతో (15 శాతం తగ్గుదల) జీవిస్తున్న స్థితి. ఐఎల్ఓ డేటా ప్రకారం, మహిళల నిరుద్యోగ రేటు 4.4 శాతం (2024), కానీ వాస్తవంలో వారు అసంఘటిత రంగాల్లో బానిసత్వంలా పని చేస్తున్నారు. వీరు స్థిరమైన వేతనాలు, ఆరోగ్య సౌకర్యాలు లేకుండా ఉన్నారు. ఈ తగ్గుదలకు కారణం కుల, లింగ వివక్ష కూడా ఓ కారణం. 2021–22లో స్త్రీలకు సగటు వేతనం రూ.13,666, పురుషులకు రూ.17,910. ఎస్సీ/ఎస్టీలకు మరింత తక్కువ, ముస్లింలకు రూ.13,550 మాత్రమే.
ఇలాంటి అసమానతలు సామాజిక ఉద్రిక్తిని పెంచుతున్నాయి, ముఖ్యంగా రోజువారీ కూలీల్లో ఆత్మహత్యలు 2014లో 15,735 నుండి 2021లో 42,004కి పెరిగాయి. ఈ ట్రెండ్ 2025లోనూ కొనసాగుతోంది. నిరుద్యోగ పెరుగుదలకు మూల కారణాలు మూడు: వ్యవసాయ సంక్షోభం, పెట్టుబడిదారీ అసమతుల్యత, పాలనా విధానాలు. మొదట, వ్యవసాయం రంగాన్ని పరిశీలిస్తే దేశ శ్రామికులు 45 శాతం ఆధారపడిన ఈ రంగం 2025 మేలో కోతలు పడ్డాయి. పంటల తర్వాత ఉద్యోగాలు 5.6 శాతం నిరుద్యోగానికి కారణమయ్యాయి. అమెరికా అధ్యక్షుని టారిఫ్‌లు, వాతావరణ మార్పులు, యంత్రీకరణ వల్ల 1983లో 61 శాతం నుండి 2025లో 37 శాతానికి పురుషుల ఉపాధి తగ్గింది. మహిళలు 75.5 శాతం నుండి 59 శాతానికి. బడ్జెట్‌లో వ్యవసాయానికి 4 శాతం మాత్రమే కేటాయింపులు జరిగాయి . రైతుల పాలిట మూడు నల్ల చట్టాలను బీజేపీ ప్రభుత్వం తీసుకొచ్చింది. లక్షలాది రైతుల ఉద్యమాన్ని ప్రేరేపించాయి. ఒక సంవత్సరం పై చిలుకు వారు కేంద్ర ప్రభుత్వం పై నిరసన దీక్షలు చేశారు. ఇది 45 కోట్ల వలస కార్మికులను పట్టణాల వైపుకు నెట్టివేసింది. కానీ అక్కడ కూడా అవకాశాలు తక్కువ. రెండవది, పెట్టుబడిదారీ వ్యవస్థ. సంపద అసమానత పెరిగేకొద్దీ, కొనుగోలు శక్తి తగ్గుతోంది, యంత్రాలు పెరుగుతున్నాయి. 12 మిలియన్ ఉద్యోగాలు సృష్టించాల్సిన అవసరం ఉన్నప్పటికీ, మాన్యుఫాక్చరింగ్ స్థిరపడలేదు, సేవలు పరిమితంగా ఉన్నాయి.
వేతనాలు స్థిరంగా, రెగ్యులర్ కార్మికులకు 2017–22 మధ్య రూ.19,450 నుండి రూ.19,456 కు మాత్రమే స్వల్పంగా పెరిగింది. రాష్ట్రాల మధ్య వ్యత్యాసం అధికంగా ఉంది. కేరళలో రూ.22,287, ఉత్తరప్రదేశ్‌లో రూ.16,110. ఇది ద్రవ్యోల్బణంతో పోలిస్తే ఇది ఒక విషాదం. ముఖ్యంగా వీరిని అసంఘటిత రంగాల్లో 'ఆధునిక బానిసలు'గా మారిన కార్మికులుగా చెప్పుకోవాలి.
మూడవది, పాలనా విధానాలు. బీజేపీ ప్రభుత్వం మతతత్వ అజెండాలు (ఆర్టికల్ 370 రద్దు, రామాలయం) ప్రాధాన్యత ఇచ్చి, కార్పొరేట్‌లకు రూ.లక్షల కోట్ల రాయితీలు ఇచ్చింది. 2019–20లో రాజకీయ విరాళాల్లో 75 శాతానికి పైగా బీజేపీకి వచ్చాయి. ఇది యువత దృష్టిని మళ్లించడానికి ఉపయోగపడుతోంది. కానీ నైపుణ్యాల అభివృద్ధి (ఇండియా స్కిల్స్ రిపోర్టు 2025 ప్రకారం, 25 శాతం ఉద్యోగాలు మార్పు చెందుతాయి) లేకుండా పరిష్కారం లేదు. సంఘటిత రంగాల్లో కూడా ఉద్యోగాలు తగ్గి, నిర్మాణం, అసంఘటిత రంగాల్లోనూ జరుగుతున్నాయి. ఇక్కడ భద్రత లేదు.
ఈ సమస్యలు ఒక గొలుసుకట్టు పరిణామాలు గా ఉంటాయి. వ్యవసాయ సంక్షోభం వలసలను పెంచుతుంది. పెట్టుబడిదారీ అసమతుల్యత వేతనాలు తగ్గిస్తుంది. పాలనా ప్రాధాన్యతలు సామాజిక విభజనను పెంచుతున్నాయి. 2050 నాటికి 54 శాతం యువత ఉండబోతున్న దేశం, వారికి ఉద్యోగ , ఉపాధి కల్పించలేకపోతే, ఆర్థిక వృద్ధి ఒక భ్రమ మాత్రమే. పరిష్కారాలు ఏమిటంటే నైపుణ్యాల శిక్షణ (ఫ్యూచర్ ఆఫ్ జాబ్స్ రిపోర్టు ప్రకారం, 63 శాతం మందికి శిక్షణ అవసరం ఉంటుంది.), వ్యవసాయ సబ్సిడీలు పెంచడం, కార్పొరేట్ బాధ్యతలు విధించడం.
ప్రభుత్వం ఆధునిక పార్లమెంట్, విగ్రహాలు పెట్టినట్టు, యువతకు కెవలం వాగ్దానాలు కాకుండా, నిజమైన అవకాశాలు ఇవ్వాలి. లేకపోతే, ఈ ఆక్రోశం ఒక దేశీయ తిరుగుబాటుగా మారవచ్చు. ప్రస్తుతం మన చుట్టూ ఉన్న ప్రపంచంలో అలాంటి తిరుగు బాట్లే జరుగుతున్నాయి. ముఖ్యంగా చదువుకున్న యువతకు, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు ప్రభుత్వం కల్పించాలి. ఈ విషయంలో నిర్లక్ష్యం, అలసత్వం ఎవరికీ మంచిది కాదు. దేశంలో ఏ మారుమూల కూడా అశాంతి, అసంతృప్తి ఉండాల్సిన విషయం కాదు.



**డాక్టర్ కోలాహలం రామ్ కిశోర్**
9849328496.

# వికారాబాద్ పోలీసుల పని తీరు భేష్

- డీఐజీ చార్మినార్ జోన్ తాప్సిర్ ఇక్బాల్



**వికారాబాద్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 16 (జనం సాక్షి) :** జిల్లాలో ఎక్కడైనా గంజాయి ఉన్నట్లు అనుమానం వస్తే వెంటనే “స్పెషల్ సర్చ్” లు ఏర్పాటు చేయడం జరుగుతుంది - డిఐజి, ఛార్మినార్ జోన్- VI , తాప్సీర్ ఇక్బాల్ అన్నారు.వార్షిక తనిఖీలలో భాగంగా, గౌరవ డిఐజి, ఛార్మినార్ జోన్ , తఫ్సీర్ ఇక్బాల్, ఈరోజు జిల్లాలోని చెంగోముల్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన స్టేషన్ భవనం, పరిసరాలను పూర్తిగా పరిశీలించి, రికార్డులు, కేసుల వివరాలు, మరియు వివిధ రిజిస్టర్లను క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో పోలీస్ అధికారులు చాలా బాగా పని చేస్తున్నారని ప్రశంసించారు. చెంగోముల్ పోలీస్ స్టేషన్‌లో పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరగా పరిష్కరించాలని, కేసులలో కన్విక్షన్ రేటును పెంచాలని ఆదేశించారు. పోలీస్ అధికారులు ప్రజలలో రోడ్డు ప్రమాదాలు, ఆత్మహత్యల నివారణపై అవగాహన పెంచాలని సూచించారు. గ్రామాలలో విలేజ్ పోలీస్ అధికారులను నియమించి, ప్రజలతో మమేకమై సైబర్ క్రైమ్ మరియు గంజాయి వంటి మాదక ద్రవ్యాల నియంత్రణపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా పెట్టుకోవాలని చెప్పారు. గంజాయి రహిత జిల్లాగా మార్చడానికి ప్రజలు సహకరించాలని కోరారు. ఎక్కడైనా గంజాయి ఉన్నట్లు అనుమానం వస్తే, వెంటనే స్పెషల్ సెర్చ్ ఆపరేషన్లు మరియు నార్కోటిక్స్ డాగ్స్‌తో తనిఖీలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.అనంతరం డిఐజి పోలీస్ స్టేషన్ సిబ్బందితో మాట్లాడుతూ, ప్రజలతో మర్యాదగా మరియు స్నేహపూర్వకంగా వ్యవహరించి, వారి సమస్యలను త్వరగా పరిష్కరించాలని సూచించారు. ప్రతి ఫిర్యాదును సకాలంలో స్వీకరించి, బాధితులకు న్యాయం జరిగేలా చూడాలన్నారు. యువత భవిష్యత్తును నాశనం చేసే గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల నియంత్రణకు కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి ఒక్కరూ తమకు కేటాయించిన గ్రామాలలో ప్రజలతో మమేకమై, శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా చూడాలని, రౌడీలు, అనుమానితులపై ప్రత్యేక నిఘా పెట్టాలని ఆదేశించారు. సిబ్బందికి ఏవైనా ఇబ్బందులు ఉంటే నేరుగా అధికారులను సంప్రదించవచ్చని, ఉన్నతాధికారులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి అదనపు ఎస్పీ బి. రాములు నాయక్, పరిగి డిఎస్‌పి ఎన్. శ్రీనివాస్, పరిగి సిఐ శ్రీనివాస్ రెడ్డి, చెంగోముల్ ఎస్ఐ భరత్ కుమార్ రెడ్డి మరియు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# భవిష్యత్ కృత్రిమ మేధస్సు నేటి సమాజానికి అవసరం

- కొన్ సెట్ అర్జెంటీనా ప్రొఫెసర్ అనబెళ్ళ పేర్రాల్..
- కేఎల్ యూనివర్శిటీలో అంతర్జాతీయ సదస్సు..



**మొయినాబాద్, సెప్టెంబర్ 16 (జనం సాక్షి) :** భవిష్యత్ కృత్రిమ మేధస్సు నేటి సమాజంలో ఎంతో అవసరమని పరిశోధకులు కోనీ సెట్ అర్జెంటీనా ప్రొఫెసర్ అనబెల్ల ఫెర్రల్ పేర్కొన్నారు.. మంగళవారము మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని అజిత్ నగర్ సమీపంలో గల కెహెచ్ యూనివర్సిటీలో రెండు రోజులపాటు నిర్వహించే ఐఈఈ అంతర్జాతీయ సదస్సు నెక్స్ట్ జెన్ టెక్నాలజీస్ ఆఫ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ జియో సైన్స్ రిమోట్ సెన్సింగ్ ఎర్త్ సైన్స్ 20 25 కి సంబంధించిన ప్రపంచస్థాయి లో ఈ సదస్సును పలువురు వక్తలు శాస్త్రవేత్తల ద్వారా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ రామకృష్ణ ఆధ్వర్యంలో అధ్యక్షతన జ నిర్వహించారు. ఈ కార్యక్రమం కేఎల్ డిం టు బి యూనివర్సిటీ వైస్ ప్రెసిడెంట్ కోనేరు లక్ష్మయ్య ఆవిష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వివిధ దేశాల ప్రముఖులు వక్తలు ప్రొఫెసర్ లు అనాబెళ్ళ ఎర్రాళ్ ప్రొఫెసర్ నర్మ అలియాస్ మలేషియా డాక్టర్ నిలేష్ దేశ్ భాయ్ ఇస్రో శ్రీ బుహారి మహంత్ పాల్గొన్నారు ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి జాతీయస్థాయి సదస్సును ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూ సమీకరణ పర్యావరణ పర్యవేక్షణ వాతావరణ మార్పు పరిష్కారాలు కోసం ఈ సరస్సు ఎంతో ఉపయోగపడుతుందన్నారు స్థిర వనరుల నిర్వహణ వంటి అంశాలపై దృష్టి సాధించాలని సూచించారు భూవిజ్ఞానంలో రూపుదిద్దుకుంటున్న ఆధునిక సాంకేతికలపై విలువైన అనుభవాలను పెంచుకోవాలని సూచించారు ఈ సదస్సులో వాతావరణ నమూనాలు ఖచ్చితమైన వ్యవసాయం విపత్తు నివారణ నగర ప్రణాళిక ఉపగ్రహ ఆధారిత భూ పరిశీలన వంటి రంగాలలో కృత్తిమ మీద మిషన్ లార్ని వినియోగంపై సాంకేతిక సమావేశాలు తెలుసుకోవాలని పేర్కొన్నారు అదే కాకుండా వర్క్ షాపులు ప్యానెల్ చర్చలు జరుపుకోవాలని సూచించారు కృత్రిమ మేధస్సు వినియోగంలో నైతిక స్థిరత్వంపై ప్రత్యేక దృష్టి పెట్టుకోవాలని అన్నారు కేఎల్ యూనివర్సిటీ సదస్సును నిర్వహించడం అభినందించారు ప్రిన్సిపాల్ రామకృష్ణ మాట్లాడుతూ అధ్యాపకులు విద్యార్థుల కృషితో సమన్వయంతోనే ఈ సదస్సులు నిర్వహిస్తున్నామని అన్నారు పేపర్ ప్రజెంటేషన్ లో 350 వచ్చాయని సూచించారు వివిధ దేశాల నుంచి ప్రముఖులు అధ్యాపకులు పాల్గొనడం ఎంతో గర్వకారణం అన్నారు ఈ కార్యక్రమంలో కన్వీనర్ మౌసికి అజయ్ చౌరాసియా తదితరులు పాల్గొన్నారు.


# కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్‌లతో ఆర్థిక భరోసా



**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 16 (జనంసాక్షి) :** కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు పేదింటి ఆడపిల్ల తల్లిదండ్రులకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నాయని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ అన్నారు. మంగళవారం తహసీల్దార్ కార్యాలయం వద్ద రాజేంద్రనగర్ మండలంలోని 184షాదీముబారక్, 92 కల్యాణ లక్ష్మి, మొత్తం 276చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల సద్వినియోగం చేసుకోవాలని, మరింత పెద్దింటి ఆడపిల్లలకు తన వంతు సహాయంగా చెక్కులు అందజేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో తహసిల్దార్ బొమ్మ రాములు, డివిజన్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములలోని అక్రమ నిర్మాణాలను తొలగించాలి

- సిపిఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలబిందెల శ్రీనివాస్




**నిజాంపేట్, సెప్టెంబర్ 16 (జనం సాక్షి) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఇందిరమ్మ కాలనీ బ్లాక్ నెంబర్ 21,22 వెనక వున్న ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 233/15 లో వున్న స్థలం కబ్జా చేసి నిర్మించిన రెండు విల్లల అక్రమ నిర్మాణాల పై సిపిఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలబిందెల శ్రీనివాస్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర మహాత్మా జ్యోతిబా పూలే ప్రజా భవన్లోని ప్రజావానిలో పిర్యాదు చేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాచుపల్లి మండల పరిధిలోని ఇందిరమ్మ కాలనీ ఫేస్-3 బ్లాక్ నెంబర్ 21,22 వెనక వున్న ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 233/15 ను కబ్జా చేసి సర్వే నెంబర్ - 274లో పత్రాలతో అనుమతులు తీసుకున్నట్లు కలిగిన ధ్రువపత్రాలతో అక్రమ నిర్మాణలను చేపడుతున్నారుని అన్నారు. నిజాంపేట్ ప్రవేటు స్థలం పత్రాలు చూపెడుతూ ప్రభుత్వ స్థలలను కబ్జా చేయడం సర్వ సాధారణంగా మారిందని అన్నారు. ఇప్పటికే బాచుపల్లి తహసీల్దార్ ఫుల్ సింగ్ కి, రెవిన్యూ ఇన్స్పెక్టర్ భాను చందర్ కి మున్సిపల్ కమిషనర్ షబ్బీర్ అలీ కి టౌన్ ప్లానింగ్ సరిత కి అనేక సార్లు పిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. .అటి కబ్జా దారులకు స్థానిక అధికారులే సహకరిస్తున్నారని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు అని అన్నారు. కనుక వెంటనే పై కబ్జా, అక్రమ నిర్మాణాలు తొలిగించి వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున రెవిన్యూ, మున్సిపల్ కార్యాలయాల వద్ద నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని హేచ్చరించారు . ఈ కార్యక్రమంలో ఆశి.యాదయ్య, పీ.దాస్తగిరి, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను ప్రారంభించిన ముప్పి శ్రీనివాసరెడ్డి



**కాప్రా, సెప్టెంబర్ 16 (జనం సాక్షి) :** నాగారం మున్సిపల్ పరిధి గోధుమ కుంట హెవెన్ డౌన్ కాలనీ అసోసియేషన్ సభ్యులు మేరకు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా నాగారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పి శ్రీనివాస్ రెడ్డి హాజరై అభివృద్ధి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో నాగారం మున్సిపల్ మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో గోధుమకుంట ఎక్స్ ఎంపిటిసి కిరణ్ జ్యోతి ప్రవీణ్, గ్రామ శాఖ అధ్యక్షులు చీర కుమార్, మాజీ వార్డ్ మెంబర్ చీర శేఖర్ ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు బండారి రమేష్ యాదవ్ , జనరల్ సెక్రెటరీ వీరయ్య కాలనీ అసోసియేషన్ సభ్యులు, కాలనీవాసులు తదితరులు పాల్గొనడం.

# పాఠశాల స్థాయిలో నాయకత్వ వ్యవస్థ ఏర్పాటు చేయడం మంచి నిర్ణయం



**బొంరాస్‌పేట, సెప్టెంబరు 16 (జనం సాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పాఠశాల స్థాయి నుండి విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందించడానికి విద్యార్థులతో పాఠశాల స్థాయి నాయకత్వ వ్యవస్థను ఏర్పాటు చేయడం మంచి నిర్ణయమని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్ రాములు గౌడ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు అంజిల్ రెడ్డి అన్నారు.మంగళవారం ఏర్పుమళ్ళ ప్రాథమికోన్నత పాఠశాలలో వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకట్ రెడ్డి,మండల మహిళా సమైక్య అధ్యక్షురాలు కవిత,పంచాయతీ కార్యదర్శి రమేష్ రాథోడ్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# విద్యాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది

- ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి




**నాగర్‌కర్నూల్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 16 (జనంసాక్షి) :** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని నెల్లికొండ ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాలలో మంగళవారం ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి హాజరయ్యారు.కళాశాల ప్రాంగణానికి వచ్చిన ఎమ్మెల్యేకు విద్యార్థులు, అధ్యాపకులు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, సీనియర్ విద్యార్థులు కొత్తగా చేరిన విద్యార్థులను ఆత్మీయంగా స్వాగతించడం ఆనందకరమని తెలిపారు. విద్యార్థుల అభ్యున్నతి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల గురించి వివరించారు. తెలంగాణలో విద్యా అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు.కళాశాల అభివృద్ధికి, కొత్త భవన నిర్మాణానికి, ఆధునిక సదుపాయాల ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. విద్యార్థులు కష్టపడి చదివి తమ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. విద్యార్థులకు కావలసిన అన్ని రకాల సహకారాలకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.తరువాత విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటపాటలతో అతిథులను అలరించారు. ఈ వేడుకలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణరావు, కళాశాల ప్రిన్సిపల్ మదన్మోహన్, అధ్యాపకులు, మాజీ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# పీర్జాదిగూడలో పేదల ఇండ్లపై బుల్డోజర్

- కాంగ్రెస్ ప్రభుత్వంపై దుమ్మెత్తిపోసిన బాధితులు
- తమ ఇల్లు కూలిస్తే చస్తామంటూ పెట్రోల్ పోసుకున్న యువకుడు..
- అధికార పార్టీ నాయకులు 3 లక్షలు డిమాండ్ చేస్తున్నారని బాధితుల అరోపన..



**బోడుప్పల్, సెప్టెంబర్ 16 (జనంసాక్షి) :** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 6వ డివిజన్ సర్వే నెం 199 వీకర్ సెక్షన్ కాలనీ లో రెవెన్యూ సిబ్బంది అక్రమ నిర్మాణం పేరిట చేపట్టిన పేదల ఇండ్ల కూల్చివేతలు ఉద్రిక్తతకు దారితీసింది. గత 25 ఏండ్ల గా ఇక్కడే నివాసం ఉంటున్నామని మాకు ఈ చిన్నపాటి రేకుల ఇల్లే జీవనాధారం ఆటో నడిపించుకుంటూ, కూలి పని చేసుకుని కాలం వెళ్లదీస్తున్నాం. మా ఇంటిని కూల్చొద్దంటూ బాధితురాలు ఐశ్రత్ బేగం,మొహమ్మద్ గౌస్ ల కుమారుడు షానవాజ్ పెట్రోల్ పోసుకొని చస్తామంటూ హెచ్చరించారు. స్థానిక అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు పరమేశ్, కరీం లు మావద్ద రూ. 3లక్షలు డిమాండ్ చేశారని మాకు అంత స్తోమత లేదని కాళ్ళు పట్టుకున్న కనికరించలేదని బాధితులు ఆరోపించారు. డిమాండ్ చేసిన డబ్బులు ఇవ్వలేదన్న కారణంతో మాపై కుట్రపూరీతంగా తప్పుడు సమాచారం ఇచ్చి మేడిపల్లి మండల రెవిన్యూ అధికారులను ఉసిగొల్పి నిల్వ నీడ లేకుండా చేయడం దుర్మార్గంమని వాపోయారు. పేదవారిపైనే మీ ప్రతాపమా అంటూ తమకు న్యాయం చేయాలని సంబంధిత అధికారులను కోరుతున్నారు.

# ఎమ్మెల్యే పల్లా తీరుపై యూత్ కాంగ్రెస్ నాయకుల ఆగ్రహం

- కొమ్మూరిని విమర్శిస్తే ఊరుకునేది లేదు



**చేర్యాల, సెప్టెంబర్ 16 (జనంసాక్షి) :** జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి తీరుపై యూత్ కాంగ్రెస్ నాయకులు బగ్గుమన్నారు. చేర్యాల పట్టణ కేంద్రంలోని స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో యూత్ కాంగ్రెస్ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి అందే నాని బాబు హాజరై మాట్లాడుతూ.. కాంగ్రెస్ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను బిఆర్ఎస్ చేస్తున్న కార్యక్రమాలని చెప్పుకోవడం సిగ్గుచేటని విమర్శించారు. ఎమ్మెల్యే పల్లా తానే ఈ నియోజకవర్గంలో అభివృద్ధి చేసినట్టు తన చిత్రపటానికి,మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేయించుకోవడం చాలా దుర్మార్గపు చర్య అని అన్నారు. ప్రజా ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీ, కొమ్మూరి చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక తన అనుచరులతో ఎంఎల్ఏ పల్లా మాజీ ఎంఎల్ఏ, డిసిసి అధ్యక్షులు కొమ్మూరిపై విమర్శలు చేయించడం తన దిగజారుడుతనానికి నిదర్శనమని, ఇప్పటికైనా ఎంఎల్ఏ పల్లా తన బుద్ధి మార్చుకోకపోతే రానున్న కాలంలో ప్రజలు చీకొడతారు, గత పది సంవత్సరాల కాలంలో అధికారంలో ఉండి ప్రభుత్వ అధికారులతో వారికి ఇష్టం వచ్చిన పనులు చేయించుకొని,ప్రస్తుతం అధికారులు ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా ఉండి పనిచేస్తుంటే ఎంఎల్ఏ చెప్పినట్టు వినడం లేదని అధికారులపై అనేక నిందలు మోపి వారిని సస్పెండ్ చేయించడం, మానసికంగా ఇబ్బంది పెట్టడం జరుగుతుందని, ఎమ్మెల్యే ఇప్పటికైనా తన తీరు మార్చుకోకపోతే ప్రజా క్షేత్రంలో ఓటమి చవి చూడవలసి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షుడు భూమని బాలరాజు, ఆరుట్ల వినీత్, విక్రమ్ సొంటే,శ్రీనివాసరెడ్డి సురేందర్, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సరైన పత్రాలు లేని వాహనాలపై కేసులు నమోదు చేసిన ఆర్టిఐ అధికారులు

- 8 స్కూల్ బస్సులు 36 ప్రైవేట్ వాహనాలపై కేసులు నమోదు



**మానవపాడు, సెప్టెంబర్ 16 (జనం సాక్షి) :** జోగులాంబ గద్వాల జిల్లా వ్యాప్తంగా రవాణా శాఖ అధికారులు (ఆర్టీఏ) విస్తృత తనిఖీలు నిర్వహించి అనుమతులు, సరైన పత్రాలు లేని వాహనాలపై చర్యలు చేపట్టారు. ఈ తనిఖీల్లో మొత్తం 8 స్కూల్ బస్సులు, 36 ప్రైవేట్ వాహనాలపై కేసులు నమోదు చేశారు.రెండు బృందాలుగా ఏర్పడి తనిఖీలు జిల్లాలోని అలంపూర్ నియోజకవర్గ పరిధిలోని.. అలంపూర్ చౌరస్తాలో ప్రైవేట్ స్కూల్ బస్సులను తనిఖీ చేయడం జరిగింది. మరియు ప్రత్యేక బృందాలుగా అధికారులు తనిఖీలు చేపట్టారు. మొదటి బృందానికి మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ రాములు నేతృత్వం వహించగా, రెండవ బృందానికి అసిస్టెంట్ మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ సాయి శృతి ప్రాతినిధ్యం వహించారు. ఈ కార్యక్రమంలో మరో ఆరుగురు అసిస్టెంట్ మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్లు కూడా పాల్గొని వాహనాల పత్రాలు, అనుమతులు పరిశీలించారు. వాహనదారులకు హెచ్చరిక తనిఖీల అనంతరం అధికారులు మాట్లాడుతూ ప్రయాణాల సమయంలో వాహనదారులు సరైన పత్రాలు, అనుమతులు, ఇన్సూరెన్స్, ఫిట్నెస్ సర్టిఫికెట్, డ్రైవింగ్ లైసెన్స్ వంటి అవసరమైన అన్ని డాక్యుమెంట్లు తమతో కలిగి ఉండాలని సూచించారు. ఇవి లేని పక్షంలో వాహనదారులపై జరిమానాలు, కేసులు తప్పవని హెచ్చరించారు.భద్రత కోసం కట్టుదిట్టమైన చర్యలు ప్రత్యేకించి విద్యార్థులను తరలించే స్కూల్ బస్సుల విషయంలో నిర్లక్ష్యం అంగీకారముకాదని అధికారులు స్పష్టం చేశారు. పిల్లల ప్రాణాలకు ముప్పు కలిగే విధంగా నిర్లక్ష్యంగా నడుపుతున్న బస్సులపై కఠిన చర్యలు తీసుకుంటామని, భవిష్యత్తులో మరింత కఠినంగా తనిఖీలు జరుపుతామని హెచ్చరించారు.ఆర్టీఏ అధికారుల ఈ చర్యలతో వాహనదారులు జాగ్రత్తలు పాటించి, అన్ని రకాల పత్రాలను సమకూర్చుకోవాల్సిన అవసరం మరింతగా స్పష్టమైంది.

# అక్రమ నిర్మాణాలు చేస్తే చర్యలు




**శామీర్‌పేట్, సెప్టెంబర్ 16 (జనంసాక్షి) :** అనుమతులు లేకుండా నిర్మిస్తున్న షెడ్డును తుంకుంట మున్సిపల్ టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ శ్రీధర్ నోటీసు జారీ చేశారు. మంగళవారం తూంకుంట లోని సర్వే నం 334 లో నిర్మిస్తున్న అక్రమ షెడ్డు నిర్మాణాన్ని పాలు మార్లు నోటీసులు జారీ చేసి పనులు నిలుపుదల చేసిన కూడా అధికారుల ఆదేశాలు బేఖాతరు చేస్తూ అట్టి నిర్మాణాన్ని కొనసాగిస్తున్నందున మంగళ వారం రోజున తూంకుంట మున్సిపాలిటీ టౌన్ ప్లానింగ్ అధికారి ఏ. శ్రీధర్, సిబ్బందితో కలిసి వెళ్ళి అట్టి షెడ్డును సీజ్ చేశారు.

# ప్రజా సౌకర్యాల పనుల్లో జాప్యం వద్దు

- **నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి**

**నాగర్‌కర్నూల్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 16 (జనంసాక్షి) :** నాగర్‌కర్నూల్ జిల్లాలో ఎంపీ నిధులతోచేపట్టిన అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని, సిఎస్ఆర్ నిధులతో ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ గురుకులాలు సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థుల నమోదును 100శాతం పూర్తి చేయాలని నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి అధికారులను ఆదేశించారు. మంగళవారం నాగర్‌కర్నూల్ కలెక్టరేట్ కార్యాలయంలోని విడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి లతో కలిసి ఎంపీ మల్లు రవి ఎంపీ లాండ్స్ నిధుల అభివృద్ధి పనుల పురోగతి, సిఎస్ఆర్ పనులపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీ మల్లు రవి మాట్లాడుతూ జిల్లా అభివృద్ధి కోసం ఉపయోగిస్తున్న ఎంపీ నిధులు, కార్పొరేట్ రెస్పాన్సిబిలిటీ (సిఎస్ ఆర్) నిధులు సమర్థవంతంగా వినియోగించబడాలని స్పష్టం చేశారు. ఈ నిధులతో నిర్మాణంలో ఉన్న రహదారులు, భవనాలు, పాఠశాలలు, వసతిగృహాలు వంటి అన్ని పనులను వేగంగా మరియు నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజల సౌకర్యం కోసం ప్రతి రూపాయి అభివృద్ధికి ఉపయోగపడేలా చూడాలని ఆయన సూచించారు. అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ గురుకుల విద్యాసంస్థలు, అలాగే సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న వసతిగృహాల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలు, సిబ్బంది పోస్టుల వివరాలను సమీక్షించారు. విద్యార్థుల భవిష్యత్తు



దృష్ట్యా ఈ ఖాళీలు వెంటనే భర్తీ కావాల్సిన అవసరం ఉందని ఎంపీ గుర్తుచేశారు. గురుకులాల వారీగా ఖాళీల స్థితి నివేదికలు సమర్పించిన అధికారులకు, రాబోయే నెల రోజుల్లో అన్ని ఖాళీలను భర్తీ చేసేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కు సూచించారు. విద్యా రంగం బలోపేతం కావడానికి మరియు సంక్షేమ వర్గాల విద్యార్థులకు మరింత సౌకర్యాలు అందించడానికి ప్రభుత్వ పథకాలతో పాటు ఎంపీ నిధులు, కార్పొరేట్ నిధులు కూడా సక్రమంగా వినియోగించబడాలని ఆయన పునరుద్ఘాటించారు. ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి కార్యక్రమాలు ఆలస్యం కాకుండా సమయానికి పూర్తి కావాలని, పనుల నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని అధికారులను మల్లు రవి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఈ సందర్భంగా మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై విస్తృతంగా వివరించారు. ఎంపీ ల్యాండ్స్ నిధుల ద్వారా మంజూరైన విభిన్న శాఖల నిర్మాణ పనులు ప్రస్తుతం కొనసాగుతున్నాయని, వాటిని నిర్ణీత గడువులోగా పూర్తి చేయడానికి జిల్లా యంత్రాంగం సమన్వయంతో కృషి చేస్తోందని చెప్పారు. ప్రజలకు తక్షణం ఉపయోగపడే ప్రాజెక్టులు ఆలస్యం కాకుండా ఉండేందుకు ప్రత్యేక మానిటరింగ్ మెకానిజం రూపొందించి, ప్రతి దశలో పురోగతిని సమీక్షిస్తున్నామని కలెక్టర్ స్పష్టం చేశారు. సిఎస్ఆర్ నిధుల వినియోగంపై మాట్లాడుతూ, జిల్లాలోని గురుకుల పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ఈ నిధులను సమర్థవంతంగా ఉపయోగిస్తున్నామని తెలిపారు. తరగతి గదులు, హాస్టల్ గదులు, తాగునీటి సౌకర్యాలు, పారిశుధ్య వసతులు వంటి ప్రాథమిక అవసరాలు తీర్చడం ద్వారా విద్యార్థులు మెరుగైన వాతావరణంలో చదువుకునేలా ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. సిఎస్ఆర్ నిధులు కేవలం భవన నిర్మాణానికే కాకుండా, పాఠశాలల ప్రాంగణాల అభివృద్ధి, లైబ్రరీలు, ల్యాబొరేటరీలు, డిజిటల్ సదుపాయాల వంటి ఆధునిక సౌకర్యాల కల్పనకు కూడా వినియోగిస్తామని వివరించారు. పనుల పర్యవేక్షణపై కూడా ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని, ప్రతి ప్రాజెక్టు నాణ్యతకు విఘాతం కలగకుండా కఠినమైన ప్రమాణాలను పాటించేలా ఇంజినీరింగ్ శాఖలు, సంబంధిత అధికారులు నిరంతరం తనిఖీలు నిర్వహిస్తున్నారని ఈ సమావేశంలో కలెక్టర్ తెలిపారు. ఎంపీ నిధులతో చేపట్టిన నిర్మాణ పనుల పురోగతిపై జిల్లా యంత్రాంగం పూర్తి నిబద్ధతతో పనిచేసే నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో నాలుగు నియోజకవర్గాల్లో జరుగుతున్న పనుల పర్యవేక్షణకు జిల్లా అధికార యంత్రాంగం కృషి చేస్తుందని కలెక్టర్ ఎంపీకి తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ దేవ సహాయం, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఫీజు రీయంబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలి

- **ఏబీవీపీ నాయకులు**




**మక్తల్, సెప్టెంబర్ 16 (జనంసాక్షి) :** ఫీజు రియంబర్స్ మెంట్ వెంటనె విడుదల చేయాలని ఏబీవీపీ నాయకులు అన్నారు. అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ మఖ్తల్ శాఖ ఆధ్వర్యంలో 8500 కోట్ల స్కాలర్షిప్ ఫీజు రీయంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలని విద్యార్థుల చే మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వినయ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్మెంట్, స్కాలర్షిప్పులను విడుదల చేయాలని అన్నారు. సంవత్సరాల తరబడి ఫీజు న్యూ స్కాలర్షిప్స్ విడుదల చేయని కారణంగా దాదాపు 8,500 కోట్లకు ఏర్పడి పెండింగ్లో ఉన్నాయని, నూతనంగా కాంగ్రెస్ ప్రభుత్వం పాలన ఏర్పడి రెండు సంవత్సరాలు కావొస్తున్న పెండింగ్ బకాయిలను చెల్లించకుండా విద్యార్థుల జీవితాలు పట్ల నిర్లక్ష్యం చేస్తూ పేద విద్యార్థుల జీవితాల పట్ల శాపంగా మారారని మండిపడ్డారు. పేద విద్యార్థులకు సంజీవని వంటి ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ పథకాలకు తూట్లు పొడుస్తూ విద్యార్థుల హక్కు అయినటువంటి ఫీజు రియంబర్స్మెంట్లను విడుదల చేయకపోవడం అనేది పేద విద్యార్థులకు విద్యను దూరం చేసే దిశగా ప్రభుత్వం కుట్ర చేస్తుందన్నారు. పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీఎంబర్స్మెంట్ విడుదల చేయని యెడల ఏబీవీపీ ఉద్యమం చేస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

## సఖీ వన్‌స్టాప్ సెంటర్‌ను సందర్శన

**నాగర్‌కర్నూల్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 16 (జనంసాక్షి) :** నేషనల్ కమిషన్ ఫర్ వుమెన్ (మహిళా, శిశు సంక్షేమ మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం) సభ్యురాలు అర్చనా మజుందార్ మంగళవారం నాగర్‌కర్నూల్ జిల్లాలోని సఖీ వన్ స్టాప్ సెంటర్ ను సందర్శించారు. ఈ సందర్భంగా పిపిటి ప్రదర్శనను పరిశీలించి సఖిలో రిజిస్టర్ అవుతున్న కేసుల వివరాలను నమోదును సిబ్బంది నుంచి అడిగి తెలుసుకున్నారు. సఖి వన్ స్టాప్ సెంటర్ లో తాత్కాలిక వసతి పొందుతున్న మహిళలతో మాట్లాడడం ధైర్యం చెప్పారు, సిబ్బంది మంచిగా పనిచేస్తున్నారని అభినందించారు. కేసులు గుర్తించడంలో పోలీస్ స్టేషన్లు, గ్రామస్థాయి వనరులు, అంగన్‌వాడీ వర్కర్లు, ప్రభుత్వ ఆసుపత్రులు ద్వారా సహకారం పొందాలని సూచించారు, ప్రజలలో సఖీ వన్ స్టాప్ సెంటర్ యొక్క సేవలపై అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా డిస్టిక్ వెల్ఫేర్ ఆఫీసర్ రాజేశ్వరి మరియు డిఎస్పి శ్రీనివాసులు, సి డబ్ల్యూ సి చైర్ పర్సన్ లక్ష్మణరావు, సఖి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి మరియు మెడికల్ కళాశాలను సందర్శించి సమీక్షించారు.




అదేవిధంగా మెడికల్ కాలేజ్ విద్యార్థులకు పిఒఎస్‌హెచ్ ఆక్ట్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ రమాదేవి, డాక్టర్ నీలిమ, సఖీ సెంటర్ అడ్మినిస్ట్రేటర్ పుట్టపాగ సునిత, ఇతర సిబ్బంది పాల్గొన్నారు. జిల్లాను సందర్శించడం చాలా సంతోషంగా ఉందని నేషనల్ వుమెన్ కమిషన్ మెంబర్ హర్షం వ్యక్తం చేశారు.

## తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం ఏర్పాట్లు పూర్తి

- **నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**

**నాగర్‌కర్నూల్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 16 (జనంసాక్షి) :** తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సెప్టెంబర్ 17 ను పురస్కరించుకొని సమీకృత జిల్లా అధికారుల కార్యాలయం ఆవరణలో జరిగే జాతీయ పతాకావిష్కరణకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం లో భాగంగా బుధవారం ఉదయం 9-45 గంటలకు సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్, నాగర్ కర్నూల్, 9-50 ని.లకు కలెక్టర్ మరియు జిల్లా మెజిస్ట్రేట్, అనంతరం ఉదయం 9-55 గంటలకు ముఖ్య అతిథి అయిన ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు, జి. చిన్నారెడ్డి, వస్తారని ఉదయం 10 గంటలకు ముఖ్య అతిథి అయిన ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు, జి. చిన్నారెడ్డి, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించ నున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఉదయం 10-05 గంటలకు ముఖ్య అతిథి సందేశం ఉంటుందన్నారు. అనంతరం ఉదయం 10-30 గంటలకు జిల్లాలోని ఆయా పాఠశాలల విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు, 10-50 ని.లకు వందన



సమర్పణ, ఉంటుందని కావున ప్రజా ప్రతినిధులు, మీడియా ప్రతినిధులు, జిల్లా అధికారులు, ప్రజలు, ఇట్టి కార్యక్రమము నందు పాల్గొని జయప్రదం చేయాలని తెలిపారు. ప్రభుత్వ సూచనల మేరకు చేపట్టిన అన్ని కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు అన్ని రకాల ఏర్పాట్లను చేశామని కలెక్టర్ వివరించారు.

## సైబర్ నేరాల నుండి ప్రజలు అప్రమత్తంగా ఉండండాలి



**మక్తల్, సెప్టెంబర్ 16 (జనంసాక్షి) :** సైబర్ నేరాల నుండి ప్రజలు అప్రమత్తంగా ఉండండాలని ఎయస్ ఐ సంజీవ్ అన్నారు. ఉట్కూరు మండల కేంద్రంలో ప్రజలకు సామాజికాంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సంజీవ్ మాట్లాడుతూ సైబర్ నేరగాళ్లు సులభంగా డబ్బులు సంపాదించాలని, తప్పుడు మార్గాలను ఎంచుకొని, వివిధ రకాల సైబర్ నేరాలతో అమాయక ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. సైబర్ నేరాల నుండి బయటపడాలంటే అవగాన ఒక్కటే మార్గం అని, సైబర్ నేరాల గురించి అవగాహన కలిగి అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించారు. వాట్స్ అప్, ఇంస్టాగ్రామ్, ఫేస్ బుక్ వంటి సోషల్ మీడియాల ద్వారా వచ్చే అనుమానిత లింక్ లను, ఎపికె ఫైల్స్ ఓపెన్ చేయరాదని, ఆన్లైన్‌లో అపరిచితులతో పరిచయాలకు దూరంగా ఉండాలన్నారు. ఒకవేళ సైబర్ మోసానికి గురి అయితే 1930 కి కాల్ చేసి లేదా సైబర్ క్రైమ్ పోర్టల్ నందు రిపోర్ట్ చేయాలన్నారు. గ్రామాలలో దొంగతనాల నిర్మూలనకు, అసాంఘిక కార్యక్రమాల నిర్మూలనకు ప్రజలు స్వచ్ఛందంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉట్కూరు పోలీసులు మహేష్, విజయ్, నిహారిక, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## విమోచన దినోత్సవాన్ని విజయవంతం చేద్దాం

- **బిజెపి రాష్ట్ర ఓబిసి మోర్చా ప్రధాన కార్యదర్శి నందనం దివాకర్**

**జడ్చర్ల, సెప్టెంబర్ 16 (జనంసాక్షి) :** నేటి తెలంగాణ విమోచన దినోత్సవాన్ని విజయవంతం చేద్దామని బిజెపి తెలంగాణ రాష్ట్ర ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి నందనం దివాకర్ పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం బిజెపి పట్టణ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బిజెపి రాష్ట్ర ఓబిసి మోర్చా ప్రధాన కార్యదర్శి నందనం దివాకర్ మాట్లాడుతూ నిజాం పాలనలో తెలంగాణ ప్రజలు తీవ్ర అణిచివేతకు గురయ్యారని, స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కూడా నిజాం రాజు హైదరాబాద్ ను భారతదేశంలో విలీనం చేయడానికి నిరాకరించడంతో భారత సైన్యం ఆపరేషన్ పోలో ద్వారా నిజాం సైన్యాన్ని ఓడించి 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేసిందని, నాటి నుండి తెలంగాణ ప్రాంత ప్రజలు నిజాం రజాకర్ల అనిచివేత నుండి విముక్తి పొందారని అన్నారు. తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ప్రతి ఒక్కరం ఘనంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు.




కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఎడ్ల అమర్నాథ్ గౌడ్, కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు బాలకృష్ణ, పట్టణ ఇన్చార్జి బాలవర్ధన్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్, బీజేపీ సీనియర్ నాయకులు సామల నర్సింలు, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు సాహితి రెడ్డి, పట్టణ కార్యదర్శి వెంకట్, అధికార ప్రతినిధి బుక్క నవీన్, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు పల్లె తిరుపతి, జనరల్ సెక్రటరీ నాగసాల శ్రీనివాస్ రెడ్డి, పట్టణ ఎస్.సి. మోర్చా అధ్యక్షులు జగదీష్, కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు మురళి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కరాటేలో ఆకునూరు విద్యార్థుల ప్రభంజనం



**చేర్యాల, సెప్టెంబర్ 16 (జనంసాక్షి) :** కరాటేలో ఆకునూరు విద్యార్థుల ప్రభంజనం సృష్టించారు. ఆదివారం చేర్యాలలో జపాన్ కరాటే షోటో ఫెడరేషన్ తెలంగాణ వారి ఆధ్వర్యంలో రేణుకా గార్డెన్లో జరిగిన రాష్ట్రస్థాయి కరాటే బెల్టు టెస్ట్ టోర్నీలో ఆకునూరు పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచి పదిమందికి గోల్డ్ మెడల్స్, 9 మందికి సిల్వర్ మెడల్స్, 20 మందికి గ్రీన్ బెల్టులు, ముగ్గురికి బ్లూ బెల్టులు, ముగ్గురికి ఆరెంజ్ బెల్టులు, ఐదుగురు ఎల్లో బెల్టులు సాధించారని అసోసియేషన్ చీఫ్, ఎగ్జామినర్ సెన్సాయి డాక్టర్. ఎం.ఎస్ పాషా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వీరికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు శనిగరం వీరస్వామి, ఉపాధ్యాయ బృందం, ఎస్ఎంసీ చైర్మన్ సైదా బేగం, ప్రముఖులు కొమ్మురవి, అందే నాని బాబు, అందే అశోక్, సూర రాజు, సూర సంపత్, టీవీ నారాయణ, గ్రామ పెద్దలు విద్యార్థులను అభినందించి ప్రశంసించారు.

# అధిక ఫీజులతో విద్యార్థులను ఇబ్బందులకు గురి చేయొద్దు

- **ఫీజులు తగ్గించి పేద విద్యార్థులను ఆదుకోవాలి**
- **ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి**


**జడ్చర్ల, సెప్టెంబర్ 16 (జనంసాక్షి) :** ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థుల నుంచి వసూలు చేసే ఫీజులు ఎక్కువగా ఉంటాయని, అయితే ఆ పాఠశాలల్లో పని చేసే టీచర్లకు మాత్రం జీతాలు చాలా తక్కువగా ఉంటాయని, ప్రైవేటు టీచర్ల సమస్యల పరిష్కారానికి తాను కృషి చేస్తానని వారి సమస్యలను అసెంబ్లీలో కూడా ప్రస్తావిస్తానని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి అభిప్రాయపడ్డారు. మంగళవారం జడ్చర్ల కేంద్రంలోని చంద్ర గార్డెన్ లో నిర్వహించిన ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులకు జడ్చర్ల ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి మాట్లాడుతూ గురువే గోవిందుడు ఉపాధ్యాయుడే భవిష్యత్తుకు మార్గదర్శి. ఒక వైద్యుడు ఒక్క రోగిని కాపాడతాడు, ఒక ఇంజనీరు ఒక్క ప్రాజెక్టు నిర్మిస్తాడు కానీ ఉపాధ్యాయుడు ఒక తరాన్ని తీర్చిదిద్దుతాడని కితాబిచ్చారు. టీచర్లు ఏడాదిలో 365 రోజులు కూడా పని చేస్తారన్నారు. ఉపాధ్యాయ వృత్తి అంటే కేవలం ఉద్యోగం కాదని, అది ఒక




త్యాగం, ఒక సేవ అని నిస్వార్థంగా సమాజం కోసం, విద్యార్థుల కోసం టీచర్లు అందిస్తున్న సేవకు ఈ అవార్డులు ఒక గుర్తింపు అని చెప్పారు. విద్యా ప్రమాణాలు మెరుగుపడటంలో ప్రభుత్వ పాఠశాలలతో పాటు ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయుల పాత్ర కూడా అపారమైనదనీ అభిప్రాయపడ్డారు. జడ్చర్ల నియోజకవర్గంలో విద్యా ప్రమాణాలు మరింత పెంచడానికి తాను, తన వంతుగా కృషి చేస్తానని పాఠశాలల్లో మౌలిక వసతుల అభివృద్ధి చేస్తానని, డిజిటల్ ఎడ్యుకేషన్ను అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు.

నియోజకవర్గంలోని అన్ని ప్రైవేటు పాఠశాలలో యజమాన్యాలు పేద విద్యార్థులకు ఫీజులను తగ్గించి అందరూ చదువుకొనేందుకు అవకాశం ఇవ్వాలని, అధిక ఫీజులతో పేద విద్యార్థులు, తల్లిదండ్రులు ఇబ్బందులకు గురికాకుండా చూడాలని, ప్రైవేట్ పాఠశాలల్లో బోధిస్తున్న ఉపాధ్యాయులకు వేతనాలను పెంచి వారిని ఆదుకోవాలని కోరారు. డిమాండ్ కాదు రిక్వెస్ట్ గా కోరుతున్నానని ఎమ్మెల్యే అన్నారు. విద్యార్థులు పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలను సాధిస్తే జడ్చర్ల సమీపంలో ఉన్న ట్రిబుల్ ఐటీ పాఠశాలలో చదువుకునే అవకాశం కలుగుతుందని చెప్పారు. కటాఫ్ కంటే తక్కువ మార్కులు వచ్చినప్పుడు ఎమ్మెల్యే కాదు కదా సీఎం చెప్పినా ట్రిపుల్ ఐటీలో సీటు రాదని, అందుకే విద్యార్థులు కష్టపడి చదువుకోవడం ద్వారా ట్రిపుల్ ఐటీలో సీట్లు సాధించాలని హితవు పలికారు. రాబోయే దసరా నవరాత్రి ఉత్సవాలను అందరితో కలిసి ఘనంగా నిర్వహించుకోవడానికి ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని, దీనికి సంబంధించిన వివరాలను త్వరలోనే వెల్లడిస్తానని చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోనేటి పుష్పలత, మార్కెట్ చైర్ పర్సన్ జ్యోతి, ఎంఈఓ మంజులా దేవి, కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, జడ్చర్ల ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం సందర్భంగా అక్షర కాన్సెప్ట్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

## ఘనంగా ప్రపంచ ఓజోన్ దినోత్సవం



**కృష్ణ, సెప్టెంబర్ 16 (జనం సాక్షి) :** కృష్ణ మండలం కున్సి, పి.ఎం.శ్రీ, జెడ్పిహెచ్ఎస్ స్కూల్ లో మంగళవారం ప్రపంచ ఓజోన్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 16న జరుపుకునే ఈ దినోత్సవం సందర్భంగా విద్యార్థుల్లో పర్యావరణ అవగాహన పెంపొందించడం ప్రధాన లక్ష్యంగా ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంలో ఉపాధ్యాయులు విద్యార్థులకు ఓజోన్ పొర ప్రాముఖ్యత, అది భూమిని హానికరమైన అల్ట్రావయలెట్ కిరణాల నుండి రక్షించే విధానం, అలాగే ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా పర్యావరణాన్ని కాపాడుకోవడం ద్వారా ఓజోన్ పొరను రక్షించవచ్చని వివరించారు. విద్యార్థులు వృక్షారోపణ, ప్లాస్టిక్ విని యోగం తగ్గించడం, పచ్చదనాన్ని పెంపొందించడం వంటి చర్యల ద్వారా భూమి రక్షణకు తోడ్పడాలని సూచించారు. ఈ కార్య క్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీమతి బి. సంతోషి అధ్యక్షత వహించారు. ఉపాధ్యాయులు నరేందర్, సౌమ్య, గీత, నాగేష్ తదితరులు పాల్గొని తమ విలువైన సూచనలు అందించారు. విద్యార్థులు కూడా ఉత్సాహంగా పాల్గొని పర్యావరణ పరిరక్షణపై నినాదాలు పలికారు. ఈ కార్యక్రమం చివరగా పాఠశాల ప్రాంగణంలో వృక్షారోపణ చేపట్టి ప్రకృతిని కాపాడదాం, ఓజోన్‌ను రక్షిద్దాం అనే సందేశాన్ని అందించారు.

# ఎద్దు పొడిచి కాంగ్రెస్ నాయకుడు మృతి

- నేత్రాలు దానం చేసిన కుటుంబ సభ్యులు





**బెల్లంపల్లి, సెప్టెంబర్ 16, (జనంసాక్షి) :** బెల్లంపల్లి మండలం ఎద్దు పొడిచి కాంగ్రెస్ నాయకుడు జంగపల్లి రాజం (69) మృతి చెందాడు. జంగపల్లి రాజం పని నిమిత్తం రవీంద్ర నగర్ వెళ్లగా అక్కడ బాలాభారతి పాఠశాల ముందు ఒక ఎద్దు అనుకోకుండా కడుపులో పొడిచి దూరం విసిరి కొట్టింది. ఎద్దు విసిరి కొట్టడంతో రాజం కరెంటు స్థంబానికి గుద్దుకొని కింద పడిపోయాడు. పొట్టలో గాయం కాగా స్థానికులు వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రికి తరలించగా వైద్యులు పరీక్షించి చనిపోయినట్లు ధ్రువీకరించారు. కాగా జంగపల్లి రాజం బుదకూర్తు సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, మాజీ వార్డు సభ్యుడు. గత నలభై సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీకి తన సేవలందించాడు. విషయం తెలిసిన వెంటనే కాంగ్రెస్ నాయకుడు టీపీసీసీ రాష్ట్ర ప్రచారా కమిటీ జాయింట్ కన్వీనర్ నాతరి స్వామి బెల్లంపల్లి ప్రభుత్వ హాస్పిటల్ లో పోస్టుమార్టం గదికి చేరుకొని పార్థివ దేహానికి చూసి దిగ్భ్రాంతి చెందాడు. ప్రభుత్వం తరపున ఎమ్మెల్యేతో మాట్లాడి అన్నిరకాల ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఆయన వెంట నియోజకవర్గ అధికార ప్రతినిధి బత్తుల రవి, కాంగ్రెస్ నాయకులు ఎంబడి సురేష్, మాజీ సర్పంచ్ వేముల కృష్ణమూర్తి, ఎంఆర్పీఎస్ నాయకులు అయిళ్ళ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

**నేత్రాలు దానం చేసి గొప్ప మనసు చాటుకున్నారు.**

ఇంటి పెద్ద ఆకస్మికంగా మరణించిన బాధలో ఉన్నప్పటికీ ఆయన మరణం మరో ఇద్దరికి ఉపయోగ పడాలనే ఉద్దేశంతో నేత్రదానానికి కుటుంబ సభ్యులు ముందుకు వచ్చి గొప్ప మనసు చాటుకున్నారు. జంగపల్లి రాజం అల్లుడు జనహిత సేవా సమితి ప్రధాన కార్యదర్శి ఇప్ప రవి వారి కుటుంబ సభ్యులకు నేత్రదానం గురుంచి వివరించగా కుటుంబ సభ్యులు పుట్టెడు దుఃఖంలో ఉండి నేత్రదానం ద్వారా ఇద్దరు జీవితాల్లో వెలుగులు నింపాలని భావించి నేత్రదానానికి అంగీకరించడంతో సదశయా ఫౌండేషన్ అధ్యక్షుడు శ్రవణ్ కుమార్ సహకారంతో ఎల్వి ప్రసాద్ ఐ బ్యాంక్ సిబ్బంది సతీష్ నేత్రాలని స్వీకరించారు. ఈ సందర్భంగా జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ మాట్లాడుతూ జంగపల్లి రాజం కుటుంబ సభ్యుల స్ఫూర్తితో ప్రజలందరూ మరణించిన తరువాత నేత్ర, అవయవ, శరీరాలు కాల్చి బూడిదగా వృధా కాకుండా దానం చేసి సమాజానికి ఉపయోగపడాలని, నేత్రదానం చేసినపుడు మరణించిన తరువాత ఎనిమిది గంటల లోపు మరణించిన వ్యక్తి కళ్లలోని కార్నియా పొరని మాత్రమే సేకరిస్తారని, నేత్ర దానం ద్వారా ఇద్దరు అందులకి చూపు ప్రసాదించి వారి ద్వారా మరణించినా కూడా ప్రపంచాన్ని చూసే అవకాశం ఉందని, ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. నేత్రదాత జంగపల్లి రాజం కుటుంబ సభ్యులు భార్య జంగపల్లి లక్ష్మి, కుమారుడు జంగపల్లి శ్రీకాంత్, కోడలు, కుమార్తెలు, అల్లుళ్ల మరియు కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ వీరి స్ఫూర్తితో ప్రజలు మరింత నేత్రదానం కొరకు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనహిత సేవా సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కాంపెల్లి విజయ్ కుమార్, కుటుంబ సభ్యులు బంధు మిత్రులు పాల్గొన్నారు .

# ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలి




**తొర్రూరు, సెప్టెంబర్ 16 (జనం సాక్షి) :** ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని టీ జి ఎస్ ఆర్ టి సి బీసీ ఉద్యోగుల సంఘం వరంగల్ రీజియన్ అధ్యక్షులు గొలనకొండ వేణు, రీజియన్ కార్యదర్శి మాదారపు సాంబయ్యలు డిమాండ్ చేశారు. మంగళవారం డివిజన్ కేంద్రంలోని ఆర్టీసీ డిపో ఎదుట టీజీఎస్ఆర్టీసీ బీసీ ఉద్యోగుల సంఘం డిపో కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్టీసీ సంస్థలో బీసీ ఉద్యోగులంతా ఐక్యంగా ఉంటేనే సమస్యలు పరిష్కారం అవుతాయని తెలిపారు. బీసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సంస్థ అధికారులు కృషి చేయాలని కోరారు. కాంగ్రెస్ ఎన్నికల హామీ మేరకు... ఆర్టీసీ సంస్థను ప్రభుత్వంలో విలీనం చేయడం, వేతన సవరణలు, కొత్త బస్సుల కొనుగోలు, యూనియన్ల పునరుద్ధరణ తదితర డిమాండ్లను వెంటనే నెరవేర్చాలన్నారు. ఆర్టీసీ సిబ్బందికి ప్రభుత్వ ఉద్యోగులతో సమానమైన వేతనాలు అందించాలని, రెండు పీఆర్సీ బకాయిలు చెల్లించాలని, వచ్చే పీఆర్సీలో ఆర్టీసీ కార్మికులను చేర్చాలన్నారు. ఆర్టీసీ బస్సులను ఆధునికరించాలని కోరారు.

**బీసీ ఉద్యోగుల సంఘం నూతన కమిటీ ఎన్నిక**

టీజీఎస్ ఆర్టీసీ బీసీ ఉద్యోగుల సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షురాలిగా గన్నోజు శ్రీలత, ప్రధాన కార్యదర్శిగా శనిగరం వెంకన్న , వర్కింగ్ ప్రెసిడెంట్ గా చిట్యాల వనజ, వర్దెల్లి యాకయ్య, ఉపాధ్యక్షులుగా సింగారపు యాకన్న, చింతం రమేష్ కుమార్, ప్రధాన సలహాదారులుగా సుధగాని మల్లికార్జున్, దీకొండ వెంకటయ్య, బండారి వీరస్వామి, ఎంకే రావు, గడల రమేష్, గ్యారేజీ సెక్రటరీగా గట్టు భాస్కర్, జాయింట్ సెక్రటరీలు రావుల సత్తయ్య, పసులేటి నిర్మల, ఆర్గనైజింగ్ సెక్రటరీలు శ్రీరాముల స్వప్న, మేడి రాజు, సహాయ కార్యదర్శి టి. ధనుంజయ్, ప్రచార కార్యదర్శి ఆర్. కవిత, మీడియా కార్యదర్శి మారిపెల్లి గోపి, కోశాధికారి కమ్మగాని సంపత్ కుమార్ , కమిటీ మెంబర్లుగా ఎం. వెంకన్న, జేకే. చారీ, ఏ. రవీందర్, జి. ఉమ, వి. రాజేశ్వరి, ఏ. విశ్వతేజ, కే. అరవింద్, జే. మాధవి, ఎన్. సతీష్, పి. సుధీర్ తదితరులు ఎన్నికయ్యారు .

# ఇసుక తోడేళ్ల గుంపును అరికట్టాలి



**నర్సింహులపేట, సెప్టెంబర్ 16 (జనంసాక్షి) :** కౌసల్యాదేవిపల్లి వంతెన సమీపంలో అక్రమ ఇసుక తవ్వకాలు బహిరంగంగా కొనసాగుతున్నాయి. అధికారుల నిశ్శబ్దం ప్రజల్లో ఆగ్రహాన్ని రేకెత్తిస్తోంది. ఈ ప్రాంతంలో అధికార పాలన కొనసాగుతోందా? లేక అక్రమవాదుల రాజ్యమేనా? అనే ప్రశ్నలు ప్రజల్లో ఉత్పన్నమయ్యాయి. కొంతమంది అధికారులు ఇసుక మాఫియాలకు అమ్ముడైపోయారా? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రజలకు సేవ చేయాల్సిన వారు.. అక్రమవాదులకు తలవంచినట్టు కనిపిస్తున్నారు. కన్నులు ఉన్నా.. చూడలేని బలహీనులుగా మారిపోయారా? అనే విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రకృతి సంపదను కాపాడాలని జిల్లా కలెక్టర్, ఎస్పీ, రెవెన్యూ అధికారులను ప్రజలు వేడుకుంటున్నారు.



# డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పరిశీలించిన కొండా మురళి

**వరంగల్ ఈస్ట్, సెప్టెంబర్ 16 (జనం సాక్షి) :** వరంగల్ తూర్పు నియోజకవర్గం దూపకుంటలోని డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను మరియు దేశాయిపేట్ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను మరియు వరంగల్ రామ్కి లో నూతన కలెక్టర్ ఆఫీస్ మంగళవారం మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు సందర్శించారు. ఈ సందర్భంగా కొండా మురళీధర్ రావు మాట్లాడుతూ నూతన కలెక్టర్ ఆఫీస్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు తెలియజేశారు. పేదల కల సహకారం అయ్యేలా అర్హులైన ప్రతి ఒక్కరికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను త్వరలోనే పంపిణీ చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. పేదవారి ఆశయాన్ని నెరవేర్చడం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులను చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల ముందు నియోజకవర్గ అభివృద్ధి కోసం ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా నెరవేరుస్తామని ఈ సందర్భంగా కొండ మురళి తెలిపారు. కాంగ్రెస్ పేదల ప్రభుత్వమని పేదలకు సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని వరంగల్ తూర్పు నియోజకవర్గంలో అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం చేయడమే మా లక్ష్యం అని కొండా మురళి తెలిపారు.

# బతుకమ్మ, దసరా పండుగలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ..




**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** బతుకమ్మ, దసరా పండుగలకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయం నుండి ఈ నెల 21 నుండి అక్టోబర్ 2వరకు జరుగనున్న బతుకమ్మ, దసరా సంబురాలపై రెవెన్యూ, పోలీస్, పంచాయతి రాజ్, విద్యుత్తు, ఇరిగేషన్, మండల ప్రత్యేక అధికారులు, మున్సిపల్, తహసీల్దార్లు, ఎంపీడీఓలు, ఎంపిఓలు, జిల్లా అధికారులతో ఐడిఓసి కార్యాలయం నుండి మంగళవారం కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణలో బతుకమ్మ, దసరా చాలా పెద్ద పండుగలని తెలిపారు. పూలను బతుకమ్మలుగా పేర్చి ఆట, పాటలతో ఘనంగా జరుపుతారని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. మహిళలు బతుకమ్మలు ఆడిన తరువాత చెరువుల్లో నిమజ్జనం చేస్తారని, ఆయా ప్రాంతాలను గుర్తించి రక్షణ ఏర్పాట్లు చేయాలని సూచించారు. బతుకమ్మ ఘాట్ల వద్ద విద్యుత్ సౌకర్యం, బారికేడ్లు, పోలీస్ బందోబస్తు, పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించి పరిశుభ్రం చేయాలని తెలిపారు. ఏర్పాట్లపై ఆయా శాఖల అధికారులు ముందుగానే బతుకమ్మ ఘాట్లు పరిశీలించి నివేదిక ఇవ్వాలని సూచించారు. నిమజ్జనం చేసేందుకు లోతుగా వెళ్లకుండా రక్షణ చర్యలు చేపట్టాలని తెలిపారు. 20 వ తేది వరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, అదనపు ఎస్పీ నరేష్ కుమార్, విద్యుత్తు ఎస్ ఈ మల్సూర్ నాయక్, ఇరిగేషన్ అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, ఎంపిడివోలు, ఎంపీవోలు, సబ్ ఇన్స్పెక్టర్స్, గ్రామ పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# బాలికల హాస్టల్‌ను సందర్శించిన మాజీ ఎమ్మెల్యే

- 'జనంసాక్షి' కథనానికి స్పందన..


స్టూడెంట్సే.. వంట మనుషులు!



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** భూపాలపల్లి పట్టణంలోని బాలికల హాస్టల్ ను మంగళవారం మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి సందర్శించారు. 'స్టూడెంట్సే వంటమనుషులు' పేరుతో మంగళవారం 'జనంసాక్షి' మెయిన్ లో మంగళవారం ప్రత్యేక కథనం ప్రచురితమైన విషయం తెలిసిందే. కాగా స్పందించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి పట్టణంలోని బాలికల హాస్టల్ ను సందర్శించి, స్థానిక పరిస్థితులను స్టూడెంట్స్ ను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా సమ్మె చేస్తున్న హాస్టల్ వర్కర్స్ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో ఫోన్ లో మాట్లాడి సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. అదే విధంగా ఐటిడిఎ ఏపీఓ తో మాట్లాడి బాలికల హాస్టల్ లో సమస్యలు రాకుండా చూసుకోవాలని, స్టూడెంట్స్ వంట చేసుకోవడం ఏంటి అని ప్రశ్నించారు. పక్కనే బాయ్స్ హాస్టల్ కి పర్మిషన్ ఎలా ఇచ్చారు. వెంటనే బాలికల హాస్టల్ పక్కనే ఉన్న బాయ్స్ హాస్టల్ ను వేరే చోటుకు తరలించాలని కోరారు. మాజీ ఎమ్మెల్యే వెంట పట్టణ బిఆర్ఎస్ నాయకులు సెగ్గం సిద్ధు, కటకం జనార్ధన్, కార్యకర్తలు ఉన్నారు.

# రైతులకు అవసరమైన మేరకు యూరియా పంపిణీ

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల ప్రతినిధి సెప్టెంబర్ 16 (జనంసాక్షి) :** జిల్లాలో వ్యవసాయ సాగుకు అవసరమైన మేరకు యూరియా పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని భీమారం మండల కేంద్రంలో గల రైతు వేదికలో మండల వ్యవసాయ అధికారి సుధాకర్ తో కలిసి రైతులతో మాట్లాడారు. వ్యవసాయ సాగుకు అవసరమైన మేరకు యూరియా పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. భీమరం మండలంలో గత సంవత్సరం 14 మెట్రిక్ టన్నుల యూరియా వినియోగించబడిందని, ఈ సంవత్సరం ఇప్పటికే 11 మెట్రిక్ టన్నుల యూరియా పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఇంకా మండలంలో అవసరం ఉన్న ప్రకారం 3, 4 రోజులలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీలలో యూరియా అందుబాటులో ఉంచడం జరుగుతుందని, రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న యూరియాను వ్యవసాయ సాగుకు మాత్రమే వినియోగించాలని తెలిపారు. మండల కేంద్రంలో కొనసాగుతున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పనులను పరిశీలించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేస్తుందని, ఈ క్రమంలో నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి తరగతి గదులు, రిజిస్టర్లు, వంటశాల, సామాగ్రి భద్రపరచు గది, పరిసరాలను పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలలను సకల సదుపాయాలు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. పాఠశాల పరిసరాలలో పారిశుద్ధ నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని సిబ్బందికి సూచించారు. 6వ తరగతి విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించి ప్రశ్నలు అడిగి వారి అభ్యాసన సామర్థ్యాలను పరీక్షించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన దినోత్సవ వేడుకలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

- జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్



**ములుగు ప్రతినిధి, సెప్టెంబర్ 16(జనంసాక్షి) :** ప్రజా పాలన దినోత్సవ వేడుకలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. సెప్టెంబర్ 17 తేదీ కలెక్టరేట్ కార్యాలయం ఆవరణలో జరగనున్న ప్రజా పాలన దినోత్సవ వేడుకల మహోత్సవానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామని మంగళవారం జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సెప్టెంబర్17వ తేదీ ఉదయం అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. పండుగ వాతావరణం లో ప్రజా పాలన దినోత్సవం ఘనంగా జరుపుకోవాలని, గ్రామపంచాయతీలలో ప్రత్యేక అధికారులు జాతీయ పతాకాన్ని ఆవిషరించాలని సూచించారు. ప్రజా పాలన దినోత్సవ వేడుకలు-2025 సందర్భంగా జరుగనున్న 17న ఉదయం 9.45 నిమిషాలకు కలెక్టర్ కార్యాలయానికి జిల్లా ఎస్పి చేరుకుంటారు. ఉదయం 9.50 నిమిషాలకు కార్యాలయానికి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ చేరుకుంటారు. ఉదయం 9.55 నిమిషాలకు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క చేరుకుంటారు. ఉదయం 10.00 గంటలకు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాలాపన చేస్తారు. ఉదయం 10.05 నిమిషాలకు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్కగారు గౌరవ వందనం స్వీకరిస్తారు. ఉదయం10.10 నిమిషాలకు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ప్రజా పాలన దినోత్సవం గురించి ప్రసంగిస్తారు. ఈ వేడుకలకు అధికారులు, ప్రజలు, విద్యార్థులు, మీడియా ప్రతినిధులు హాజరుకావాలని తెలిపారు.

# గంజాయి నిర్మూలనకు ప్రత్యేక బృందాలు


- భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో గంజాయి, ఇతర నిషేధిత మాదకద్రవ్యాల నిర్మూలనపై ఎస్పీ కిరణ్ ఖరే ప్రత్యేక దృష్టి సారించారు. ఇటీవల మాదకద్రవ్యాల వినియోగం, వ్యాపారం, సాగు విస్తరిస్తున్న పరిస్థితిని చూసి, వాటిని అరికట్టేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. ఈ మేరకు మంగళవారం ఎస్పీ మాట్లాడుతూ ప్రతి సర్కిల్ పరిధిలో ఒక్కో ప్రత్యేక బృందాన్ని, భూపాలపల్లి టౌన్ పరిధిలో అదనంగా మరొక బృందాన్ని ఏర్పాటు చేసి, మొత్తం ఐదు ప్రత్యేక బృందాలను నియమించడం జరిగిందన్నారు. ఈ బృందాలు ఆయా సర్కిళ్ల పరిధిలో గంజాయి వినియోగం జరుగుతున్న ప్రాంతాలను గుర్తించి చర్యలు తీసుకోవడం, సాగు జరుగుతున్న పొలాలను వెలికితీయడం, సరఫరా మార్గాలను అడ్డుకోవడం, వ్యాపార వలయాలను ఛేదించడం, వినియోగదారులను గుర్తించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం వంటి కీలక బాధ్యతలు నిర్వర్తించనున్నాయని తెలిపారు. మాదకద్రవ్యాలు సమాజానికి ప్రమాదకరమని, ఇవి యువతను, కుటుంబాలను దారి తప్పించి సమాజ శాంతి, భద్రతలకు ముప్పు తెస్తాయని తెలిపారు. వాటిని నిర్మూలించడం పోలీసుల ప్రథమ కర్తవ్యమని, ఇందులో ప్రజల సహకారం అత్యంత అవసరం ఉదని చెప్పారు. ప్రజలు సమాచారం ఇవ్వాలనుకుంటే ఎలాంటి భయం లేకుండా పోలీసులను సంప్రదించవచ్చునని, సమాచారం ఇచ్చే వారిని గోప్యంగా ఉంచుతామని స్పష్టం చేశారు. జిల్లా వ్యాప్తంగా మాదకద్రవ్యాల నిర్మూలన కోసం విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. పాఠశాలలు, కళాశాలలు, గ్రామాల స్థాయిలో ప్రత్యేక ప్రచారాలు నిర్వహించి, మాదకద్రవ్యాల దుష్ప్రభావాలను ప్రజలకు వివరించడం ద్వారా యువత వాటి బారిన పడకుండా కాపాడేందుకు పోలీసులు కృషి చేయనున్నారని ఈ సందర్భంగా ఎస్పీ వివరించారు.

# రైతులకు యూరియా కొరత రాకుండా చర్యలు చేపట్టాలి

- ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



**పరకాల, సెప్టెంబర్ 16 (జనం సాక్షి):** హనుమకొండ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ ను కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పరకాల నియోజకవర్గ పరిధిలోరైతులకు యూరియా సరఫరా చేసిన తీరు,సాగుకు సరిపడ యూరియా అందుతున్న తీరుపై సమీక్షించారు. ఈ సందర్భంగా పరకాల నియోజకవర్గం లో రైతు సాగుకు రైతులకు సరిపడా యూరియా అందేలా, రైతులకు యూరియా కొరత రాకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. అధికారులు అప్రమత్తంగా ఉండేలా ఆదేశాలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ను ఎమ్మెల్యే కోరారు.

జనంసాక్షి www.janamsakshi.org | బుధవారం 17 సెప్టెంబర్ 2025

# ఇంటి వద్దకే డ్రాఫ్ట్ బీర్ పాలసీ నిర్ణయం సిగ్గుచేటు

హైదరాబాద్, సెప్టెంబర్ 16 (జనంసాక్షి) : రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల మైక్రో బ్రేవరీల(సూక్ష్మ బీర్ల తయారీ యూనిట్) ఏర్పాటుకు ఎక్సైజ్ శాఖ విడుదల చేసిన నోటిఫికేషన్ ను రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) తెలంగాణ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో నాంపల్లిలోని ఆబ్కారీ కార్యాలయంలో రాష్ట్ర ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ జాయింట్ కమిషనర్ ఖురేషికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, కార్యదర్శి వలి ఉల్లా ఖాద్రీ, కల్లూరు ధర్మేంద్ర సంయుక్తంగా మాట్లాడుతూ.. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి ప్రజల అభ్యున్నతి పట్ల చిత్తశుద్ధి లేదని విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న తెలంగాణ కోర్ అర్బన్ రీజియన్ (టీసీయూఆర్)తోపాటు కరీంనగర్, నిజామాబాద్, ఖమ్మం, మహబూబ్ నగర్, ఆదిలాబాద్, వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ల పరిధి.. టీసీయూఆర్ పరిధిలోని జీహెచ్ఎంసీతో పాటు బోడుప్పల్, జవహర్ నగర్, ఫీర్జాదిగూడ, నిజాంపేట, బడంగ్ పేట, బండ్లగూడ జాగీర్, మీర్పేట మున్సిపల్ కార్పొరేషన్లలో ఎక్సైజ్ శాఖ ద్వారా మైక్రో బ్రేవరీల ఏర్పాటు



నిర్ణయాన్ని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. మైక్రో బ్రేవరీల ఏర్పాటు వలన విద్యార్థులు, యువతపై సామాజిక ప్రభావం, మద్యం అధిక వినియోగం, హింస, అశాంతి,నియంత్రణ లేకపోవడం, ఆరోగ్యపరమైన సమస్యలు ఉత్పన్నమౌతాయని వారు ఆవేదన వ్యక్తంచేశారు. ఇప్పటికే రాష్ట్రంలో విచ్చలవిడిగా మద్యం దుకాణాలు, బెల్ట్ షాపులు ఉన్నాయని, మైక్రో బ్రేవరీలు కార్పొరేషన్ స్థాయిలో ఏర్పాటు అయితే ఇప్పటికే గల్లీకో వైన్ షాప్, వందలాది బెల్ట్ షాపులు ఉన్న పరిస్థితుల్లో ఈ బీర్ల తయారీ వల్ల చిన్న చిన్న కిరాణా షాపుల్లో సైతం బీర్ల అమ్మకాలు జరపడంతో పాటు దుకాణాదార్లు అత్యాశకు పోయి బీర్లను కల్తీ చేసే అవకాశాలు ఉన్నాయన్నారు. అంతేకాకుండా ఈ లీజుదార్లు సిండికేట్‌గా మారి ఆయా ప్రాంతాల్లో వీళ్లు తయారు చేసినటువంటి బీర్లనే అమ్మే విధంగా అక్రమ రిటైల్ షాప్ లను నడిపే అవకాశాలు ఉన్నాయన్నారు. దీని మూలంగా తెలంగాణలో మద్యం ఏరులై పారుతుందన్నారు. ఎక్సైజ్ శాఖ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ రెవెన్యూ కోసం ప్రజల ప్రాణాలను ఫణంగా పెట్టే ఈ మైక్రో బ్రేవరీల నోటిఫికేషన్ ను రద్దు చేయాలని ఏఐవైఎఫ్ తెలంగాణ రాష్ట్ర సమితిగా డిమాండ్ చేస్తున్నామన్నారు. తక్షణమే మైక్రో బ్రేవరీల ఏర్పాటుకు ఎక్సైజ్ శాఖ విడుదల చేసిన నోటిఫికేషన్ ను రద్దు చేయాలని లేకుంటే రాష్ట్ర వ్యాప్త ఆందోళనలకు పిలుపునిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు టి. సత్య ప్రసాద్, ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్. బాల కృష్ణ,శివకుమార్, రాష్ట్ర సమితి సభ్యులు షేక్ మహమూద్, కళ్యాణ్,మధుకర్, వెంకటేష్, రాజ్ కుమార్, రంజిత్ పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపు కోసం కృషి చేయండి

- సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన పూజల హరికృష్ణ



సిద్ధిపేట బ్యూరో, సెప్టెంబర్ 17 (జనంసాక్షి) : రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించా రని సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ తెలిపారు. హైదరాబాద్ లో మంగళవారం రోజు మల్కాజిగిరి మాజీఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు తో కలిసి సీఎం రేవంత్ రెడ్డి సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పూజల హరికృష్ణ మాట్లాడుతూ సిద్దిపేట జిల్లాలో కాంగ్రెస్ పార్టీలో గత కొంత కాలంగా జరుగుతున్న పరిణామాలపై సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లినట్లు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి, స్పందిస్తూ పార్టీలో అంతర్గత విభేదాలపై పార్టీ చూసుకుంటుందని అవేమీ పట్టించుకోవద్దని అండగా తాను నిలబడతానని చెప్పారు అని హామీనిచ్చారని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి, ఇచ్చిన స్ఫూర్తితో పార్టీ బలోపేతం స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపు లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు.

# గ్రీన్‌హిల్స్‌లో బ్రిడ్జి అవసరం



కూకట్‌పల్లి, సెప్టెంబర్ 16 (జనంసాక్షి) : గ్రీన్‌హిల్స్ రోడ్డులోని రెయిన్‌బో విస్టాస్ రాక్ గార్డెన్, మెరినా స్కై, రెయిన్‌బో విస్టాస్ ఫేజ్–1 అపార్ట్‌మెంట్ సంఘాలు కలిసి శాసనసభ్యుడు మాదవరం కృష్ణారావును కలిశాయి. పాదచారుల భద్రత కోసం రోడ్డుపై ఫుట్ ఓవర్ బ్రిడ్జి, అలాగే రంగదాముని మార్గం%–%మాధాపూర్ మధ్య ఫ్లై ఓవర్ నిర్మాణం చేపట్టాలని వారు కోరారు. దాదాపు 15 వేల మంది నివసిస్తున్న ఈ ప్రాంతంలో ప్రతిరోజు వేలాది మంది రాకపోకలు సాగిస్తున్నారని, ప్రమాదాల భయం ఉందని సంఘాలు వివరించాయి. దీనిపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందిస్తూ తక్షణ చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

# జిల్లాలో ఆర్టీఏ అధికారుల విస్తృత తనిఖీలు

- పలు వాహనాలపై కేసులు నమోదు
- జిల్లా రవాణా శాఖ అధికారి వెంకటేశ్వరరావు

గద్వాల నడిగడ్డ, సెప్టెంబర్ 16 (జనం సాక్షి) : జోగులాంబ గద్వాల జిల్లా వ్యాప్తంగా విస్తృత తనిఖీలు నిర్వహించి అనుమతులు, సరైన పత్రాలు లేని వాహనాలపై కేసులను నమోదు చేసినట్లు జిల్లా రవాణా శాఖ అధికారి టి. వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ తనిఖీల్లో మొత్తం 8 స్కూల్ బస్సులు కలిపి మొత్తం 36 ప్రైవేట్ వాహనాలపై కేసులు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. జిల్లాలోని తమ టీం రెండు భాగాలుగా విడిపోయి అలంపూర్, మల్దకల్ మండలాల్లో ప్రత్యేక బృందాలుగా అధికారులు తనిఖీలు చేపట్టారనీ,మొదటి బృందానికి మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ రాములు నేతృత్వం వహించగా, రెండవ బృందానికి అసిస్టెంట్ మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ సాయి శృతి ప్రాతినిధ్యం వహించారనీ అన్నారు. ఈ కార్యక్రమంలో మరో ఆరుగురు అసిస్టెంట్ మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్లు కూడా పాల్గొని వాహనాల పత్రాలు, అనుమతులు పరిశీలించారనీ అన్నారు.




ప్రయాణాల సమయంలో వాహనదారులు సరైన పత్రాలు,అనుమతులు, ఇన్సూరెన్స్,ఫిట్నెస్ సర్టిఫికెట్,డ్రైవింగ్ లైసెన్స్ వంటి అవసరమైన అన్ని డాక్యుమెంట్లు తమతో కలిగి ఉండాలని సూచించారు. ఇవి లేని పక్షంలో వాహనదారులపై జరిమానాలు, కేసులు తప్పవని,భద్రత కోసం కట్టుదిట్టమైన చర్యలు ప్రత్యేకించి విద్యార్థులను తరలించే స్కూల్ బస్సుల విషయంలో నిర్లక్ష్యం అంగీకారముకాదని, పిల్లల ప్రాణాలకు ముప్పు కలిగే విధంగా నిర్లక్ష్యంగా నడుపుతున్న బస్సులపై కఠిన చర్యలు తీసుకుంటామని, ప్రైవేటు స్కూల్ బస్సులలో తమ సిబ్బంది స్కూల్ పిల్లలకు డ్రైవర్ బస్సును సరిగా నడపకపోతే ,మీకు ఏమైనా ఇబ్బందులు కలిపితే మీ తల్లిదండ్రులకు చెప్పాలని పిల్లలకు సూచనలు ఇస్తున్నట్లు, బస్సు డ్రైవర్లు ఇలాంటి జాగ్రత్తగా నడిపిన పిల్లల తల్లిదండ్రులు తమకు తెలియజేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని,భవిష్యత్తులో మరింత కఠినంగా తనిఖీలు జరుపుతామని, వాహనదారులు జాగ్రత్తలు పాటించి,అన్ని రకాల పత్రాలను సమకూర్చుకోవాల్సిన అవసరం ఉందని, వాహనాలకు సంబంధించిన ఎలాంటి పత్రాలు లేకపోయినా వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని, వారిపై చట్టపరమైన కేసులు నమోదు చేయడంతో పాటు,సరైన పత్రాలు లేక రోడ్డుపై ఎక్కిన అది నేరమవుతుందని సరైన పత్రాలను సమకూర్చుకొని రోడ్డుపైకి రావాలని అలా చేయని వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని వాహనదారులకు జిల్లా రవాణా శాఖ అధికారి వెంకటేశ్వర్లు హెచ్చరించారు.

## హైవే అధికారులలో చలనం

- జనం సాక్షి వరుస కథనాల ఎఫెక్ట్
- రెండు ప్రాణాలు పోతే గాని తెలియదా..
- అధికారుల దిద్దుబాటు చర్యలు ప్రారంభం..
- ప్రమాదాలు జరగకుండా ఇనప కంచెల తొలగింపు






పెనుబల్లి, సెప్టెంబర్ 16 (జనం సాక్షి) : ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలం భద్రాచలం- విజయవాడ జాతీయ రహదారి పై యూటర్న్ నుండి పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రికి, ఉన్నత పాఠశాలకు వెళ్లే సమయంలో జరిగే వరుసగోర రోడ్డు ప్రమాదాలపై జనం సాక్షి పత్రికలో వచ్చిన కదనాలకు మంగళవారం హైవే అధికారుల్లో చలనం కలిగించింది, రోడ్డు ప్రమాద నివారణ చర్యలు ప్రారంభించారు. పెనుబల్లి మండల కేంద్రం జాతీయ రహదారిపై తరచూ ప్రమాదాలు జరిగే యూ టర్న్ వద్ద ఇనపకంచెలను తొలగిస్తున్నారు,రెండు ప్రాణాలు మరికొందరికి అంగవైకల్యం జరిగాక కానీ అధికారుల్లో చలనం కలగలేదు. నష్ట నివారణ కోసం దిద్దుబాటు చర్యలు మొదలుపెట్టారు,గౌరారం (ఉప్పలచలక) వద్ద గల టోల్ ప్లాజా కాంట్రాక్టర్ పరిధిలోకి ఈ రహదారి నిర్వహణ వస్తుంది, జాతీయ రహదారి నుంచి పెనుబల్లి ప్రభుత్వాసుపత్రికి, ఉన్నత పాఠశాలకు వెళ్లే రెండు రహదారుల వద్ద యూ టర్న్ ఏర్పాటు చేశారు. వన్ వే కోసం జాతీయ రహదారిని విభజించడానికి డివైడర్ల మీద ఇనుప కంచెను ఏర్పాటు చేశారు, ఇనపకంచలోని సువ్వల మధ్య ఉండే చిన్న ఖాళీలు వాహనదారులకు నల్లగా కనిపించడం వల్ల రెండో వైపున ఉండే వాహనాలు కనిపించవు,దీనివల్లే ఈ యూటర్న్ వద్ద అయోమయంతో ఈ ఏడాది అనేక ప్రమాదాలు సంభవించాయి,ఒక పాఠశాల విద్యార్థి, మరో వ్యక్తి ఇటీవలే ఈ యూటర్న్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదాల్లో మరణించడం, సోమవారం జరిగిన ప్రమాదంలో ఒక వ్యక్తి కాలు విరగడంతో ప్రజల్లో తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తమయ్యాయి,ఇనప కంచల వల్లే ప్రమాదాలు జరుగుతున్నాయి వాటిని తొలగించకపోతే తీవ్ర పరిణామాలుంటాయని హెచ్చరికలు చేశారు,జనం సాక్షి పత్రికలో లో గత ఏప్రిల్ 11న రోడ్డు క్రాసింగ్ వద్ద జరిగే ప్రమాదాలకు చిత్రం అవుతున్న బ్రతుకులు అనే కథనం, ఆగస్టు 21న రోడ్డు ప్రమాదాలు తగ్గించేది ఎలా, సెప్టెంబర్ 15న రోడ్డు ప్రమాదనివారణ చర్యలు చేపట్టాలంటే మరిన్ని ప్రాణాలు పోవాలా? అనే కథనాలు రావడంతో హైవే అధికారులలో చలనం రావడం జరిగింది. దీంతో మంగళవారం ప్రమాద ప్రమాదం జరిగిన ప్రదేశంలో ఇనుపకంచెలను తొలగించి యూటర్న్ ప్రదేశాన్ని విశాలంగా చేసేందుకు పనులు ప్రారంభించారు.

## విద్యా ప్రమాణాలు పెంపొందించేలా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలి

- జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్ 16 (జనం సాక్షి) : మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని మిని సమావేశ మందిరంలో సంబంధిత శాఖల విద్యా శాఖ,ఇంటర్మీడియట్ విద్య,సంక్షేమ,గురుకుల పాఠశాలల అధికారులతో అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ,గురుకుల పాఠశాలలు,వసతి గృహాల్లో మౌలిక వసతులు కల్పించాలని అన్నారు. మౌలిక వసతులు టాయిలెట్ లు,విద్యుత్,త్రాగు నీరు సౌకర్యం తదితర కనీస సౌకర్యాలు అవసరం ఉంటే ప్రతిపాదనలు పంపించాలని ఆదేశించారు. విద్యాసంస్థల్లో ప్రవేశాల పై చర్చించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, జిల్లా విద్యాశాఖ అధికారి ప్రవీణ్ కుమార్, జిల్లా ఇంటర్మీడియట్ అధికారిణి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వెల్ఫేర్ అధికారులు, ఎంఈవో లు, ప్రిన్సిపల్స్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ దవాఖానాలకు సుస్తి..

- పేదలకు అందని వైద్యం
- వైద్య సిబ్బందికి జీతాలు కరువు

బిచ్కుంద, సెప్టెంబర్ 16 (జనంసాక్షి) : కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గ వైద్యరంగంలో అతలాకుతలం పరిస్థితి నెలకొంది, ముఖ్యంగా ప్రభుత్వ రంగంలో వైద్యులు, సిబ్బంది కొరత, అందని వైద్య సేవలు, మరియు కొన్నిసార్లు వైద్యులకు అందని జీతాలు వంటి సమస్యలున్నాయి. గ్రామీణ మరియు మండల ప్రాంతాల్లో ఈ సమస్యలు మరింత తీవ్రంగా ఉన్నాయి, ఇక్కడ ప్రభుత్వం ఖర్చులు పెంచినా ప్రజలకు వైద్యం అందనంత దూరంగా ఉంటోంది. అనేక ప్రభుత్వ ఆసుపత్రుల్లో, ముఖ్యంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వైద్యులు, స్టాఫ్ నర్సులు, మరియు ఇతర సిబ్బంది కొరత తీవ్రంగా వేధిస్తోంది.

### అందని వైద్యం...

జుక్కల్ నియోజకవర్గంలోని బిచ్కుంద మున్సిపాలిటీతో పాటు దాదాపు అన్ని మండల కేంద్రాల్లోని ప్రభుత్వ వైద్యం కూడా ప్రజలకు అందడం లేదు. ఇక గ్రామాలలో అయితే ప్రత్యేకముగా చెప్పనక్కర్లేదు. సిబ్బంది కొరత మరియు మౌలిక సదుపాయాల లోపం వల్ల ప్రభుత్వ ఆసుపత్రులు పేదలకు అందనంత దూరంగా మారుతున్నాయి. గ్రామాలలో ప్రజలకు వైద్య సేవలు విస్తరించడానికి ప్రభుత్వం ప్రయత్నించినప్పటికీ, అక్కడ వైద్యం అందని ద్రాక్షగానే మిగిలిపోతోంది. జుక్కల్ నియోజకవర్గంలోని బిచ్కుంద మున్సిపాలిటీతో పాటు దాదాపు అన్ని మండల కేంద్రాల్లోని ప్రభుత్వ వైద్యం కూడా ప్రజలకు అందడం లేదు. ఇక గ్రామాలలో అయితే ప్రత్యేకముగా చెప్పనక్కర్లేదు.

### వైద్య సిబ్బందికి జీతాలు కరువు...

కాగా ప్రభుత్వ ఆసుపత్రిలో పని చేస్తున్న ఫార్మసిస్టులకు, ల్యాబ్






టెక్నికల్ లకు మరియు ఔట్ సోర్స్ విధానంలో పని చేస్తున్న డాక్టర్లకు సైతం ఐదారు నెలల నుండి జీతాలు రావడం లేదు. జిల్లా వైద్యశాఖ అధికారి డీఎం అండ్ హెచ్ వో, జిల్లా కలెక్టర్, హైదరాబాద్ ప్రణాళిక శాఖ డైరెక్టర్ ఆఫ్ హెల్త్ మరియు తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ వెంటనే స్పందించి సమస్యకు పరిష్కారం చూపాలని అటు వైద్య సిబ్బంది మరియు ఇటు ప్రజలు కోరుతున్నారు.

# కమ్యూనిస్టులు పేద ప్రజలకు అండ..!

- వారి పోరాటమే సంస్కరణలు, పథకాల అమలు
- ప్రజా పాలనలో నిర్మాణాత్మక సహకారం అందించాలి
- నీటిపారుదల మరియు పౌరసరఫరాల శాఖ
- మంత్రి నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి




కోదాడ, సెప్టెంబర్ 16 (జనం సాక్షి) : కమ్యూనిజం సమాజంలో అంతర్భాగమని, కమ్యూనిస్టుల పోరాట ఫలితంగానే దేశంలో మరియు రాష్ట్రాలలో అనేక సంస్కరణలు, అనేక పథకాలు ప్రవేశపెట్టి ప్రజలకు అందుబాటులోకి వచ్చాయని అందువల్ల ప్రస్తుత పరిస్థితులలో ప్రభుత్వానికి నిర్మాణాత్మక సహకారం కమ్యూనిస్టులు అందించాలని నీటిపారుదల మరియు పౌరసరపరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం కోదాడలో కాశి నాథం ఫంక్షన్ హాల్ లో జరిగిన మాజీ పార్లమెంటు సభ్యుడు, దివంగత సిపిఐ అగ్రనాయకుడు సురవరం సుధాకర్ రెడ్డి సంతాప సభకు ముఖ్య అతిథిగా హాజరైనారు, అనంతరం వారు మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ జిల్లాలో అనేక ఎత్తిపోతల పథకాలను ప్రభుత్వమే నిర్వహించాలని దశాబ్దాల తరబడి కమ్యూనిస్టులు చేస్తున్న పోరాట ఫలితంగానే జిల్లావ్యాప్తంగా అనేక లిఫ్టు పథకాలు రైతాంగానికి అందుబాటులోకి వచ్చాయని ఇవ్వాళ తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతులపై భారం పడకుండా ప్రభుత్వమే లిఫ్టులు నిర్వహిస్తుందని ఆయన పేర్కొన్నారు. కోదాడ ,హుజూర్ నగర్ నియోజకవర్గాలు తనకు రెండు కండ్లు లాంటివి వాటి అభివృద్ధి లక్ష్యంగా రాష్ట్ర లోనే ఈ రెండు నియోజకవర్గాలని అభివృద్ధి పదములో ముందంజలో ఉంచుతానని ఆయన ఈ సందర్భంగా ప్రకటించారు. సిపిఐ పార్టీ జాతీయ కమిటీ సభ్యుడు మునుగోడు మాజీ శాసనసభ్యులు సూర్యాపేట జిల్లా సిపిఐ ఇన్చార్జి పల్లా వెంకటరెడ్డి మాట్లాడుతూ, సురవరం సుధాకర్ రెడ్డి జీవితం అత్యంత ఆదర్శనీయమని ఆయన ఆదర్శకమ్యూనిస్టు అని తన యావత్ జీవితం కమ్యూనిస్టు పార్టీ అభివృద్ధి కోసం అంకితం చేశాడని పేద మధ్యతరగతి ప్రజల కోసం రైతాంగం వ్యవసాయ కూలీల సమస్యల పరిష్కారం కొరకు నిరంతరం తప్పించేవారని ఆయన మననం చేసుకున్నారు. సమావేశానికి జిల్లా సిపిఐ కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించగా నల్లగొండ పార్లమెంటు సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎమ్మెల్సీ నెల్లికట్టు సత్యం, గన్నా చంద్రశేఖర్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, బొమ్మగాని ప్రభాకర్, మేకల శ్రీనివాసరావు, బద్దం కృష్ణారెడ్డి, బత్తినేని హనుమంతరావు, డి ధనుంజయ నాయుడు, పుస్తెల సృజన, మండవ వెంకటేశ్వర్లు, సాయబెల్లి యల్లావుల రాములు ,పుస్తెల నారాయణరెడ్డి, కంబాల శ్రీనివాస్, గుండు వెంకటేశ్వర్లు ,దేవరం మల్లీశ్వరి, బద్దం భద్ర రెడ్డి, అల్తాఫ్ హుస్సేన్, ఎస్.కె లతీఫ్, కొప్పోజు సూర్యనారాయణ, రెమిడాల రాజు, కొండ కోటయ్య, చిలక రాజు శ్రీను, ఉప్పతల కోటమ్మ, పిల్లుట్ల కనకయ్య శ్రీనివాస్ ,పాల్గొన్నారు.

## పోలీసులు ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలి



టేకులపల్లి, సెప్టెంబర్ 16 (జనంసాక్షి) : ప్రజలు, ఫిర్యాదుదారులతో పోలీసులు మర్యాదపూర్వ ప్రవర్తించాలని, ఫిర్యాదుదారులకు తక్షణ న్యాయం అందించాలని ఇల్లందు డిఎస్పి ఎన్.చంద్రబాను సూచించారు. టేకులపల్లి మండలం లోని సర్కిల్ పరిధిలో గల బోడు పోలీస్ స్టేషన్‌ను మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా స్టేషన్ రికార్డులు, సిబ్బంది పనితీరును పరిశీలించి,వివిధ విభాగాలలో జరుగుతున్న కార్యకలాపాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ పోలీసు సిబ్బంది ఎల్లప్పుడూ ప్రజల సమస్యలను శీఘ్రంగా పరిష్కరించాలనీ,స్టేషన్ పరిధిలో శాంతి, భద్రత లను కాపాడే క్రమంలో మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ప్రజలతో మర్యాద పూర్వకంగా ప్రవర్తించి, ఫిర్యాదుదారులకు తక్షణ న్యాయం అందించాలన్నారు. నేరాలను అరికట్టేందు కు సీసీ కెమెరాలు, మరింత బలోపేతం చేయాలని ఆదేశించారు. మహిళలు, వృద్ధులు, పిల్లల భద్రత పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించడంతో పాటు నేర నియంత్రణ,చట్ట సువ్యవస్థ పరిరక్షణలో ప్రతి ఒక్కరు కట్టుదిట్టంగా పనిచేయాలని సూచించారు. అలాగే స్టేషన్ ప్రాంగణం శుభ్రత, క్రమశిక్షణ, రికార్డుల నిర్వహణలో ఎప్పటికప్పుడు శ్రద్ధ వహించాలని సూచించారు. ప్రజలకు న్యాయం అందించే దిశగా ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది కృషి చేయాలని కోరారు. డీఎస్పీ సందర్శనలో టేకులపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ బత్తుల సత్యనారాయణ పాల్గొన్నారు.

## విపణి




# రోజుకు వెయ్యి బుకింగ్స్.. లాంచ్‌కు ముందే ఫుల్ డిమాండ్

**జనంసాక్షి:**ఆటోమొబైల్ దిగ్గజం మారుతీ సుజుకీ ఇండియా సరికొత్త ఎస్‌యూవీ విక్టోరిస్ లాంచ్ చేసింది. దీని ధర రూ. 10.5 లక్షల నుంచి రూ. 19.99 లక్షలు (ఎక్స్‌షోరూం). ఈ కారు హైబ్రిడ్, ఫోర్ వీల్ డ్రైవ్, సీఎన్‌జీ, స్మార్ట్ హైబ్రిడ్ తదితర 21 వేరియంట్స్‌లో లభిస్తుంది. బుకింగ్స్ ప్రారంభమైనప్పటి నుంచి రోజుకు 1,000 చొప్పున వస్తున్నాయని కంపెనీ సీనియర్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పార్థో బెనర్జీ చెప్పారు. ఇప్పటివరకు 10,000 బుకింగ్స్ వచ్చాయని వివరించారు. సెప్టెంబర్ 22 నుంచి విక్టోరిస్ అమ్మకాలు ప్రారంభమవుతాయని తెలుస్తోంది. మిడ్-సైజ్ ఎస్‌యూవీ మార్కెట్లో అగ్రగామిగా నిలవాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నట్లు వివరించారు. 2025 ఆర్థిక సంవత్సరంలో మిడ్ సైజ్ ఎస్‌యూవీలు 10 లక్షలు అమ్ముడవగా, 1.94 లక్షల యూనిట్లతో హ్యుందాయ్ మోటార్ ఇండియా క్రెటా అగ్రగామిగా ఉంది.

## 'ఒక్క క్లిక్‌తో ఖాతా ఖాళీ..

### అకౌంట్‌లోని డబ్బు మాయం

**జనంసాక్షి:**సామాజిక మాధ్యమాల్లో ట్రెండ్ అవుతున్న టెక్నాలజీలను ఆసరాగా తీసుకుని సైబర్ నేరస్థులు సామాన్య ప్రజలను టార్గెట్ చేసే వీలుందని ఐపీఎస్ అధికారి వీసీ సజ్జనార్ తన ఎక్స్ ఖాతా వేదికగా హెచ్చరించారు. ఇటీవల జెమిని నానో బనానా మోడల్ వైరల్ అవుతున్న నేపథ్యంలో ఆయన ఈమేరకు హెచ్చరికలు జారీ చేయడం గమనార్హం. గూగుల్ గత నెలలో జెమిని యాప్‌కు 'నానో బనానా' సంబంధించిన ఏఐ ఇమేజ్ ఎడిటింగ్ టూల్‌ను విడుదల చేసింది. నానో బనానా లాంచ్ అయిన కొన్ని రోజుల్లోనే జెమిని యాప్ 10 మిలియన్ డౌన్‌లోడ్‌లను దాటింది. 3%ణ% బొమ్మలను సృష్టించడానికి ఇది చాలా ఉపయోగకరంగా మారింది. ఇప్పటి వరకు ఈ టూల్ 200 మిలియన్ల కంటే ఎక్కువ ఫొటోలను సృష్టించింది. వేగం, కచ్చితత్వంలో ఇది చాట్‌జీపీటీ, మిడ్‌జర్నీ వంటి ప్రత్యర్థులకంటే ముందు ఉంది. దీంతో ఇది ప్రపంచ వ్యాప్తంగా వైరల్ అవుతోంది. సినీతారలు, రాజకీయ నాయకులు, పెంపుడు జంతువులను సైతం ఈ ట్రెండింగ్ ఏఐను ఉపయోగించి అద్భుతంగా రూపొందించుకుంటున్నారు. ప్రస్తుతం నానో బనానా 5 ప్రాంప్ట్‌లలో అందుబాటులో ఉంది.

# దూసుకెళ్లిన సూచీలు

## ఒక రోజు విరామం తర్వాత లాభపడ్డ షేర్ మార్కెట్

**ముంబయి,జనంసాక్షి:** భారత్- అమెరికా మధ్య వాణిజ్య చర్చల్లో పురోగతి, అమెరికా ఫెడ్ 25 బేసిస్ పాయింట్ల మేర వడ్డీ రేటు తగ్గిస్తుందన్న అంచనాలతో దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు నేడు రాణించాయి. ఆసియా మార్కెట్‌ల నుంచి సానుకూల సంకేతాలు, డాలరుతో రూపాయి మారకం విలువ బలపడడం కూడా కలిసొచ్చింది. దీంతో ఒకరోజు స్వల్ప విరామం తర్వాత సూచీలు మళ్లీ లాభాల బాట పట్టాయి. సెన్సెక్స్ దాదాపు 600 పాయింట్ల మేర లాభపడగా.. నిఫ్టీ 25,200 ఎగువన ముగిసింది. సెన్సెక్స్ ఉదయం 81,852.11




పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 81,785.74) లాభాల్లో ప్రారంభమైంది. రోజంతా అదే ఒరవడి కొనసాగింది. ఇంట్రాడేలో 82,443.48 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 594.95 పాయింట్ల లాభంతో 82,380.69 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 169.90 పాయింట్ల లాభంతో 25,239.10 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 88.05గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో ఏషియన్ పెయింట్స్, బజాజ్ ఫైనాన్స్ షేర్లు మినహా మిగిలిన అన్ని షేర్లూ లాభాల్లో ముగిశాయి. కోటక్ మహీంద్రా, ఎల్‌అండ్‌టీ, మహీంద్రా అండ్ మహీంద్రా, మారుతీ సుజుకీ, భారతీ ఎయిర్‌టెల్ ప్రధానంగా లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 67.28 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 3697 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

## గుడ్ల ధరలు

| హైదరాబాద్ | వరంగల్ |
| --- | --- |
| ₹ 5.42 | ₹ 5.47 |

### బంగారం ధరలు (10 గ్రాములు)

హైదరాబాద్

| | |
| --- | --- |
| ₹ 1,02,600 (22 క్యారెట్లు) | ₹ 1,11,930 (24 క్యారెట్లు) |

### వెండి ధరలు (కేజీ)

హైదరాబాద్

₹ 1,44,000

# భారత్‌లోనే అతిపెద్ద రీసైక్లింగ్ వ్యవస్థ


## 2025 నాటికి రెండు కోట్ల వాహనాలు: సీపీసీబీ అంచనా

**జనంసాక్షి:**నిర్దిష్ట వయసు దాటిన వాహనాలను ప్రజా రహదారులపై నడపడం నిషిద్ధం. ఇలాంటి వాహనాలను స్క్రాపేజ్ సెంటర్లకు తరలించాలని ప్రభుత్వం పలుమార్లు వెల్లడించింది. దీనికోసం స్క్రాపేజ్ సెంటర్లు కూడా పుట్టాయి. ఈ సెంటర్లలో పాత వాహనాలను తుక్కు చేసి.. రీసైక్లింగ్ చేస్తారు. రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ గణాంకాల ప్రకారం.. భారతదేశంలో 20 ఏళ్లు పైబడిన లైట్ వెయిట్ మోటర్ వాహనాలు 51 లక్షలు, 15 ఏళ్లు పైబడినవి 34 లక్షలు ఉన్నట్లు తెలుస్తోంది. అంతే కాకుండా.. సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ (సీపీసీబీ) అంచనాల ప్రకారం.. 2025 నాటికి దేశవ్యాప్తంగా 2 కోట్ల పైచిలుకు వాహనాల జీవితకాలం ముగియనుంది. వీటన్నింటిని అలాగే వదిలేస్తే.. అవి మనుషుల ఆరోగ్యాన్ని దెబ్బతీయడం మాత్రమే కాకుండా.. గాలి, నీరు, మట్టిని కూడా కాలుష్యం చేస్తాయి. కాబట్టి వీటన్నింటినీ రీసైక్లింగ్ చేయాల్సిన అవసరం ఉంది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 60 రిజిస్టర్డ్ వెహికల్ స్క్రాపింగ్ సౌకర్యాలు.. 75 ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్లు ఉన్నట్లు తెలుస్తోంది. దేశంలో స్క్రాపింగ్ విధానం సవ్యంగా అమలు కావడానికి.. ప్రభుత్వం జీఎస్టీ తగ్గించింది. దీంతో స్క్రాప్ కొనుగోలు చేసే కంపెనీలు చెల్లించాల్సిన జీఎస్టీ తగ్గింది. ఇది రీప్లేస్‌మెంట్ వ్యయాల భారాన్ని తగ్గించేందుకు, పర్యావరణహితమైన విధానాలను ప్రోత్సహించేందుకు తోడ్పడుతుంది. ఆసియాలోనే అగ్రగామి సర్క్యులర్ ఎకానమీ, సస్టైనబిలిటీ సొల్యూషన్స్ సంస్థ రీ సస్టైనబిలిటీ లిమిటెడ్ (ఆర్‌ఈఎస్‌ఎల్) రీ కార్మ భారత్‌లోనే అతి పెద్ద ఎండ్-ఆఫ్-లైఫ్ వెహికల్ (ఈఎల్‌వీ) రీసైక్లింగ్ వ్యవస్థగా ఆవిర్భవించింది. ఢిల్లీ ఎన్‌సీఆర్ జార్ఝర్‌లోని రిలయన్స్ మోడల్ ఎకనమిక్ టౌన్‌షిప్‌లో గల రీ కార్మ ఫ్లాగ్‌షిప్ అధునాతన కేంద్రం ఏడాదికి 30,000 కంటే ఎక్కువ వాహనాలను (ప్యాసింజర్ కార్లు, వాణిజ్య వాహనాలు, ఎర్త్‌మూవింగ్ ఎక్విప్‌మెంట్ మొదలైనవి) తుక్కు చేస్తోంది. ఈ హబ్ కాకుండా, రీ కార్మ దేశవ్యాప్తంగా తమ ఫ్రాంచైజీ, భాగస్వాముల నెట్‌వర్క్ ద్వారా కార్యకలాపాలు సాగిస్తోంది.

# మళ్లీ తెరపైకి పని గంటల వివాదం

- **నెటిజన్లు ఫైర్!**

**జనంసాక్షి:**వారానికి 72 గంటల పని వాదనలు సద్దుమణిగాయి అనుకునేలోపే.. మళ్లీ ఈ వివాదం తెరమీదకు వచ్చింది. ఏఐ స్టార్టప్ మెర్కోర్‌లో పనిచేస్తున్న భారతీయ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్..వారానికి 72 నుంచి100 గంటలు పనిచేసిన తన అనుభవాన్ని పంచుకున్న తర్వాత ఇది చర్చకు దారితీసింది. మైక్రోసాఫ్ట్ మాజీ ఉద్యోగి ప్రణవ్ మెహతా.. అన్ని కాలాలలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న కంపెనీ అని అభివర్ణిస్తూ, వారానికి 72 గంటల పని అంటే మొదట్లో కొంత భయంగా అనిపించవచ్చు. అప్పుడప్పుడు ఇది 100 గంటలకు కూడా విస్తరిస్తుందని పేర్కొన్నాడు. వారానికి 40 గంటల పని, అనుకున్న లాభాలను అందించదని అన్నారు. మెర్కోర్ సీఈఓ బ్రెండన్ ఫుడీ చేసిన పోస్ట్‌కు ప్రతిస్పందనగా మెహతా ఈ వ్యాఖ్యలు చేశారు. మెర్కోర్ సీఈఓ బ్రెండన్ ఫుడీ.. కంపెనీ ఆదాయం 17 నెలల్లోనే 1 నుంచి 500 మిలియన్లకు పెరిగింది. దీనిని ఎప్పటికప్పుడు వేగంగా అభివృద్ధి చెందుతున్న కంపెనీ అని పేర్కొన్నాడు. కంపెనీ ఇప్పుడు 10 బిలియన్ డాలర్ల విలువను



లక్ష్యంగా పెట్టుకుంది. వారానికి 72 గంటల పనిపై ప్రణవ్ మెహతా చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో కొంత వ్యతిరేకతకు దారితీశాయి. చాలా మంది సోషల్ మీడియా వినియోగదారులు అధిక పని గంటలను కీర్తించడాన్ని విమర్శించారు. ఇంత ఎక్కువ గంటలు పనిచేయడం వెనుక ఉన్న మనస్తత్వాన్ని ఒకరు ప్రశ్నించగా.. ఎక్కువ పనిగంటలు వల్ల తలెత్తే ఇబ్బందులను గురించి పట్టించుకోరా, మీ ఉద్దేశం ఏమిటి? అని మరొకరు అన్నారు.




## కీ చెయిన్ కెమెరా..

టెక్నాలజీ పెరుగుతున్న కొద్దీ వస్తువుల పరిమాణంలో, అందుకు ఉపయోగించే పరికరాల్లో మార్పులొస్తున్నాయి. గతంలో పెద్ద రూమ్ సైజ్‌లో ఉండే కంప్యూటర్ ఇప్పుడు మడిచి జేబులో పెట్టుకునేంత సైజ్‌లోకి మారిపోయింది. సాంకేతిక విభిన్న విభాగాల్లో భారీ మార్పులు తీసుకొస్తోంది. ఇది కెమెరా తయారీ పరిశ్రమలోనూ విశేష మార్పులకు నాంది పలికింది. గతంలో సూట్‌కేస్ సైజ్‌లో ఉండే కెమెరాలు టెక్నాలజీ సాయంతో ప్రస్తుతం 'కీ చెయిన్' సైజ్‌లోకి వచ్చేశాయి. అవును.. కేవలం 30 గ్రాముల బరువుండే కెమెరాను కొడాక్ కంపెనీ 'చార్మెరా' పేరుతో ఇటీవల ఆవిష్కరించింది. దీని ధర కేవలం 30 డాలర్లు(సుమారు రూ. 2,500). రిటైలర్‌ను అనుసరించి ధరలో మార్పులుంటాయని గమనించాలి.

# అమెరికా-పాక్ స్నేహబంధం..

- **వచ్చేవారం ట్రంప్‌తో షరీఫ్ భేటీ..?**

**వాషింగ్టన్,జనంసాక్షి:**అమెరికా, పాకిస్థాన్ రోజురోజుకూ చేరువవుతున్నాయి. దానికి తగ్గట్టే పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్, ఆర్మీ చీఫ్ ఆసిం మునీర్ అగ్రరాజ్యంలో పర్యటించనున్నారు. వచ్చేవారం అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో భేటీ కానున్నారని సమాచారం. సెప్టెంబర్ 25న వారి మధ్య చర్చలు జరగనున్నాయని పాక్ మీడియా కథనం పేర్కొంది అమెరికాలో ఐరాస సభ్య దేశాల ప్రతినిధుల అత్యున్నత స్థాయి సమావేశాలు ఈ నెల 23 నుంచి 29 వరకు జరగనున్నాయి. ఈ క్రమంలోనే యూఎస్, పాక్ నేతల మధ్య భేటీ జరగనుందని సమాచారం. దాయాది దేశంలో సంభవించిన వరదలు, ఖతార్‌పై ఇజ్రాయెల్ దాడుల గురించి వారు చర్చించే అవకాశం ఉంది. అలాగే భారత్-పాక్ మధ్య ఉన్న దౌత్యపరమైన ఉద్రిక్తతలు చర్చకు రానున్నట్లు తెలుస్తోంది. అయితే ఈ పర్యటనపై



ఎలాంటి అధికారిక ప్రకటనా రాలేదు. పాక్ ఆర్మీ చీఫ్ ఆసిం మునీర్ అమెరికాలో వరుస పర్యటనలు చేసిన సంగతి తెలిసిందే. ఆపరేషన్ సిందూర్ తర్వాత ట్రంప్ విందులో పాల్గొన్న మునీర్.. తర్వాత రెండు నెలలకే మరోసారి అక్కడకు వెళ్లారు. అమెరికా, పాకిస్థాన్ మధ్య ఉన్న పరస్పర ప్రయోజనాలే వాటిని దగ్గర చేస్తున్నాయి. ఆర్థిక సమస్యలతో కునారిల్లుతున్న ఇస్లామాబాద్‌కు ఐఎంఎఫ్, ప్రపంచ బ్యాంకుల నుంచి సాయం అందాలన్నా, ఫైనాన్సియల్ టాస్క్‌ఫోర్స్ ఆంక్షలను తప్పించుకోవాలన్నా అమెరికా సహకారం కావాలి. బలూచిస్థాన్ తిరుగుబాటుదారులు, తెహ్రీకే తాలిబన్ దాడులను ఎదుర్కొనేందుకూ వాషింగ్టన్ తోడ్పాటు కావాలి. భారత్‌తో దౌత్యపరమైన ఉద్రిక్తతల వేళ.. ఈ అనుబంధం అవసరం అని దాయాది భావిస్తోంది. రష్యా, చైనాల ప్రాబల్యం దృష్ట్యా వాటిని ఎదుర్కోవడానికి అగ్రదేశానికి పాక్ అవసరమవుతుంది. పాక్‌లో అస్థిర పరిస్థితులు నెలకొంటే, అణ్వాయుధాలు ఉగ్రవాదుల చేతుల్లోకి వెళ్లే ప్రమాదముంది. దీన్ని నిరోధించాలన్నా, అణ్వాయుధ టెక్నాలజీ, ముడిపదార్థాలు ఇరాన్‌లాంటి దేశాలకు అందకుండా చూడాలన్నా పాక్ తమ కనుసన్నల్లో ఉండాల్సిందేనని అమెరికా కోరుకుంటోంది. ఇలాంటి కారణాలే రెండు దేశాలను దగ్గర చేస్తున్నాయి. ఆ రెండు దేశాలది స్నేహం కాదని, పక్కా వ్యాపారమని విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తంచేస్తున్నారు.

## బంగారం ధరల తుపాను..

**ఇటీవల కాలంలో స్థిర ఆదాయం సమకూర్చే కమోడిటీ మార్కెట్లపైపు పెట్టుబడిదారులు మొగ్గు చూపుతున్నారు. అందులో భాగంగా బంగారం ధరల్లో మార్పులు వస్తున్నాయని నిపుణులు చెబుతున్నారు. గత కొన్ని రోజులుగా బంగారం ధరలు భారీగా పెరుగుతున్నాయి. సోమవారంతో పోలిస్తే మంగళవారం కూడా బంగారం ధరలు ఊపందుకున్నాయి.**



## ఈ ఏడాది మరో రెండుసార్లు

### ఆర్‌బీఐ రేట్ల కోత..!




**ముంబయి,జనంసాక్షి:**
ఈ ఏడాది అంచనాలకు మించి ఆనందాన్ని ఇచ్చిన రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆ సంతోషాన్ని మరి కొంత కాలం పొడిగించే అవకాశాలు కన్పిస్తున్నాయి. అక్టోబర్, డిసెంబర్‌లో మరోరెండుసార్లు వడ్డీరేట్లలో కోత విధించొచ్చని గ్లోబల్ బ్రోకరేజీ సంస్థ మోర్గాన్ స్టాన్లీ నివేదిక అంచనా వేసింది. ఈ ఏడాది ఇంకా రెండు విడతల్లో జరగనున్న ద్రవ్యపరపతి విధాన సమీక్షల్లో రెపో రేటును 50 బేసిస్ పాయింట్లు (0.5శాతం) తగ్గించే అవకాశం ఉన్నట్లు వెల్లడించింది. 2025-2026 ఆర్థిక సంవత్సరంలో వినియోగదారుల ధరల సూచీ ఆధారిత ద్రవ్యోల్బణం ఆర్‌బీఐ అంచనావేసిన 4 శాతం కంటే దిగువనే నమోదుకావొచ్చని నివేదిక పేర్కొంది. ఆ నేపథ్యమే రానున్న రెండు సమీక్షల్లో కేంద్రబ్యాంక్ వడ్డీ రేట్లు తగ్గించేందుకు వీలు కల్పించనుందని వెల్లడించింది. అలాగే ఇటీవలి జీఎస్టీ సంస్కరణలతో ధరలు తగ్గుతుండటం ఇందుకు దోహదం చేయనుంది. మరో పక్క వడ్డీ రేట్లకు సంబంధించి అమెరికా ఫెడరల్ రిజర్వ్ ఈనెల 17న నిర్ణయం ప్రకటించనుంది. ఈసారి రేట్ల కోత ఉండనుందని అంచనాలున్నాయి. దానిని కూడా ఆర్‌బీఐ పరిగణనలోకి తీసుకోనుందని తెలుస్తోంది. ఈ ఏడాది ఫిబ్రవరి, ఏప్రిల్ సమీక్షల్లో 0.25శాతం చొప్పున కీలక రేట్లను తగ్గించిన ఆర్‌బీఐ.. జూన్‌లో నిర్వహించిన సమావేశంలో ఏకంగా 50 బేసిస్ పాయిం ట్లు తగ్గించిన సంగతి తెలిసిందే. అలా మూడు వరుస సమీక్షల్లో కలిపి రెపోరేటు 1% తగ్గింది. ట్రంప్ టారిఫ్ ప్రకటనలు, అంతర్జాతీయ పరిణామాల నేపథ్యంలో ఆగస్టులో మాత్రం యథాతథంగా 5.5 శాతం వద్దే ఉంచింది. మోర్గాన్ స్టాన్లీ అంచనా ప్రకారం రెండు విడతల్లో 50 బేసిస్ పాయింట్లు తగ్గితే.. రెపో రేటు 5శాతానికి తగ్గే అవకాశాలు ఉంటాయి. ఈ రేటు ఆధారంగా బ్యాంకులు గృహ, వాహన, ఇతర రుణాలపై వడ్డీ రేట్ల సవరిస్తాయి. ఆర్‌బీఐ కల్పించిన ప్రయోజనాన్ని బ్యాంకులు పూర్తిగా తమ ఖాతాదార్లకు బదలాయిస్తే, సామాన్యులకు ఆయా రుణాలపై నెలవారీ కిస్తీల భారం తగ్గుతుంది.

# అతిపెద్ద ముడి చమురు స్టోరేజ్

- **ప్రాజెక్ట్‌కు రూ.5,700 కోట్లు**
- **మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్ సన్నాహాలు**

**జనంసాక్షి:**భారతదేశ ఇంధన మౌలిక సదుపాయాలు పెంచే లక్ష్యంతో మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్ (ఎంఈఐఎల్) చర్యలు చేపట్టింది. కర్ణాటకలోని పాదుర్‌లో రూ. 5,700 కోట్ల వ్యయంతో వ్యూహాత్మక పెట్రోలియం రిజర్వ్ (ఎస్‌పీఆర్) యూనిట్‌ను నిర్మించనున్నట్లు తెలిపింది. దేశంలోని ప్రైవేట్ రంగ సంస్థ ఈ విభాగంలో భారీగా పెట్టుబడులు పెట్టడం ఇదే మొదటిసారి కావడం విశేషం. ఈ చొరవ సాంప్రదాయకంగా ప్రభుత్వ రంగ సంస్థల ఆధిపత్యంలో ఉన్న ఇంధన



భద్రతలో పరివర్తనాత్మక మార్పును సూచిస్తుంది. ఈ ప్రాజెక్ట్ ద్వారా 2.5 మిలియన్ మెట్రిక్ టన్నుల (ఎంఎంటీ) ఎస్‌పీఆర్‌ను నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇది భారతదేశం అత్యవసర ముడి చమురు నిల్వలకు గణనీయంగా దోహదపడుతుందని భావిస్తున్నారు. దేశంలో ప్రస్తుతం ఉన్న 5.33 ఎంఎంటీ వ్యూహాత్మక నిల్వలను పెంచడానికి ఈ సదుపాయం తోడ్పడుతుందని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఇప్పటివరకు ఉన్న నిల్వల ద్వారా పూర్తి సామర్థ్యంతో 8-9 రోజుల జాతీయ ముడి చమురు డిమాండ్‌ను తీర్చవచ్చు. కొత్త స్టోరేజీ అందుబాటులోకి వస్తే మరిన్ని రోజులు ఇంధన భద్రత ఉంటుందని చెబుతున్నారు. ఇది అమలులోకి వస్తే ప్రపంచ సరఫరా అంతరాయాలు, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు లేదా ఊహించని డిమాండ్ పెరిగినా దేశ ఇంధన బఫర్‌కు తోడ్పడుతుంది. ఈ రిజర్వ్‌ను నిర్మించడానికి ఎంఈఐఎల్‌కు ఐదేళ్ల సమయం అవసరం అవుతుందని తెలిపింది. 60 సంవత్సరాల పాటు కంపెనీ దీని నిర్వహణ బాధ్యతలు చేపడుతుంది. ప్రస్తుత ప్రపంచ చమురు ధరల ప్రకారం ఈ కెపాసిటీలో ముడి చమురు నింపే ఖర్చు 1.25 బిలియన్ డాలర్లు (రూ. 11,020 కోట్లు)గా అంచనా వేశారు. దాంతో ఇది భారతదేశ వ్యూహాత్మక పెట్రోలియం మౌలిక సదుపాయాల్లో అతిపెద్ద ప్రైవేట్ రంగ పెట్టుబడిగా నిలిచింది. ఈ స్టోరేజ్ యూనిట్‌ను కంపెనీ నేరుగా నిర్వహించవచ్చు లేదా ఇతర చమురు నిర్వహణ సంస్థలకు లీజుకు ఇవ్వొచ్చు.

**ప్రత్యేకతలు..**

మొదటి ప్రైవేట్ ఎస్‌పీఆర్: ఇంధన నిల్వల్లో ప్రభుత్వ సంస్థల గుత్తాధిపత్యాన్ని వైవిధ్యం చేస్తుంది. పబ్లిక్-ప్రైవేట్ సినర్జీ: జాతీయ భద్రతతో అనుసంధానించిన మౌలిక సదుపాయాల్లో ప్రైవేట్ సంస్థలు పాల్గొనేలా ప్రభుత్వ దృక్పథం మారడాన్ని ప్రతిబింబిస్తుంది. ఇంధన భద్రత: అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా భారతదేశ చమురు నిల్వలకు కీలకంగా మారనుంది.

## ఇక 'కార్టెల్స్'పై ఉచ్చు బిగిస్తాం..

### ట్రంప్ మరో హెచ్చరిక..





**వాషింగ్టన్,జనంసాక్షి:**
అమెరికా అధ్యక్షుడు ట్రంప్ రెండవ దఫా అధికారం చేపట్టినది మొదలు తన పాలనలో వినూత్న మార్పులు తీసుకువస్తున్నారు. తాజాగా వెనిజులా నుండి మాదకద్రవ్యాలను తీసుకువెళుతున్నట్లు భావిస్తున్న పడవను లక్ష్యంగా చేసుకుని, అమెరికా సైన్యం దాడి చేసిందని అధ్యక్షుడు ట్రంప్ తెలిపారు. ఆ నౌకలో ముగ్గురు మృతి చెందారని, ఈ తరహా'కార్టెల్స్'ను లక్ష్యంగా చేసుకుని సైనిక దాడులు మరింతగా విస్తరిస్తామని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించారు.

## గాజాలో మారణహోమం

నివేదికలో వెల్లడైన రోజే ఈ దాడులు ప్రారంభం కావడం గమనార్హం. మరోవైపు.. గాజా నగరవ్యాప్తంగా తాజాగా జరిగిన దాడుల్లో 34 మంది ప్రాణాలు కోల్పోయారు. గాజా సిటీ ఆపరేషన్‌లో ప్రధాన దశ ప్రారంభమైందని ఓ ఇజ్రాయెల్ సైనిక అధికారి వెల్లడించారు. శివారు ప్రాంతాల నుంచి నగరం నడిబొడ్డు దిశగా బలగాలు కదులుతున్నాయని తెలిపారు. ఈ నగరంలో దాదాపు రెండు వేల నుంచి మూడు వేలమంది హమాస్ ఉగ్రవాదులు ఉన్నట్లు అంచనా వేశారు. అదేవిధంగా అనేక రహస్య సొరంగాలు కూడా ఉన్నాయని చెప్పారు. ఐడీఎఫ్ ఆపరేషన్‌కు ముందు గాజా సిటీలో దాదాపు 10 లక్షల మందికి పైగా పాలస్తీనా వాసులు నివాసం ఉండేవారు. ఇజ్రాయెల్ సైన్యం వివరాల ప్రకారం ఇప్పటివరకు 3.5 లక్షల మంది నగరం విడిచి వెళ్లారు. ఐరాస అంచనాల ప్రకారం గత నెలలో 2.20 లక్షలమందికి పైగా పాలస్తీనియన్లు ఉత్తర గాజా నుంచి తరలివెళ్లారు. హమాస్ నెట్‌వర్క్ ధ్వంసమే లక్ష్యంగా పెట్టుకున్న ఇజ్రాయెల్ సేనలు.. గాజా సిటీలో భూతల దాడులు ఎన్నిరోజులు కొనసాగుతాయో స్పష్టత ఇవ్వలేదు. దీనికి నెలలు పట్టొచ్చని స్థానిక మీడియా అంచనా వేసింది.

## 'ఆపరేషన్ సిందూర్' దెబ్బతో మసూద్ అజార్ కుటుంబం ముక్కలు

**ఇస్లామాబాద్,జనంసాక్షి:**పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌లో జైషే చీఫ్ మసూద్ అజార్ కుటుంబం తునాతునకలైనట్లు పాకిస్తాన్ జైషే మహమ్మద్ కమాండర్ ఓ బహిరంగ సభలో వ్యాఖ్యానించారు. తాజాగా, పాకిస్తాన్‌లో జరిగిన ఓ సమావేశంలోని వీడియో వైరల్‌గా మారింది. ఆ వీడియోలో జైషే కమాండర్ మసూద్ ఇలియాస్ కాశ్మీరీ భారత బలగాలు వారి రహస్య స్థావరంలోకి చొరబడి వారిపై ఎలా దాడి చేశాయో వివరించాడు. ఉర్దూలో కాశ్మీరీ మాట్లాడుతూ.. 'ఉగ్రవాదాన్ని స్వీకరించి, ఈ దేశ సరిహద్దులను కాపాడటం కోసం మేము ఢిల్లీ, కాబూల్,



కాందహార్‌లతో పోరాడాం. సర్వస్వం త్యాగం చేశాం. కానీ మే 7న బహవల్‌పూర్‌లో భారత బలగాలు మౌలానా మసూద్ అజార్ కుటుంబాన్ని ముక్కలు చేశాయి' అని ఆవేశంతో ఊగిపోతూ మాట్లాడాడు. జమ్మూకశ్మీర్‌లో మినీ స్విట్జర్లాండ్‌గా పేరొందిన పహల్గాంలోని బైసారన్ ప్రాంతంలో ఏప్రిల్ 22 మధ్యాహ్నం పర్యాటకులపై ఉగ్ర ముష్కరులు విచక్షణారహితంగా కాల్పులకు తెగబడ్డారు. ఈ కాల్పుల్లో 26మంది టూరిస్టులు ప్రాణాలు కోల్పోయారు. అయితే, పహల్గాం ఉగ్రదాడికి భారత్ బదులు తీర్చుకుంది. లష్కరే తోయిబా, జైషే ఉగ్రముఠాలే లక్ష్యంగా వాటి స్థావరాలపై బాంబులతో విరుచుకుపడింది. ఆపరేషన్ సిందూర్ పేరుతో జరిపిన మెరుపుదాడులతో ఈ ఉగ్రసంస్థలకు గట్టి దెబ్బ తగిలింది. ముఖ్యంగా బహవల్‌పూర్‌లోని జైషే ప్రధాన కేంద్రాన్ని నేలమట్టం చేసింది. ఆపరేషన్ సిందూర్‌తో జైషే చీఫ్ మసూద్ అజార్ కుటుంబంలోని 10 మందితో పాటు అతడి మరో నలుగురు అనుచరులు మృతి చెందారు. వారితో పాటు జైషే నెంబర్-2గా ఉన్న ముఫ్తీ అబ్దుల్ రవూఫ్ అస్గర్, మౌలానా అమర్ ఇతరుల కుటుంబసభ్యులు కూడా ప్రాణాలు కోల్పోయినట్లు సమాచారం. దాదాపు 600 మంది ఉగ్రవాదుల ఇళ్లు కూడా ఈ క్యాంపస్‌లోనే ఉన్నట్లు తెలుస్తోంది. ఇక ఆపరేషన్ సిందూర్ దెబ్బకు బహవల్‌పూర్‌లోని జైషే ఉగ్రస్థావరాలు చిన్నాభిన్నమయ్యాయి. వాటిని పునర్‌నిర్మించుకునేందుకు పాక్ పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ భారీ ఎత్తున నిధులు కూడా కేటాయించింది. ఈ క్రమంలో ఆపరేషన్ సిందూర్‌లో భారత బలగాలు పీవోకే, పాకిస్తాన్‌లో ఎంతటి బీభత్సం సృష్టించాయో జైషే కమాండర్ మసూద్ ఇలియాస్ కాశ్మీరీ వివరించడం చర్చాంశనీయంగా మారింది.






# మంథనిలో రాజకీయ మంటలు!

## అంబేద్కర్ చుట్టూ నియోజకవర్గ రాజకీయాలు

- మాజీ ఎమ్మెల్యే ఇంటిని ముట్టడించిన కాంగ్రెస్ నాయకులు
- ప్రజల కోసం ప్రాణాలు ఇవ్వడానికైనా మేము సిద్ధమే : పుట్ట శైలజ

**మంథని, సెప్టెంబర్ 16 (జనంసాక్షి) :**

పెద్దపల్లి జిల్లా మంథని నియోజకవర్గంలో రాజకీయం వేడెక్కింది. భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ చుట్టూ స్థానిక రాజకీయాలు తిరుగుతున్నాయి. దీంతో మంథని వైపు అందరిచూపు నెలకొంది. మంథని నియోజకవర్గ కేంద్రంలోని మంథని మాజీ ఎమ్మెల్యే, టిఆర్ఎస్ పార్టీ మంథని నియోజకవర్గ ఇన్చార్జ్ పుట్ట మధు ఇంటిని మంగళవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ముట్టడించారు. మంథని నియోజక వర్గం పరిధిలోని కమాన్‌పూర్ మండలంలోని పెంచికల్ పేట గ్రామంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ చేసి ప్రెస్ మీట్ పెట్టి పుట్ట మధు స్వర్గీయ శ్రీపాదరావుపైన, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు పైన చేసినటువంటి వ్యాఖ్యలకు నిరసనగా పుట్ట మధు ఇంటి ముందు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ధర్నాకు దిగారు. అనంతరం పుట్ట మధు ఇంటి వద్ద నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు పుట్ట మధుకు వ్యతిరేకంగా నినాదాలు చేసుకుంటూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేశారు. అలాగే శ్రీపాదరావు విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా మంథని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అయిలి ప్రసాద్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న, పిఎసిఎస్ చైర్మన్ కొత్త శ్రీనివాస్, మాజీ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎరుకల ప్రవీణ్, మాజీ ఎంపీపీ కొండ శంకర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జ్ ఆరెల్లి కిరణ్ మాట్లాడుతూ.. స్వర్గీయ శ్రీపాద రావుపై మాజీ జెడ్పిటిసి పుట్టమధుకు రాజకీయ బిక్ష పెట్టిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. శ్రీపాద రావు మంథని నియోజకవర్గ అభివృద్ధి కోసం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ ప్రతినిధిగా ఆ పదవికి వన్నె తెచ్చి దేశంలోనే ఒక గొప్ప స్పీకర్‌గా వారు పేర్కొన్నారు. మంథని నియోజకవర్గ ప్రజలు శ్రీపాద రావుని మూడుసార్లు, శ్రీధర్ బాబుని ఐదుసార్లు గెలిపించినట్టు గుర్తుచేశారు. దుద్దిల్ల శ్రీధర్ బాబు నిత్యం ప్రజల్లో ఉంటూ బడుగు బలహీనవర్గాల అభ్యున్నతికి, ఈ ప్రాంత అభివృద్ధి కోసం దళిత బహుజనుల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని అన్నారు. రాబోయే రోజులలో ఈ ప్రాంతంలో శ్రీపాద రావు విగ్రహాలు కూల్చుతామని పుట్ట మధు మాట్లాడటం సిగ్గుచేటని కాంగ్రెస్ నాయకులు మండిపడ్డారు. ఈరోజు ఆయన ఇంటి ముందు ధర్నాకు దిగినం.. రాబోయే రోజుల్లో రోడ్డుమీద తిరగకుండా తరిమికొడతామని హెచ్చరించారు.

**అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించడం తప్పా?**

బారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించడం మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ చేసిన తప్పా అని మంథని మాజీ మున్సిపల్ చైర్మన్, పుట్ట మధు సతీమణి పుట్ట శైలజ ప్రశ్నించారు. మంగళవారం తమ ఇంటిపై కాంగ్రెస్ నాయకులు చేసిన దాడిని ఆమె తీవ్రంగా ఖండిస్తూ మీడియాతో మాట్లాడారు.

నియోజకవర్గంలో మంథని ఎమ్మెల్యే కేవలం తనతండ్రి శ్రీపాదరావు విగ్రహాలు మాత్రమే పెట్టుకుంటామని, ఇంటింటికి తన తండ్రి విగ్రహాలు ఇస్తామంటామని ఇంకా ఎవరి విగ్రహాలు ఉండవద్దనే ఆలోచనతో తమ ఇంటిపై కార్యకర్తలను పురమాయించి దాడి చేయించాడని ఆమె ఆరోపించారు. అధికారంలోకి వచ్చిన రెండేళ్లు గడవక ముందే ఇంతలా దాడికి పాల్పడితే మరో రెండేళ్లు ఎలా గట్టెక్కుతుందని మనం చూడాల్సిన పరిస్థితులు ఇక్కడ నెలకొన్నాయని అన్నారు. పోలీసులు దగ్గరుండి మరీ దాడి చేయించారని ఆమె ఆరోపించారు. అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరించి 24 గంటలు గడువకముందే మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఇంటిపై దాడికి దిగడం ఎంత అరాచకమో ప్రజలు ఆలోచన చేయాలన్నారు. తాము బ్రతికినా చచ్చినా ఇక్కడే ఉంటామని, చంపినా ఇక్కడే చచ్చిపోతామని, మంథని ప్రజలకు సేవ చేయడం కోసమే నిరంతరం బార్యాభర్తలం కృషి చేస్తామన్నారు. రైతులు ఒకవైపు యూరియా కోసం అల్లాడతుంటే వారి కష్టాలు తీర్చాల్సిన అధికార పార్టీ నాయకులు ఇలా దాడులకు దిగడం అమానుషమన్నారు. ఇప్పటి వరకు నియోజకవర్గంలో అనేక విగ్రహాలను ఆవిష్కరించామని, ఏ ఒక్క విగ్రహాన్ని శ్రీధర్‌బాబు ముట్టుకోదని, బహుజను లంటే ముట్టుడా అని ఆమె ప్రశ్నించారు. దాడులకు దిగడం కాదు దమ్ముంటే మేము పెట్టిన పీవీ, చాకలి ఐలమ్మ, జగ్జీవన్‌రాం, గుండానాగరాజు విగ్రహాలకు పూలదండలు ఎమ్మెల్యేతో వేయించాలన్నారు. బహుజనులంతా అన్ని విగ్రహాలను ముట్టుకోవాలని పోరాటం చేయాలని ఆమె హితవు పలికారు. ప్రజలకు ఇచ్చిన 420 హామీలను అమలు చేయాలనే ఆలోచన చేయాలే తప్ప ఇలా మహనీయుల విగ్రహాలను ఆవిష్కరిస్తే దాడులకు పాల్పడటం సరికాదన్నారు. ఇలాంటి దాడులు పునరావృతం అయితే ప్రజలే మిమ్మల్ని తరిమికొడుతారని ఆమె ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# కర్ణాటకలో బంగారం, రాగి అన్వేషణకు సింగరేణికి లైసెన్సు పత్రాల అందజేత

- మంత్రి జి.కిషన్ రెడ్డి నుంచి లైసెన్స్ పత్రాలు స్వీకరించిన సీఎండీ ఎన్.బలరామ్




**గోదావరిఖని, జనంసాక్షి :**

సింగరేణి సంస్థ కర్ణాటక రాష్ట్రంలోని దేవదుర్గ ప్రాంతంలో బంగారం, రాగి ఖనిజాల అన్వేషణ చేయడానికి అనుమతిస్తూ జారీచేసిన లైసెన్సులను కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ కు అందజేశారు. మంగళవారం హైదరాబాద్‌లోని టీ హబ్‌లో కేంద్ర గనుల శాఖ ఆధ్వర్యంలో జరిగిన కీలక ఖనిజాల సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ సెమినార్ లో వీటిని అందజేశారు. గత మార్చి నెలలో కేంద్ర గనుల శాఖ నిర్వహించిన కీలక ఖనిజాల వేలంపాటలో సింగరేణి సంస్థ పాల్గొని 37.75 శాతం రాయల్టీతో కర్ణాటక రాష్ట్రంలోని దేవదుర్గ ప్రాంతంలో 199 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో గల బంగారం, రాగి ఖనిజాల అన్వేషణ పనిని దక్కించుకుంది. దీనికి సంబంధించిన లైసెన్సు, సర్టిఫికెట్లను మంగళవారం కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి అందజేశారు.

ఈ కార్యక్రమంలో కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి మాట్లాడుతూ కీలక ఖనిజ రంగంలో భారతదేశాన్ని స్వయం సమృద్ధిగా మార్చడం కోసం ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు కృషి చేయాలన్నారు. దేశంలో కీలక ఖనిజ రంగం అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం 32 వేల కోట్ల రూపాయలను కేటాయించిందన్నారు. కీలక ఖనిజాల అన్వేషణకు వేలంపాటలో విజేతలైన వారికి ఆయన అభినందనలు తెలియజేశారు. వెంటనే అన్వేషణ పనులు ప్రారంభించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సింగరేణి సీఎండీ తో పాటు తెలంగాణ రాష్ట్ర డిపార్ట్మెంట్ ఆఫ్ మైన్స్ అండ్ జియాలజీ శాఖ డైరెక్టర్ వల్లూరు క్రాంతి, సింగరేణి డైరెక్టర్ (పి.పి) కె.వెంకటేశ్వర్లు, జనరల్ మేనేజర్ కో-ఆర్డినేషన్ మార్కెటింగ్ తాడబోయిన శ్రీనివాస్, జనరల్ మేనేజర్ ఎక్స్ప్లోరేషన్ శ్రీనివాసరావు, జనరల్ మేనేజర్ ఆర్అండ్‌డి కనకయ్య పాల్గొన్నారు.

# యూరియా కొరత పాపం కేంద్రానిదే

- యూరియా విషయంలో రైతులను తప్పుదోవ పట్టించొద్దు
- యూరియా విషయంలో ఈటెల, కేటీఆర్ వ్యాఖ్యలు సరికాదు
- సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో వొడితల ప్రణవ్



**హుజరాబాద్, సెప్టెంబర్ 15 (జనం సాక్షి ) :**

యూరియా విషయంలో బీఆర్ఎస్,బీజేపీ నాయకులు చేస్తున్న వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయని,యూరియా పాపం కేంద్ర ప్రభుత్వానిదేనని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ అన్నారు.మంగళవారం నాడు హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 2 పట్టణాలు,5 మండలాల చెందిన 54,31,500/- విలువ చేసే 147 చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ దేశంలో రాష్ట్రాలకు యూరియా సరఫరాచేసేది కేంద్ర ప్రభుత్వం అని ఆది బీజేపీ ఎంపీలే చెప్పారని దానికి విరుద్ధంగా మల్కాజ్ గిరి ఎంపీ ఈటెల రాజేందర్ చేసిన వ్యాఖ్యలు అర్థరహితమని,కేవలం తెలంగాణనే కాకుండా పక్కన ఉన్న బీజేపీ,ఎన్డీయే కూటమి అధికారంలో ఉన్న ఆంధ్రప్రదేశ్ లో కూడా యూరియా కొరత ఉందని దానికి ఈటెల రాజేందర్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో ప్రణాళికబద్ధంగా యూరియా సరఫరా కోసం కేంద్రానికి ప్రతిపాదనలు పంపామని, ఇప్పుడు కూడా పంపామని కేంద్రం నుండి రావాల్సిన యూరియా ఇవ్వలేదని అన్నారు.మరోవైపు బీఆర్ఎస్ నాయకుడు ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ యూరియా విషయంలో పిట్ట కథలు చెప్తున్నారని,వారి మాటలు చూస్తే బీజేపి,బిఆర్ఎస్ ములాఖాత్ బయటపడుతుందని, కేటీఆర్ వ్యాఖ్యలు కాళేశ్వరం ప్రాజెక్ట్ విషయంలో అవినీతి జరిగిందని బహిరంగంగా ఒప్పుకున్నారని,కాళేశ్వరం విషయంలో చిన్న స్థాయి ఉద్యోగి దగ్గరే వందల కోట్లు దొరికితే ప్రాజెక్ట్ రూపకర్త అని చెప్పే కేసీఆర్,కేటీఆర్ దగ్గర ఇంకా ఎన్ని కోట్లు దొరుకుతాయి అని ప్రశ్నించారు. మాది మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వం అని దానికి అనుగుణంగా రైతులకు ఇబ్బందులు కలగకుండా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఇప్పటికే కేంద్రానికి లేఖలు రాశారని 50వేల మెట్రిక్ టన్నుల యూరియా తెచ్చుకున్నారని మళ్ళీ యూరియా కోసం అడిగారని అన్నారు.రైతుల విషయంలో బిఆర్ఎస్, బీజేపీ చేస్తున్న రాజకీయం కాంగ్రెస్ ప్రభుత్వం చేయబోదని రాజకీయాల కంటే రైతుల సంక్షేమం ప్రయోజనమే మాకు ముఖ్యమని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో అన్ని మండలాల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వరద బాధితులకు సహకారం

**జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**

**గాంధారి, సెప్టెంబర్ 16 (జనం సాక్షి) :**

కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్విన్, గాంధారి మండల కేంద్రంలోని రైతు వేదికలో వరద బాధితులు 67 మందికి దుప్పట్లు, బెడ్షీట్లు, చీరలు, దొవతులు, టవల్స్ తో కూడిన కిట్లను ఇండియా రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా శాఖ సభ్యులతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా మంగళవారం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ఇతర ఆపద సమయంలో ఇండియన్ రేస్ కార్ రెడ్ క్రాస్ సొసైటీ సహాయం అందిస్తుందని అన్నారు. జిల్లాలో ఇటీవల సంభవించిన భారీ వరదల ప్రభావానికి గురైన బాధితులను ఆదుకునేందుకు జిల్లాకు సహకారం అందించాలని కోరగా వెంటనే స్పందించి జిల్లాకు సుమారు 8 లక్షల రూపాయల విలువైన 400 దుస్తులు, దుప్పట్ల తో కూడిన కిట్లను, దెబ్బతిన్న ఇండ్లను కప్పుకోవడానికి 100 టార్పాలిన్ కవర్లను అందజేశారని సహాయ సామాగ్రిని పంపించిన రెడ్క్రా సొసైటీ రాష్ట్ర శాఖకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ రాజన్న,సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. మండలాల్లో సహాయ కిట్లను అందజేశామని మంగళవారం రోజు గాంధారి, మండలాల్లో పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి ఆర్డీవో పార్థసింహారెడ్డి, స్థానిక తాసిల్దార్ రేణుక ఛాహన్, ఎంపీడీవో రాజేశ్వర్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు అన్నారెడ్డి, బిట్ల గంగయ్య, డాక్టర్ కృష్ణ, కిషన్ సెట్, కిషన్, హనుమాగౌడ్,నగేష్, తదితరులు పాల్గొన్నారు.

# జల్సాలకు అలవాటు పడి దొంగతనాలు

**3 కేసులలో 23.6 గ్రా బంగారం.. 45 తులాల వెండి.. విలువ రూ.1, 93,000**

**నిందితుడి అరెస్టు వివరాలు వెల్లడించిన డిసిపి కరుణాకర్**




**గోదావరిఖని, జనంసాక్షి :** రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి పెద్దపల్లి జిల్లా గోదావరిఖని రమేష్ నగర్ కు చెందిన కవ్వంపల్లి అరుణ్ కుమార్ దొంగతనాలకు పాల్పడుతున్నాడని పెద్దపల్లి డిసిపి కరుణాకర్ తెలిపారు. మంగళవారం గోదావరిఖని ఒకటవ టౌన్ పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన దొంగతనానికి సంబంధించిన వివరాలు వెల్లడించారు. అరుణ్ కుమార్ వద్ద స్వాధీనం చేసుకున్న వాటి వివరాలు ఇలా ఉన్నాయి. 23. 6 గ్రామ్స్ బంగారం దాని విలువ 1, 71,000,45 తులాల వెండి దాని విలువ 22,000, నగదు 500 పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు కవ్వం పల్లి అరుణ్ కుమార్, డిగ్రీ స్టూడెంట్. నిందితుడు చెడు అలవాట్లకు బానిసగా మారి జల్సాల కోసం సులభంగా డబ్బులు సంపాదించడం కోసం దొంగతనాలకు పాల్పడు తున్నాడు. దానిలో భాగంగా విటల్ నగర్ ప్రాంతంలో అర్ధరాత్రి సమయంలో తిరుగుతూ తాళం వేసిన ఇళ్లను గుర్తించి వెనుక డోర్ నుంచి లోపలికి వెళ్లి ఇంట్లో ఉన్న విలువైన వస్తువులను దొంగతనాలు పాల్పడుతున్నాడు. దొంగతనం చేసిన వస్తువును అమ్మగా వచ్చిన డబ్బులతో జల్సాలు చేస్తున్నాడు. రాబోయే దసరా సెలవుల సందర్భంగా విహారయాత్రలకు, బంధువుల ఇళ్లకు వెళ్లేవారు తప్పకుండా పోలీస్ వారికి సమాచారం అందించాలి. బయటకు వెళ్ళేటప్పుడు మీమీ ఇండ్లలో ఉన్నటువంటి విలువైన వస్తువులను ఇండ్లలో వదిలి వెళ్ళకూడదు అని డీసీపీ తెలిపారు. దొంగతనం కేసులో నిందితు ని పట్టుకోవడం కోసం కృషి చేసిన ఎస్ఐ అనూష, క్రైమ్ పార్టీ హెడ్ కానిస్టేబుల్ రమేష్, సదానందం, కానిస్టేబుళ్లు మధు కర్, మధుసూదన్, రమేష్ లకు క్యాష్ రివార్డ్ అందజేసి డిసిపి అభినందించారు.

# ఇండ్ల కోసం ట్యాంకు ఎక్కి నిరసన



- అర్హత ఉన్న లబ్ధిదారులకే ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలి గ్రామస్తుల డిమాండ్

**ముత్తారం సెప్టెంబర్ 16 (జనంసాక్షి) :** ఇందిరమ్మ ఇండ్ల జాబితా నుంచి అనర్హుల పేర్లు తొలగించి.. అర్హులకే ఇండ్లు కేటాయించాలని కోరుతూ ముత్తారం మండలం అడవిశ్రీరాంపూర్ గ్రామ పంచాయతీలోని ప్రజలు వాటర్ ట్యాంకు ఎక్కి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లా డుతూ దరఖాస్తు చేసుకున్న నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అయితే పేదలకు ఇండ్లు కేటాయించ కుండా ఆస్తులు ఉన్న వారికి కేటాయించడం ఏమిటని వారు ప్రశ్నించారు. నిరుపేద లుగా ఉండి ఇండ్లు లేని అర్హులనై వారిని గుర్తించి ఇండ్లను కేటాయించాలని డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న రామగుండం ఏసిపి మాడత రమేష్ సంఘటన స్థలానికి చేరుకుని గ్రామస్తులకు నచ్చజెప్పినప్పటికీ తమకు న్యాయం జరిగే వరకు దిగమంటూ తేల్చి చెప్పారు. మండల అభివృద్ధి అధి కారితో మాట్లాడి న్యాయం జరగాలంటే నిరసనకు దిగిన గ్రామస్తులను ఏసీపీ తో కలసి ఎంపీడీవో కార్యాలయానికి వెళ్లి మాట్లాడదాం అని చెప్పడంతో గ్రామస్తులు నిరసన విరమించారు.

అనంతరం ఏసిపి ఎంపీడీవో కార్యాలయంలో మాట్లాడుతూ అర్హత కలిగి ఉన్న ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు వస్తాయని ఎవరో చెప్పిన మాటలు వింటూ అఘా త్యాలకు నిరసన కార్యక్రమాలకు పాల్పడవద్దని సూచించారు. అంతేకాకుండా ఏదైనా సమస్య ఉంటే స్థానిక అధికారులు సమస్యలు పరిష్కరించ కుంటే ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్తే సమస్యలు పరిష్కరిస్తారని తెలిపారు.



# రూ. 11.50 కోట్ల విలువైన భూమిని కాపాడిన హైడ్రా

**వెయ్యి గజాల పార్కు స్థలంలో ఆక్రమణల తొలగింపు**




**హైదరాబాద్, సెప్టెంబరు 16 (జనంసాక్షి) : :** రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం కొండాపూర్‌లోని మాధవా హిల్స్ ఫేజ్-2లో పార్కు స్థలాన్ని హైడ్రా మంగళవారం కాపాడింది. వెయ్యి గజాల పార్కు స్థలంలో స్థానికంగా ఉన్న వాళ్లు గోడలు కట్టి.. షెడ్డులు వేశారంటూ హైడ్రా ప్రజావాణిలో మాధవాహిల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులో ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదులను స్థానిక అధికారులతో కలసి క్షేత్రస్థాయిలో పరిశీలించి... పార్కు స్థలంగా నిర్ధారించుకున్న హైడ్రా.. వెంటనే ఆక్రమణలను తొలగించింది. ఈ భూమి విలువ దాదాపు రూ.11.50 కోట్లు ఉంటుందని అంచనా. పార్కును కాపాడినట్టు పేర్కొంటూ హైడ్రా బోర్డులను ఏర్పాటు చేసింది.



# నారాయణపూర్ నిర్వాసితులకు రూ.23 కోట్లు

**త్వరలోనే నిర్వాసితులకు పరిహారం అందజేస్తాం : చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

**గంగాధర, జనంసాక్షి :** గంగాధర మండలంలోని నారాయణపూర్ రిజర్వాయర్ కింద ఇండ్లు భూములు కోల్పోతున్న నారాయణపూర్.మంగపేట.గ్రామాల భూ నిర్వాసితులకు ప్రభుత్వం 23 కోట్ల రూపాయలు మంజూరి చేసిందని త్వరలోనే నిర్వాసితులకు పరిహారాన్ని అందజేస్తామని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు.మధురానగర్ ఎక్స్ రోడ్డు చౌరస్తాలోని ప్రజా కార్యాలయంలో మంగళవారం నారాయణపూర్. మంగపేట.గ్రామాల ప్రజలు ఎమ్మెల్యేను కలిసారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నారాయణపూర్ రిజర్వాయర్ కింద ఇండ్లు భూములు కోల్పోతున్న నిర్వాసితులకు నష్ట పరిహారాన్ని అందించి అన్ని విధాల ఆదుకుంటామని భరోసా ఇచ్చారు.ప్రభుత్వం మంజూరి చేసిన 23 కోట్ల రూపాయలను త్వరలోనే నిర్వాసితులకు అందజేస్తామని అన్నారు.ప్రతిపక్షాల మాటలు నమ్మి నిర్వాసితులు ఆందోళన చెందవద్దని ఇచ్చిన మాట ప్రకారం ప్రాజెక్టును పూర్తి చేసి నిర్వాసితులకు అన్ని రకాలుగా అండగా ఉండి ఆదుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

# అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

**నిజామాబాద్ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 16 (జనం సాక్షి) :**

హైదరాబాద్ విమోచనం కోసం పోరాడిన అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని 12(టి) బెటాలియన్ ఎన్.సి.సి. కమాండింగ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కల్నల్ ప్రియాజిత్ సూర్ తెలిపారు. మంగళవారం నిజామాబాద్ లోని గిరిరాజ్ ప్రభుత్వ కళాశాల గ్రౌండ్లో కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ లిబరేషన్ డే ఫోటో ఎగ్జిబిషన్‌ను 12(టి) బెటాలియన్ ఎన్.సి.సి. కమాండింగ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కల్నల్ ప్రియాజిత్ సూర్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ (సీబీసీ) హైదరాబాద్ లిబరేషన్ డే ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడం చాలా ప్రశంసనీయమన్నారు. హైదరాబాద్ లిబరేషన్ లో పోరాడిన నాయకులు ఎవరు, తదితర అంశాలను ఫోటో ఎగ్జిబిషన్‌లో కలవన్నారు. అప్పట్లో జరిగిన వివిధ సంఘటనలు ఫోటో ఎగ్జిబిషన్ లో తెలియజేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. అలాగే సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ బి.ధర్మ నాయక్ మాట్లాడుతూ... ఈ ఎగ్జిబిషన్ లో నిజాం నిరంకుశ పాలన నుంచి హైదరాబాద్ సంస్థానాన్ని విముక్తి చేసేందుకు పోరాడిన రామ్ జి గోండు, కుమురం భీమ్, చాకలి ఐలమ్మ, బండి యాదగిరి, భాగ్యరెడ్డి వర్మ, కోదాటి నారాయణరావు, వందేమాతరం రామచంద్రరావు, తదితరుల ప్రముఖుల ఫోటోలను ఏర్పాటు చేశామన్నారు. బైరాన్ పల్లి ఘటన, పరకాల మరణకాండ, బ్రిటిష్ సైన్యంపై తిరుగుబాటు, వందేమాతరం ఉద్యమం, క్విట్ ఇండియా ఉద్యమం, ఆపరేషన్ పోలో వంటి ప్రధాన ఘట్టాలను వివరించే ఫోటోలు కూడా ప్రదర్శనకు ఉంచామన్నారు. ఈ ఎగ్జిబిషన్ ఈ నెల 18 వరకు కొనసాగుతుందన్నారు.



హైదరాబాద్ లిబరేషన్ డే వేడుకలలో భాగంగా విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, ఉపన్యాస పోటీల్లో మొదటి, ద్వితీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు ముఖ్య అతిథిల చేతులు మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. అంతకు ముందు సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఆధ్వర్యంలో కళాకారులు ప్రదర్శన చేశారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ బి.ధర్మ నాయక్, గిరిరాజ్ ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి రామ్ మోహన్ రెడ్డి, డిస్ట్రిక్ ఉమెన్ వెల్ఫేర్ ఆఫీసర్ ఎస్. కె. రసూల్ బి, పోస్టల్ డిపార్ట్మెంట్ సీనియర్ సూపర్డెంట్ కే జనార్దన్ రెడ్డి, జిల్లా యువజన ఆఫీసర్ శైలీ బెల్లాల్, ఆల్ ఇండియా రేడియో ట్రాన్స్మిషన్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మోహన్ దాస్, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎస్ రంగా రత్నం, కళాశాల పిఆర్ ఓ డాక్టర్ దండు స్వామి, చరిత్ర విభాగ పతి రమేష్ గౌడ్, ఎన్.సి.సి. ఆఫీసర్ లెఫ్టినెంట్ డాక్టర్ ఎం రామస్వామి, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ బాలమణి, సీబీసీ ఏపీఏ రషీద్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతకు ఉచిత ఉపాధి శిక్షణ

**ఈనెల 25లోపు రిజిష్ట్రేషన్ చేసుకోవాలి**

**రాయికల్ సెప్టెంబర్ 16(జనం సాక్షి):** రాయికల్ పట్టణ కేంద్రంలోని చిన్న జీయర్ స్వామి ట్రస్ట్ భవనంలో ప్రతిమ ఫౌండేషన్, జిఎంఆర్ వరలక్ష్మీ ఫౌండేషన్ సంయుక్తంగా మహిళలకు అందిస్తున్న టైలరింగ్, హెూమ్ ఎయిడ్ హెల్త్,పురుషులకు ఎలక్ట్రికల్ హౌస్ వైరింగ్ కోర్సుల్లో 3 నెలల పాటు ఉచిత వసతి,భోజన సౌకర్యంతో శిక్షణ అందించి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు ప్రతిమ ఫౌండేషన్ ఆర్గనైజర్ నాగిరెడ్డి రఘుపతి ఒక ప్రకటనలో తెలిపారు.టైలరింగ్ కోర్సులో చేరడానికి చదవడం రాయడం వచ్చి ఉండాలని, హెూం ఎయిడ్ హెల్త్,ఎలక్ట్రికల్ హౌస్ వైరింగ్ కోర్సుల్లో ప్రవేశానికి పదవ తరగతి ఉత్తీర్ణులై,వయస్సు 18 నుండి 30 సంవత్సరాలలోపు గల వారు ఈనెల 25వ తేదీలోపు 9963347142 ఫోన్ నెంబర్ యందు రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు.

# మహిళా ఆరోగ్యం, మద్యపాన నియంత్రణ, జల సంరక్షణ, ఆర్థిక సాధికారతపై దృష్టి

**పెద్దపల్లి, సెప్టెంబర్ 16 (జనంసాక్షి):** మహిళల ఆరోగ్యం, మద్యపాన నియంత్రణ, భూగర్భ జలాల సంరక్షణ, మహిళల ఆర్థిక ఎదుగుదల కోసం పెద్దపల్లి జిల్లాలో పటిష్ట చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన సమావేశంలో స్వస్త్ నారీ, సశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం కింద సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు మహిళల ఆరోగ్యంపై అవగాహన కల్పించేందుకు ప్రతి రోజూ ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. విద్యా, సంక్షేమ శాఖల సహకారంతో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ గురుకులాల్లోని బాలికలకు వైద్య పరీక్షలు నిర్వహించనున్నారు. హైపర్‌టెన్షన్, డయాబెటిస్, బ్రెస్ట్ క్యాన్సర్, సర్వికల్ క్యాన్సర్, అనీమియా, టీబీ వంటి వ్యాధుల నిర్ధారణ పరీక్షలు జరుగుతాయని, గైనకాలజిస్ట్, ఐ స్పెషలిస్ట్, డెర్మటాలజిస్ట్, డెంటల్ సర్జన్ వంటి నిపుణుల సేవలను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. గర్భిణీ స్త్రీలు 100 శాతం ఏ.ఎన్.సి చెకప్‌లు చేయించుకోవాలని, పిల్లలకు ఇమ్యూనైజేషన్ డోసులు సకాలంలో అందించాలని, వ్యక్తిగత పరిశుభ్రత, పౌష్టికాహారంపై అవగాహన కల్పించాలని కలెక్టర్ పేర్కొన్నారు.

అదే విధంగా, రోడ్లపై మద్యపానం సేవించడం నిషేధమని, వైన్ షాపులు, బార్ల ముందు బహిరంగంగా మద్యం సేవిస్తే రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షల వరకు జరిమానా విధిస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు. సోమవారం నిర్వహించిన సమీక్షలో, వైన్ షాపుల వద్ద పర్మిట్ రూంలో మాత్రమే మద్యం సేవించాలని, రోడ్లపై మద్యం సేవించడం వల్ల పారిశుధ్య సమస్యలు, ప్రయాణికులకు ఇబ్బందులు కలుగుతాయని హెచ్చరించారు. మున్సిపల్ చట్టం-2019 ప్రకారం చెత్త వేసిన వైన్ షాపులు, బార్లపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.






ఇదే సమావేశంలో, భూగర్భ జలాల వృథాను నియంత్రించేందుకు చర్యలు తీసుకోవాలని, అధికంగా జలాలను వినియోగిస్తున్న గ్రామాల్లో ప్రచారం చేయాలని, అన్ని పరిశ్రమలు భూగర్భ జల శాఖ నుంచి అనుమతి పొందాలని కలెక్టర్ సూచించారు. భూగర్భ జల అధికారి లావణ్య జల అంచనాలు, జి.ఓ.15 వివరాలను కమిటీ సభ్యులకు వివరించారు.

అలాగే, ఇందిరా మహిళా శక్తి పథకం కింద ఓదెల మండలం గూడెం గ్రామానికి చెందిన చిట్ల అర్చనకు రూ.10 లక్షల విలువైన సంచార చేపల విక్రయ వాహనాన్ని 60% సబ్సిడీతో అందించారు. ఈ వాహనం ద్వారా మహిళలు నాణ్యమైన చేపలు విక్రయించి, లాభాలు సంపాదించాలని, ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుంటూ ఆర్థికంగా ఎదగాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ వాణిశ్రీ, డిపిఓ వీరబుచ్చయ్య, జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, సంక్షేమ అధికారి వేణు గోపాల్, అబ్కారి అధికారి మహిపాల్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్లు వెంకటేష్, వెంకన్న, రమేష్, డిఆర్డిఓ కాలిందిని తదితరులు పాల్గొన్నారు.

## క్రమశిక్షణతో చదివితే ఉజ్వల భవిష్యత్ ఉంటుంది

### రామగుండం ఏసిపి రమేష్

**ముత్తారం సెప్టెంబర్ 16(జనంసాక్షి) :** విద్యార్థులు క్రమశిక్షణ కలిగిన విద్య అభ్యసించడం ద్వారానే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని రామగుండం ఏసిపి రమేష్ అన్నారు. ముత్తారం మండలం అడవిశ్రీరాంపూర్ జిల్లా పరిషత్ పాఠశాలను మంగళవారం ఏసీపీ సందర్శించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అడవి శ్రీరాంపూర్ పాఠశాలలో రాష్ట్రంలోనే మొదటి సారి టీ ఫైబర్ వై-ఫై ద్వారా ఏఐ టెక్నాలజీతో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలనే ఉద్దేశంతో పాఠశాలకు లక్షల రూపాయలు ఖర్చు చేసి హైటెక్ విధానంలో బోధన చేస్తున్నారని అయన అన్నారు. విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలని అప్పుడే మంచి భవిష్యత్తు ఉంటుందని అయన అన్నారు. గురువులను గౌరవించే పద్ధతి విదిగా అలవర్చుకోవాలని సూచించారు. అదేవిధంగా విద్యార్థులు పాఠశాలలో క్రీడాల తోపాటు సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు.

## ముంపు గ్రామాలను ఆదుకోవాలని జిల్లా కలెక్టర్‌కు వినతి

**బోధన్, సెప్టెంబర్ 15 ( జనంసాక్షి ) :** బోధన్ ఉమ్మడి మండలంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నష్టపోయిన ముంపు గ్రామాలను ఆదుకోవాలని కోరుతూ సోమవారం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డీ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా కలెక్టరేట్ కు వినతి పత్రం అందించారు. బోధన్ నియోజకవర్గ పరిధిలోని వరద ముప్పు గ్రామాలు హంగర్గ, కొప్పర్గ, మందర్న, హున్స, ఖాజాపూర్ రైతులకి పంట నష్టం ఎకరానికి 30 వేలు చెల్లించాలని, బాదితుల ఇండ్లకి మరమ్మత్తులకి ప్రభుత్వము ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సోషల్ మీడియా అధ్యక్షులు కూరెళ్ళ శ్రీధర్, బోధన్ పట్టణ అధ్యక్షులు పసుపులేటి గోపీ కిషన్, రూరల్ అధ్యక్షులు సిర్ప సుదర్శన్, సాలూర మండల అధ్యక్షులు రావుబా గంగాధర్, రెంజల్ మండల అధ్యక్షులు యోగేష్, మనోహర్, ప్రవీణ్, ఎనుగంటి గౌతం, బిల్లా విజయ్, కస్ప లింగం, సాగర్ గౌడ్, శివ ముప్పు గ్రామాల రైతులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




- సెప్టెంబర్ నెలలోనే మూడు సార్లు గుడ్లు, చికెన్, మటన్‌కు బ్రేక్
- విద్యార్థుల కడుపు కొడుతున్న విద్యాధికారులు.
- జిల్లా అధికారుల పర్యవేక్షణ లోపంతో..ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న ప్రత్యేక అధికారి
- రాత్రి వేళలో కరెంటు పోతే కష్టకాలమే..బిక్కుబిక్కువంటున్న విద్యార్థులు.

## మర్రిగూడ కస్తూరిబాలో

# మెనూ మాయం

### పెరిగిన మెనూ.. అయినా తూతూ మంత్రంగానే వంటలు

**మర్రిగూడ, సెప్టెంబర్ 15( జనం సాక్షి):** నల్లగొండ జిల్లా మర్రిగూడ మండలంలోని కస్తూరిబా పాఠశాలలో, విద్యార్థులకు అందించే ఆహారపు మెనూను అధికారులు పాటించడం లేదు. పెరిగిన మెనూ ప్రకారం కాకుండా, నాసిరకంగా భోజనం పెడుతున్నట్లు అనేక ఆరోపణలు వినపడుతున్నాయి. ప్రస్తుతం సుమారు పాఠశాలలో 274 మంది విద్యార్థులు ఉన్నారు. వీరికి మెనూ ప్రకారం ప్రతిరోజు గుడ్డు, ప్రతి ఆదివారం, బుధవారం చికెన్ మటన్‌లు పెట్టాలి. కానీ సెప్టెంబర్ 3 నుండి 15 వరకు మూడుసార్లు చికెన్, మటన్, విద్యార్థులకు పెట్టకుండా విద్యార్థుల కడుపు కొడుతూ, ఆహారాన్ని బ్రేక్ చేసిన అధికారులు. జిల్లా అధికారుల పర్యవేక్షణ లేకపోవడం, ప్రత్యేక అధికారి తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తుందని, పాఠశాలపై కూడా, సరైన పర్యవేక్షణ లేకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, ప్రత్యేక అధికారిపై విమర్శలు వస్తున్నాయి. విధులకు కూడా తమ ఇష్టా రాజ్యాంగా హాజరవుతుందని తెలుస్తుంది.!? పాఠశాలలో ఉన్నటువంటి అటెండర్‌తోనే, కార్యక్రమాలన్నీ చక్కబెడుతున్నట్లు వినికిడి.!? పాఠశాలలో పాత సామాన్లు అమ్మిన డబ్బులు కూడా దుర్వినియోగం చేసినట్లు సమాచారం.. థైరాయిడ్ తో బాధపడే పిల్లలకు కూడా క్యాబేజీని బలవంతంగా తినిపిస్తున్నారని ప్రచారం సాగుతుంది..

మొదటి నుండే కస్తూరిభా పై అనేక ఆరోపణలు, విమర్శలు వస్తున్న సమయంలో మరో వివాదం మండలంలో చర్చనియాంశంగా మారింది. ఉన్నత అధికారులు, మండల విద్య అధికారులు విచారణ చేసి చర్యలు తీసుకోవాలని పిల్లల తల్లితండ్రులు కోరుతున్నారు.

# అల్ఫోర్స్‌లో అంబరాన్ని అంటిన బతుకమ్మ సంబరాలు

- అల్ఫోర్స్ బతుకమ్మ సంబరాల మహోత్సవ్‌ను ప్రారంభించిన అల్ఫోర్స్ చైర్మన్ డా.వి.నరేందర్ రెడ్డి

**కరీంనగర్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 16 (జనంసాక్షి):** బతుకమ్మ సంబరాలు తెలంగాణ రాష్ట్రానికి నూతన వైభవాన్ని తెస్తాయని ఈ పండగ ద్వారా సమాజంలో ప్రేమ - ఆప్యాయతలు వ్యాప్తి చెందుతాయని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి స్థానిక వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్ నెక్స్ట్ లో వైభవంగా నిర్వహించినటువంటి అల్ఫోర్స్ బతుకమ్మ సంబరాల మహోత్సవ్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడారు. ప్రారంభానికి ముందు వారు ప్రాంగణంలో ఏర్పాటు చేసినటువంటి దుర్గామాత చిత్రపటం వద్ద జ్యోతి ప్రజ్వలన చేసి పూజా కార్యక్రమాలు నిర్వహించి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రతీక బతుకమ్మ పండుగ అని ప్రకృతి ఆరాధించేటువంటి పండుగ బతుకమ్మ పండుగ అని గుర్తు చేస్తూ, కుటుంబ సభ్యుల ఆనందోత్సవాల నడుమ జరుపుకునేటువంటి పండుగని, ఎంతో విశిష్ట గల పండుగని వారు వర్ణించారు. బతుకమ్మ పండుగ ద్వారా వివిధ రకాల పూలను కొలుస్తారని ఆ పూల ద్వారా బతుకమ్మలను పేరుస్తామని వారు చెప్పారు. బతుకమ్మ పండుగ అంటే కష్టం, సుఖం, బంధుత్వం, ప్రేమ, ఆప్యాయత, భయం, భక్తి కలిసి ఉంటాయని వారు గుర్తుచేస్తూ. 1000 సంవత్సరాల క్రితం ప్రారంభమైనటువంటి ఈ సాంప్రదాయం నేటికీ తరగని ఉత్సాహంతో కొనసాగించడం తెలంగాణ కళ వైభవానికి ఒక గొప్ప నిదర్శనమని




తెలిపారు. తెలంగాణ సాంస్కృతిక రంగానికి నిదర్శనం బతుకమ్మ పండుగ అని ఈ వేడుక దేశ విదేశాల్లో సైతం చాలా వైభవంగా ఆకాశమే హద్దుగా జరుపుకోవాలని ఒక గొప్ప అనుభూతి వస్తుందని నేటికీ ఎరగని ఉత్సాహంతో పల్లె వాతావరణం అనిపించే విధంగా కొనసాగిస్తున్నామని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఇంటి ఆడబిడ్డ అయిన బతుకమ్మను ఎల్లప్పుడూ ఆరాధించాలని బతుకమ్మ వేడుకల్లో ప్రతి ఒక్కరూ పాలుపంచుకొని ఆ అమ్మవారి ఆశీస్సులు పొందాలని వారు కోరారు. వేడుకల సందర్భంగా విద్యార్థుల ప్రదర్శించినటువంటి బతుకమ్మ పద్యాలు, పాటలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయని, ప్రాంగణాన్ని చక్కగా అలంకరించి పండుగ శోభ తెచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎస్ఎంఎస్ ప్లాంటును పరిశీలించిన ఎక్స్‌ప్లోజివ్ కంట్రోలర్స్

**యైటింక్లయిన్ కాలనీ సెప్టెంబర్ 16 (జనంసాక్షి) :** సింగరేణి రామగుండం-3 ఏరియాలోని ఎస్ఎంఎస్ ప్లాంటును మంగళవారం ఎక్స్‌ప్లోజివ్ కంట్రోలర్లు మన్వీత్ సింగ్ మానస్, రామేశ్వర్ హెచ్ బకార్‌లు సందర్శించి ఎస్ఎంఎస్ ప్లాంట్ సామర్థ్యం పెంచడం కోసం చేపడుతున్న పనులను పరిశీలించారు.

ప్రస్తుతం రామగుండం రీజియన్‌లో గల ఉపరితల గనులకు మట్టి (ఓ.బి) వెలికితీత కోసం ఉపయోగించే పేలుడు పదార్థాలు ప్రస్తుతం ఈ ఎస్ఎంఎస్ ప్లాంట్ నుండి సంవత్సరానికి 30వేల టన్నులను సరఫరా చేయడం జరుగుతుందని, ఇంకా దాని అవసరం నిమిత్తం సామర్థ్యాన్ని సంవత్సరానికి 60వేల టన్నులను సరఫరా చేయడం కోసం అవసరమైన అభివృద్ధి (విస్తరణ) పనులు చేయడం జరుగుతుందన్నారు. అందుకు కావలసిన అనుమతులను కోరడమైనదని ఆర్జీ-3 జీఎం నరేంద్ర సుధాకరరావు వారికి వివరించారు. అనంతరం విస్తరణ కోసం చేపట్టిన, చేపడుతున్న బాయిలర్స్, టాంకర్స్, గోదాములు మొదలగు పనులను కంట్రోలర్లు పరిశీలించారు. ఈ సందర్భంగా కంట్రోలర్లు మాట్లాడుతూ ఎక్స్‌ప్లోజివ్ సామర్థ్యం పెంచడానికి తగిన ఏర్పాట్లను చేస్తూ, అందుకు కావలసిన ప్రణాళికలను రూపొందించుకొవాలని పలు సలహాలు, సూచనలు ఇచ్చారు. వారితో పాటు ప్రాజెక్ట్ ఆఫీసర్ ప్రవీణ్, వి.ఫాంటింగ్, మేనేజర్ పి.శరవణన్ తదితరులు ఉన్నారు.

## డ్రగ్స్ నష్టాలపై విస్తృత ప్రచారం కల్పించాలి

### అదనపు కలెక్టర్ డి.వేణు



**పెద్దపల్లి,సెప్టెంబర్ 15(జనంసాక్షి) :** జిల్లాలో మాదక ద్రవ్యాలు, డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలపై విస్తృత ప్రచారం కల్పించాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో మాదక ద్రవ్యాల, డ్రగ్స్ నియంత్రణ కోసం చేపట్టిన చర్యలపై సంబంధిత అధికారులతో జిల్లా స్థాయి నార్కోటిక్ కంట్రోల్ సమావేశాన్ని నిర్వహించారు.జిల్లా నార్కోటిక్ కంట్రోల్ సమావేశంలో జిల్లాలో నమోదవుతున్న ఎన్.డి.పి.ఎస్ కేసులు, గంజాయి సాగు నివారణ చర్యలు, మాధక ద్రవ్యాల వాడకం నియంత్రణ చర్యలు, మాదక ద్రవ్యాల నివారణ కోసం శాఖల వారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే నష్టాల గురించి చేయాల్సిన విస్తృత ప్రచారం వంటి పలు అంశాలను సుదీర్ఘంగా చర్చించారు.అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ డ్రగ్స్, మాదకద్రవ్యాల నియంత్రణ కోసం జిల్లా నార్కోటిక్ సమావేశంలో పాల్గొనే ప్రతి శాఖ ప్రత్యేక కార్యచరణ రూపొందించుకొని అమలు చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు.జిల్లాలో ఉన్న కస్తూర్బా గాంధీ విద్యాలయాలు, మోడల్ పాఠశాలలు, వసతి గృహాలు, గురుకుల పాఠశాలల్లో డ్రగ్స్, మాదకద్రవ్యాల వల్ల కలిగే నష్టాలపై వైద్య అధికారులతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అదనపు కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు.డ్రగ్స్ వల్ల కలిగే విపరీత పరిణామాలపై అవగాహన వివరిస్తూనే సమాంతరంగా వాటి నియంత్రణకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని, మాదక ద్రవ్యాల రవాణా, సాగు, వినియోగం నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు.మాదక ద్రవ్యాలకు బానిసైన వారిని గుర్తించి అవసరమైన చికిత్స, కౌన్సిలింగ్ అందించే విధంగా చర్యలు తీసుకోవాలనీ వైద్యారోగ్య శాఖ అధికారులకు సూచించారు. గోదావరిఖని ఆసుపత్రిలో 10 పడకల డీ అడిక్షన్ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని, అవసరమైన వారికి ఇక్కడ చికిత్స అందించాలని అదనపు కలెక్టర్ సూచించారు.అటవీశాఖ అధికారులు వారి పరిధిలోని అటవీ భూములు పరిశీలించి గంజాయి సాగు కనిపిస్తే వెంటనే పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని అన్నారు. చెడు అలవాట్ల వల్ల ఆరోగ్యం దెబ్బ తింటుందని, ఆలోచనా విధానం, ఆలోచనా శక్తి నశిస్తాయని అన్నారు. భావితరాలు మాదక ద్రవ్యాల పట్ల ఆకర్షితులు కాకుండా వారికి సమాజంలో మంచి, చెడు తెలియ జేయాలని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి మాధవి, ఇంటర్మీడియట్ నోడల్ అధికారి బి కల్పన.బీసీ వెల్ఫేర్ అధికారి రంగారెడ్డి, ఆర్డిఓ పెద్దపల్లి గంగయ్య, పెద్దపల్లి ఏసిపి జి. క్రిష్ణ, కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రకాష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నోళ్లో వేచిన ఆనాటి కల ..

# ఈనాడే నిజమయ్యే వేళ

- మానేరు నదిపై హైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి కేంద్రం ఆమోదం రూ.77 కోట్లు మంజూరు
- వేములవాడ - సిరికొండ రోడ్డు నిర్మాణానికి రూ.23 కోట్లు మంజూరు
- ఆర్నకొండ - మల్యాల డబుల్ రోడ్డు విస్తరణ పనులకు రూ.50 కోట్లు మంజూరు
- కేంద్ర మంత్రి బండి సంజయ్ చొరవతో మూడు ప్రాజెక్టులకు ఆమోదం



**కరీంనగర్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 16 (జనంసాక్షి):** కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో దశాబ్దాల కలలు నీటిమీద నీడలు కాకుండా నిజమవుతున్నాయి. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ చొరవతో మానేరు నదిపై హైలెవల్ బ్రిడ్జ్, వేములవాడ-సిరికొండ రోడ్డు, ఆర్నకొండ-మల్యాల డబుల్ రోడ్డు విస్తరణకు రూ.150 కోట్ల నిధులు మంజూరయ్యాయి. తెలంగాణకు సీఆర్ఐఎఫ్ కింద 412.36 కి.మీ. రోడ్ల నిర్మాణానికి రూ.868 కోట్లు మంజూరు కాగా, అందులో కరీంనగర్‌కే రూ.150 కోట్లు కేటాయించడం గమనార్హం. కేంద్ర రోడ్డు, రవాణా మంత్రి నితిన్ గడ్కరీ ఈ నిధులను ఆమోదించారు. గన్నేరువరం ప్రజల చిరకాల కోరికైన మానేరు నదిపై హైలెవల్ బ్రిడ్జ్ నిర్మాణానికి రూ.77 కోట్లు, ఆర్నకొండ-మల్యాల 35 కి.మీ. డబుల్ రోడ్డు విస్తరణకు రూ.50 కోట్లు, వేములవాడ-సిరికొండ 18.2 కి.మీ. రోడ్డు నిర్మాణానికి రూ.23 కోట్లు మంజూరయ్యాయి. గన్నేరువరం వాసులు దశాబ్దన్నర కాలంగా బ్రిడ్జ్ కోసం ధర్నాలు, రాస్తారోకోలతో పోరాటం చేశారు. ఎన్నికల్లో హామీ ఇచ్చిన బండి సంజయ్, గెలిచిన తర్వాత స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణతో కలిసి ప్రతిపాదనలు రూపొందించి, ముఖ్యమంత్రి, అధికారులతో చర్చించి కేంద్రానికి పంపారు. గడ్కరీ సానుకూలంగా స్పందించడంతో ఈ కల నెరవేరింది. ఆర్నకొండ-మల్యాల సింగిల్ రోడ్డు ఇబ్బందులను గమనించిన స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, బీజేపీ నాయకులు బండి సంజయ్‌ను కలిసి విజ్ఞప్తి చేయగా, ఆయన కేంద్రంతో చర్చించి డబుల్ రోడ్డు కోసం నిధులు సమకూర్చారు. వేములవాడ-సిరికొండ రోడ్డు 20 ఏళ్ల కలను నెరవేర్చేందుకు, ప్రజా సంగ్రామ యాత్రలో స్థానికులు బండి సంజయ్‌కు డిమాండ్ చేశారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఆయన ప్రతిపాదనలు సిద్ధం చేసి, గడ్కరీతో చర్చించి నిధులు మంజూరు చేయించారు. ఈ రోడ్డు పూర్తయితే కరీంనగర్-నిజామాబాద్, సిరిసిల్లకు దగ్గరి మార్గం ఏర్పడనుంది. శక్తివంతంగా పనిచేస్తూ ప్రజల రుణం తీర్చుకుంటానని బండి సంజయ్ పేర్కొన్నారు. ప్రజలు మీడియా, సోషల్ మీడియా వేదికలపై ఆయనకు ధన్యవాదాలు తెలుపుతున్నారు.

## ఓసీపీ-3 స్టోర్స్‌ని తనిఖీ చేసిన సెక్యూరిటీ జీఎం



**యైటింక్లయిన్ కాలనీ సెప్టెంబర్ 16 (జనంసాక్షి) :** సింగరేణి ఆర్జీ-2 ఏరియా ఓసీపీ-3 స్టోర్స్, ఏరియా స్టోర్స్‌ని కార్పొరేట్ సెక్యూరిటీ జీఎం చందా లక్ష్మీనారాయణ మంగళవారం తనిఖీ నిర్వహించారు. ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్‌తో కలిసి స్టోర్స్‌లో నిల్వ వున్న భారీ యంత్రాల విడి భాగాలను, దొంగతనం జరుగకుండా తీసుకుంటున్న చర్యలను, సెక్యూరిటీ సిబ్బంది పని తీరును అడిగి తెలుసుకున్నారు. స్టోర్స్‌లో విలువైన భారీ యంత్రాల పని ముట్లు ఉన్న దొంగతనాలు జరుగకుండా అవసరమైన చోట సెక్యూరిటీ సిబ్బందితోపాటు సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ఆయన వెంట స్టోర్స్ డీజీఎం విజయ్ కుమార్, జూనియర్ ఇన్స్‌పెక్టర్ పి. రాజయ్య, తోట రాజేశంలు ఉన్నారు.

## దొంగతనాల పట్ల ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండండి

- అర్జీ-1 ఏరియాలో ఎస్ అండ్ పి.సి డిపార్ట్‌మెంట్ అధికారులతో సమీక్షా సమావేశం
- సింగరేణి జిఎం సెక్యురిటి సి.హెచ్. లక్ష్మి నారాయణ

**గోదావరిఖని, జనంసాక్షి :** సింగరేణి జియం కార్యాలయంలో అర్జీ.1,2,3, శ్రీరాంపూర్, మందమర్రి, బెల్లంపల్లి ఏరియాల సెక్యూరిటీ అధికారులతో సింగరేణి జిఎం సెక్యురిటి సి.హెచ్.లక్ష్మి నారాయణ సమీక్షా సమావేశం నిర్వహించటం జరిగింది. ముందుగా అర్జీ-1 ఏరియా జియం లలిత్ కుమార్ జిఎం సెక్యురిటి గారిని శాలువాతో సత్కరించి వారికి పుష్ప గుచ్చం అందించి వారికి స్వాగతం తెలిపారు. ఈ సందర్భంగా జిఎం సెక్యురిటి మాట్లాడుతూ సెక్యురిటి సిబ్బంది విధులు నిర్వహించు సమయంలో సెల్ పోను వినియోగాన్ని తగ్గించాలని విధులను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. చెక్ పోస్ట్ లలో లైటింగ్, పరిసరాలలో చెట్ల పొదలు లేకుండా చదునుగా ఉండునట్లు చూడాలని తెలిపారు. ఎప్పటి కప్పుడు అప్రమత్తంగా ఉంటూ దొంగతనాలు జరగకుండా విధులను క్రమ శిక్షణతో నిర్వహించాలని సూచించారు. గనులలోని స్టోర్స్ లను ఏరియా సెక్యూరిటి అధికారి సర్ప్రైజ్ ఇన్స్ స్పెక్షన్ చేయాలని, స్టోర్స్ లలో దృఢమైన తలుపులను ఏర్పాటు చేయాలని స్టోర్ చుట్టూ లైటింగ్ ఉండునట్టు ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఏరియాలో అవసరమైన స్థలలలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. ఏరియాలో ఎక్కడైనా ఏదైనా సమస్య కాని లేదా దొంగతనాలు




జరిగిన వెంటనే సంబందిత అధికారులకు వెంటనే సమాచారం అందించాలని సూచించారు. దొంగతనాల నివారణకు విధులను పకడ్బందిగా నిర్వహించాలని సూచించారు. సింగరేణి సంస్థ ఆస్తులను కాపాడటంలో ఎస్ అండ్ పిసి డిపార్ట్‌మెంట్ చురుకుగా ఉండాలని. అదే విధంగా ఎస్.పి.సి డిపార్ట్‌మెంట్లో రానున్న రోజులలో చేపట్ట వలసిన ప్రణాలికల గురించి చర్చించటం జరిగింది. ఈ కార్యక్రమంలో అర్జీ.1,2,3, శ్రీరాంపూర్, మందమర్రి, బెల్లంపల్లి ఏరియాల సెక్యురిటి అధికారులు వీరారెడ్డి, షరీఫ్, షబీరుద్దిన్, జక్కా రెడ్డి, రవి, శ్రీధర్ పాల్గొన్నారు.

# యువత మత్తుకు బానిస కాకూడదు

- యువత దేశానికి మార్గదర్శకంగా మెదలాలి
- రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఈగల్ అనే నినాదంతో మత్తును అరికట్టిస్తుంది
- మాదకద్రవ్య వ్యతిరేకతపై అవగాహన ర్యాలీ అభినందనీయం
- పెద్దపల్లి ఎమ్మెల్యే సిఎచ్ విజయరమణ రావు

**పెద్దపల్లి,సెప్టెంబర్ 16(జనంసాక్షి) :** మాదకద్రవ్యాల నివారణపై అవగాహనను కల్పిస్తూ పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం నుండి పెద్ద ఎత్తున యువతతో మసీదు చౌరస్తా, జెండా చౌరస్తా మీదుగా స్థానిక ఎం.బి గార్డెన్స్ వరకు పెద్దపల్లి యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించిన సందర్భంగా ఆ ర్యాలీలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు. అనంతరం స్థానిక ఎం.బి గార్డెన్స్ లో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నివారణపై అవగాహన సదస్సు సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాదకద్రవ్యాల నివారణ చర్యలను మరియు మత్తుకు బానిస కాకూడదని యువతకు సూచనలు చేశారు. పెద్దపల్లి యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నివారణపై అవగాహనను కల్పిస్తూ పెద్ద సంఖ్యలో యువతను భాగస్వామ్యం చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించి అవగాహన సదస్సు సమావేశం ఏర్పాటు చేయడం అభినందనీయం అని అన్నారు. మత్తుకు ఎవరూ బానిస కావద్దని యువత దేశానికి మార్గదర్శకంగా మెదలాలని యువతకు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈగల్ అనే నినాదంతో మత్తును




ప్రారదోలడానికి గట్టి సంకల్పంతో పని చేస్తున్నారని అన్నారు. యువత ముఖ్యంగా వారి తల్లిదండ్రులకు కల్పిస్తూ సమాజంలో గొప్ప పేరును సంపాదించాలని తెలిపారు. యువత పెడదారులు పట్టకుండా సమాజంలో ఆదర్శవంతంగా ఉండాలని ఎవరికివారు తమకు మాకెందుకులే అని అనుకోకుండా మాదకద్రవ్యాలపై ఇతరులకు అవగాహన కల్పించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొంకూరి అవినాష్, యూత్ కాంగ్రెస్ పెద్దపల్లి నియోజకవర్గ అధ్యక్షుడు ముత్యాల నరేష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు, పెద్దపల్లి డీసీపీ కరుణాకర్, ఏసిపి గజ్జి కృష్ణ, మానసిక వైద్య నిపుణులు వరష్, సిఐలు ప్రవీణ్, అనిల్, ఎస్సైలు, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప, టి.ఎన్.జి.వో అధ్యక్షులు బొంకూరి శంకర్, పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ శ్రీధర్, మాజీ కౌన్సిలర్లు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ నాయకులు మరియు పెద్ద సంఖ్యలో యువత పాల్గొన్నారు.

# జీఎస్టీ రేట్ల సవరణతో ఆదాయానికి గండి

- రాష్ట్రం ఐదు వేల కోట్ల ఆదాయం కోల్పోతుంది
- పేద, మధ్యతరగతి, రైతాంగ వర్గాల మేలు కోసం విధాన నిర్ణయం
- జీఎస్టీ రేట్ల తగ్గింపులో ప్రముఖ పాత్ర వహించా
- తగ్గుతున్న వస్తువుల ధరలను వ్యాపారులు దుకాణాల ముందు ప్రదర్శించాలి
- వ్యాపారుల సమస్యలు చర్చించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారాలు తెరిచే ఉన్నాయి
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



హైదరాబాద్ (జనంసాక్షి) : జీఎస్టీ రేట్ల సవరణతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏడాది 5వేల కోట్ల ఆదాయాన్ని కోల్పోతుంది.. అయినప్పటికీ పేద, మధ్యతరగతి రైతాంగ కుటుంబాల మేలు కోసం జిఎస్టి రేషినేలైజేషన్ జరగాలని సీఎం రేవంత్ రెడ్డి యావత్ క్యాబినెట్ ఒక విధాన నిర్ణయం తీసుకుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మంగళవారం డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల విభాగంలో జీఎస్టీ రేట్ల సవరణ నేపథ్యంలో వ్యాపార వర్గాలతో డిప్యూటీ సీఎం ఇంట్రాక్షన్ కార్యక్రమం కమర్షియల్ టాక్స్ విభాగం ఆధ్వర్యంలో జరిగింది. సామాన్యులు, మధ్యతరగతి ప్రజల ఎదుగుదల కోసం ప్రజా ప్రభుత్వం ఐదువేల కోట్ల ఆదాయం కోల్పోతున్నప్పటికీ జీఎస్టీ రేట్ల సవరణ విధాన నిర్ణయంలో ప్రధాన భూమిక పోషించింది అన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ జీఎస్టీ కౌన్సిల్ సభ్యునిగా ప్రజల తరఫున నిర్ణయాలు తీసుకోవడంలో తాను ప్రముఖ పాత్ర వహిస్తున్నట్టు డిప్యూటీ సీఎం తెలిపారు. జీఎస్టీ రేట్ల సవరణ కోట్లాదిమందికి ఉపయోగపడే కార్యక్రమం అన్నారు. సవరించిన రేట్లతో పెద్ద సంఖ్యలో వస్తువులు తక్కువ ధరలకు అందుబాటులోకి వస్తున్నాయి ఆ ఫలాలను ప్రజలకు అందించాల్సిన బాధ్యత ప్రభుత్వం, వ్యాపారులు అందరిపైనా ఉంది అన్నారు. జీఎస్టీ లో సులభమైన విధానం తెచ్చేందుకు ఢిల్లీలో సుదీర్ఘ చర్చలు జరిగాయి, భేషజాలకు పోకుండా తీసుకున్న నిర్ణయాలు రాష్ట్ర ప్రజలకు ఉపయోగపడతాయని తాను భావిస్తున్నట్టు తెలిపారు. ప్రభుత్వం, వ్యాపారులు కలిసి నడిస్తేనే ప్రగతి సాధ్యం అవుతుంది అన్నారు. పనుల విధానం సరళంగా, సక్రమంగా ఉండాలని భావిస్తున్నట్టు తెలిపారు. వ్యాపారులు మనసు కష్ట పెట్టుకోకుండా రేట్ల సవరణ ద్వారా తగ్గిన వస్తువుల ధరల వాస్తవాలను ప్రజలకు తెలియచెప్పాలి అని డిప్యూటీ సీఎం కోరారు. జీఎస్టీ రేట్ల రేషనలైజేషన్ తర్వాత, అంతకుముందు వివిధ వస్తువుల ధరలు ఏ విధంగా మార్పు జరిగిందో వ్యాపారులు తమ దుకాణాల ముందు సామాన్య ప్రజలకు అర్థమయ్యేలా వివరంగా ప్రదర్శించాలని డిప్యూటీ సీఎం కోరారు. జీఎస్టీ రేట్ల సవరణతో వ్యవసాయ రంగానికి అవసరమైన పరికరాల ధరలు, ఆహార ఉత్పత్తుల ధరలు గణనీయంగా తగ్గుతాయని అన్నారు. సిమెంట్ జీఎస్టీ స్లాబ్ 28 శాతం నుంచి 18 శాతానికి తగ్గించారు, ఫలితంగా సిమెంటు ధరలు తగ్గుతాయి అన్నారు. సిమెంటు ధరలు తగ్గడంతో నిర్మాణరంగం భారీగా పెరుగుదలకు అవకాశాలు ఏర్పడతాయి అని డిప్యూటీ సీఎం వివరించారు. హైదరాబాద్ ఒక నగర రాజ్యాంగ మారుతుంది, రాష్ట్రవ్యాప్తంగా అర్బనైజేషన్ పెరుగుతుంది తద్వారా ఇన్ఫ్రారంగం వ్యాపారాన్ని వ్యవస్థీకృతం చేసుకోవడానికి ఉపయోగపడుతుందని డిప్యూటీ సీఎం తెలిపారు. తగ్గుతున్న సిమెంటు ధరల వివరాలను వ్యాపారులు తమ దుకాణాల ముందు ప్రదర్శించాలని కోరారు. ఐటీసీ (ఇన్పుట్ టాక్స్ క్రెడిట్) వాస్తవంగా వ్యాపారం చేసే వారికి ఇది ఉపయోగకరం అడ్డదారులు తొక్కే వారి వల్ల రాష్ట్ర ఆదాయానికి నష్టం చేకూరుతుందని డిప్యూటీ సీఎం తెలిపారు. నిబద్ధతతో స్వచ్ఛంగా వ్యాపారం చేసేవారు అడ్డదారులు తొక్కే వ్యాపారుల సమాచారాన్ని రాష్ట్ర ప్రభుత్వానికి అందించాలని డిప్యూటీ సీఎం వ్యాపారులను కోరారు. వ్యాపారులకు ఎటువంటి ఇబ్బందులు ఉన్న చర్చించేందుకు సిద్ధంగా ఉన్నాం, రాష్ట్ర ప్రభుత్వ ద్వారాలు నిరంతరం తెరిచే ఉంటాయి అని డిప్యూటీ సీఎం భరోసా ఇచ్చారు. వ్యాపారులు ప్రభుత్వం దృష్టికి తెచ్చే సమస్యలను చర్చించి పరిష్కరించి సులభతరమైన వ్యాపారం చేసుకునే అవకాశాన్ని రాష్ట్రవ్యాప్తంగా కల్పిస్తామని అన్నారు. ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం పెద్ద ఎత్తున ఆదాయాన్ని కోల్పోతుంది, ప్రజలకు ఆ ఫలాలు చేరాలంటే వ్యాపారులు భాగస్వాములు కావాలని కోరాలంటూ సీఎం రేవంత్ రెడ్డి గారు యావత్ క్యాబినెట్ వారి అభిప్రాయంగా తెలియజేయాల్సిందిగా కోరారని డిప్యూటీ సీఎం వివరించారు. సమావేశంలో ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, కమర్షియల్ టాక్స్ ప్రిన్సిపల్ సెక్రెటరీ రిజ్వీ, కమిషనర్ హరిత తదితరులు పాల్గొన్నారు. బీమా, డెయిరీ, ఎలక్ట్రానిక్స్ రంగాలకు చెందిన వ్యాపారులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.

# అటవీ అధికారులపై దాడులు చేస్తే పీడీ యాక్టులు పెడతాం

- అటవీ శాఖ అసోసియేషన్ సమావేశంలో మంత్రి సురేఖ స్పష్టీకరణ
- హర్షం వ్యక్తం చేసిన ఫారెస్టు అసోసియేషన్ అధికారులు
- ప్రిన్స్ పల్ సెక్రటరీ అహ్మద్ నదీమ్, పీసీసీఎఫ్ డాక్టర్ సువర్ణ



హైదరాబాద్ (జనంసాక్షి) : అటవీ అధికారులపై దాడులు చేస్తే పీడీ యాక్టులు పెడతామని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ స్పష్టం చేశారు. మంగళవారం తెలంగాణ సచివాలయంలో రాష్ట్ర అటవీ శాఖ అధికారుల అసోసియేషన్ సంఘాలతో మంత్రి సురేఖ, ప్రిన్స్ పల్ సెక్రటరీ అహ్మద్ నదీమ్, పీసీసీఎఫ్ డాక్టర్ సువర్ణ, సునీత భగవత్, తదితరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అటవీ అధికారుల సంఘాల నాయకుల తమ సమస్యలు చెప్పుకున్నారు. అనంతరం మంత్రి సురేఖ మాట్లాడుతూ... తాను ఫారెస్టు సిబ్బందికి ఒక అక్కగా అండగా ఉంటానని చెప్పారు. ఫారెస్టు ఉద్యోగుల సమస్యలు వినేందుకు తాను ఎప్పుడూ అందుబాటులో ఉంటానన్నారు. చిన్న చిన్న విషయాలు శాఖపరంగా మనమే పరిష్కరించు కుందామని గుర్తు చేశారు. కీలక అంశాలు సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిద్దామని చెప్పారు. మనమంతా ఒక ఫ్యామిలీ అని మంత్రి కొండా సురేఖ గుర్తు చేశారు. ఎందుకంటే, అటవీ శాఖకు, ఫారెస్టు ఉద్యోగులే ఫ్రంట్ రన్నర్స్ అని తెలిపారు. అలాంటి ఉద్యోగుల కోసం పని చేయడం తన బాధ్యత అని మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. పోలీసులకు ఎటువంటి జీత భత్యాలు ఇస్తున్నారో... అటవీ అధికారులకు అంతే స్థాయిలో ఇచ్చేందుకు తాను ప్రత్యేకంగా కృషి చేస్తానని చెప్పారు. అయితే, మంత్రి సురేఖ స్పందనకు సమావేశంలో పాల్గొన్న అటవీ అధికారుల అసోసియేషన్ నాయకులంతా హర్షం వ్యక్తం చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అటవీ అధికారులకు అవార్డులు ఇచ్చేవారని... రాష్ట్ర ఆవిర్భావం తర్వాత ఈ అవార్డులు ఇవ్వడం ఆపేశారని మంత్రి సురేఖ గుర్తు చేశారు. అయితే, ఇటీవల జరిగిన అటవీ శాఖ రివ్యూలో సీఎం దృష్టికి తీసుకెళితే ఆయన సుముఖత వ్యక్తం చేసిన విషయాన్ని మంత్రి సురేఖ సమావేశంలో ప్రస్తావించారు. తెలంగాణ వచ్చిన తరువాత ఈ తరహాలో మంత్రి సపోర్టు చేయడం తొలిసారి అని ఫారెస్ట్ ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు.

# ఆరోగ్యశ్రీ సేవలు యధావిధిగా కొనసాగించాలి

- ప్రైవేట్ హాస్పిటళ్ల యాజమాన్యాలకు ఆరోగ్యశ్రీ సీఈవో ఉదయ్ కుమార్ విజ్ఞప్తి



హైదరాబాద్ (జనంసాక్షి) : ఆరోగ్యశ్రీ సేవలు యథావిధిగా కొనసాగించాలని ప్రైవేట్ హాస్పిటళ్ల యాజమాన్యాలకు ఆరోగ్యశ్రీ సీఈవో ఉదయ్ కుమార్ విజ్ఞప్తి చేశారు. వైద్య సేవల నిలిపివేత నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలని ఆయన కోరారు.కొత్త ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఆరోగ్యశ్రీ కింద ఉచిత వైద్య పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచడంతో పాటు, గడిచిన 21 నెలల్లో 1779 కోట్లను హాస్పిటళ్లకు ప్రభుత్వం చెల్లించిందని ఆయన వెల్లడించారు. ప్యాకేజీల చార్జీల పెంపు కోసం ప్రైవేటు హాస్పిటళ్ల యాజమాన్యాలు దశాబ్దకాలం ఎదురుచూశాయని, ఈ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే 1375 వైద్య చికిత్సల చార్జీలను సగటున 22 శాతానికిపైగా పెంచిన విషయాన్ని సీఈవో గుర్తు చేశారు. కొత్తగా 163 రకాల ఖరీదైన వైద్య సేవలను ఆరోగ్యశ్రీలో చేర్చి పేషెంట్లను ప్రభుత్వం ఆదుకుందన్నారు. చార్జీల పెంపు, కొత్త ప్యాకేజీల చేర్పుతో అదనంగా రూ.487.29 కోట్లు పేషెంట్ల కోసం ప్రభుత్వం ఖర్చు చేస్తోందన్నారు. 2014 నుంచి 2023 నవంబర్ వరకూ సగటున నెలకు రూ.57 కోట్లు హాస్పిటళ్లకు చెల్లించగా, 2023 డిసెంబర్ నుంచి 2024 డిసెంబర్ వరకూ సగటున నెలకు రూ.75 కోట్లు చెల్లించామన్నారు. ప్రస్తుతం నెలకు ?95 కోట్లు చెల్లిస్తున్నామని, హాస్పిటళ్ల యాజమాన్యాల విజ్ఞప్తి మేరకు నెలకు వంద కోట్లు చెల్లించేందుకు ప్రభుత్వం అంగీకరించిందని ఉదయ్ వెల్లడించారు. హాస్పిటల్స్ యాజమాన్యాల ఇతర విజ్ఞప్తుల విషయంలోనూ ప్రభుత్వం సానుకూలంగా ఉందని ఉదయ్ తెలిపారు. ఈ నేపథ్యంలో సేవల నిలిపివేత నిర్ణయాన్ని విరమించుకోవాలని హాస్పిటళ్ల యాజమాన్యాలకు సీఈవో విజ్ఞప్తి చేశారు.

# త్వరలో కిషోర బాలికా సంఘాలు

- కౌమార వయసులో ఉన్న బాలికల సంరక్షణ, ఆరోగ్యం, పోషకాహారం, నైపుణ్య శిక్షణ, ఉపాధి అవకాశాల కల్పన వంటి అంశాలపై ప్రత్యేకంగా పనిచేయనున్న కిశోర బాలికా సంఘాలు
- ప్రకటించిన పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. ధనసరి అనసూయ సీతక్క




హైదరాబాద్, సెప్టెంబర్ 16 (జనంసాక్షి) : మహిళా స్వయం సహాయక బృందాల తరహాలోనే కౌమార బాలిక సంఘాలను ఏర్పాటు చేస్తామని పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. ధనసరి అనసూయ సీతక్క ప్రకటించారు. కౌమార బాలిక సంఘాల ఏర్పాటు పై అధికారులకు మంత్రి సీతక్క ద్వేషం చేశారు. కౌమార బాలిక సంఘాల ఏర్పాటుతో ఎన్నో సామాజిక రుగ్మతలను రూపుమాపవచ్చని పేర్కొన్నారు. బేగంపేటలోని జ్యోతి రావు పూలే ప్రజా భవన్‌లో కౌమార బాలికల భద్రత, ఆరోగ్యం, పోషణ, సాధికారత అంశాలపై రాష్ట్రస్థాయి అవగాహన కార్యక్రమాన్ని మంత్రి సీతక్క ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని సెర్ప్, మహిళా-శిశు అభివృద్ధి శాఖ, యూనిసెఫ్ ఆధ్వర్యంలో డీఆర్డీవోలు, అదనపు డీఆర్డీవోలు, డీడబ్ల్యూఓస్ కోసం ప్రత్యేకంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ 14 నుంచి 18 సంవత్సరాల మధ్య వయసు జీవితంలో అత్యంత కీలక దశ అని, ఈ దశలో సరైన మార్గదర్శకం ఇస్తే కౌమార బాలికలు సమాజానికి దారిదీపమవుతారని అన్నారు. బాల్యవివాహాలు, చదువు మానేయడం, రక్తహీనత, పోషక లోపం, వేధింపులు వంటి ఎన్నో సవాళ్లు కౌమార దశలో బాలికలు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ప్రతి బాలికకు అవకాశాలు కల్పించడమే నిజమైన సాధికారత అని స్పష్టం చేశారు. మహిళా స్వయం సహాయక సంఘాల తరహాలోనే కిశోర బాలిక సంఘాలను ఏర్పాటు చేయాలని మంత్రి సీతక్క సూచించారు. సమాజంలో వ్యాపిస్తున్న అనేక రుగ్మతలకు చెక్ పెట్టగల శక్తి కిశోర బాలిక సంఘాల్లో ఉందని, వీటిని బలోపేతం చేస్తే బాలికలు ఎదుర్కొంటున్న సమస్యలకు సమగ్ర పరిష్కారం లభిస్తుందని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. గ్రామాల వారీగా అధికారులు ఈ సంఘాలను ఏర్పాటు చేసి అవగాహన కార్యక్రమాలు కొనసాగించాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్, అదనపు సీఈఓ కాత్యాయని, మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్, డైరెక్టర్ జి. సృజన, యూనిసెఫ్ చైల్డ్ ప్రొటెక్షన్, కౌమార, యువజన అభివృద్ధి అధికారి ఎం. మురళీకృష్ణ, తరుణి సంస్థ చైర్‌పర్సన్ మమత రఘువీర్ తదితరులు పాల్గొన్నారు.



# మైదం మహేశ్ కుటుబానికి కెటిఆర్ అండ


ములుగు, సెప్టెంబర్ 16 (జనంసాక్షి) : ములుగు మున్సిపాలిటీలో పారిశుధ్య కార్మికుడిగా పనిచేస్తున్న మైదం మహేష్ ఐదు నెలలుగా వేతనం అందలేదని మనస్థాపంతో ఈ నెల మూడవ తేదీన ఆత్మహత్య చేసుకున్నాడు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇటీవల మృతుని కుటుంబ సభ్యులతో మాట్లాడి పార్టీ తరఫున అండగా ఉంటామని హామీ ఇచ్చారు .కేటీఆర్ సమకూర్చిన ఐదు లక్షల రూపాయల విలువైన బాండ్లను మంగళవారం బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు లక్ష్మణరావు, నియోజకవర్గ ఇన్‌చార్జ్ బడే నాగజ్యోతి, స్థానిక బీఆర్ఎస్ నాయకులతో కలిసి మహేష్ భార్య, పిల్లలకు మాధవరావు పల్లెలోని వారి స్వగృహంలో అందజేశారు.

# బలహీన వర్గాలే లక్ష్యంగా మానవ అక్రమ రవాణా

- బాధితుల్లో సగానికిపైగా బలవంతపు లేదా బాండెడ్ లేబర్స్
- బాధితులకు న్యాయం చేసేలా ఐజేఎం కృషి ప్రశంసనీయం
- 'హ్యూమన్ ట్రాఫికింగ్, బాండెడ్ లేబర్'పై వర్క్ షాప్‌లో మీడియా అకాడమీ చైర్మన్ కే.శ్రీనివాస్ రెడ్డి




హైదరాబాద్ (జనంసాక్షి) : పేదరికంలో జీవిస్తున్న, బలమైన కుటుంబ నిర్మాణం లేని, తక్కువ విద్య ఉన్న దిగువ సామాజిక వర్గాల వారిని లక్ష్యంగా చేసుకుని కొన్ని ముఠాలు మానవ అక్రమ రవాణా చేసి వారి చేత వెట్టి చాకిరి చేయిస్తున్నట్లు తెలంగాణ మీడియా అకాడమి చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మంగళవారంనాడు నాంపల్లిలోని తెలంగాణ మీడియా అకాడమి ఆడిటోరియంలో 'హ్యూమన్ ట్రాఫికింగ్ మరియు బాండెడ్ లేబర్' అంశాలపై తెలంగాణ మీడియా అకాడమీ మరియు ఇంటర్నేషనల్ జస్టిస్ మిషన్ (ఐజేఎం) సంయుక్తంగా వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, భారతదేశంలో మానవ అక్రమ రవాణా సమాజంలో అత్యంత దుర్బల వర్గాల వారిపై ప్రభావం చూపుతుందన్నారు. బాధితుల్లో సగానికి పైగా బలవంతపు లేదా బాండెడ్ లేబర్‌లో ఉన్నారని, వారంతా వారు ఇటుక బట్టీలు, గృహ నిర్మాణం, ప్రాజెక్టు పనులు, బహుళ అంతస్తులలో పనులు, వస్త్ర కర్మాగారాలు, వ్యవసాయం లేదా రాతి గనులలో రోజుకు 12 గంటలు లేదా అంతకంటే ఎక్కువ పని చేస్తున్నారని అలాంటి వారిని గుర్తించి మీడియా ప్రతినిధులు రిపోర్టింగ్ ద్వారా ప్రజలకు అవగాహన కలిగించాలన్నారు. వారంతా దళారుల చేత మోసగించినవారై అన్నారు. దళారులు వారికి కూలి పని కల్పిస్తామని ముందుగానే అత్యధిక డబ్బులు ఆశ చూపి వడ్డీ ద్వారా అప్పులు సమకూర్చి వారి జీవితాలను, వారి కుటుంబాలను చిన్నా భిన్నం చేస్తున్నారని ఆయన అన్నారు. వీరిని ఆయా యజమానులు మనుషులలాగా కాకుండా కేవలం వస్తువులుగా చూస్తూ, ఇసడించుకుని తక్కువ స్థాయి వ్యక్తులుగా ముద్రవేసి వారి జీవితాలను చెరిపెస్తున్నారని ఆయన పేర్కొన్నారు. దశాబ్ద కాలంగా కొన్ని కుటుంబాలు తరతరాలుగా బంధించబడిన శ్రమను అనుభవిస్తాయని వారికి విముక్తి కలిగేలా చూడాల్సిన బాధ్యత మీడియాపై ఉందన్నారు. మరణించిన కార్మికుల అప్పులు వారి పిల్లలు, తోబుట్టువులు, తల్లిదండ్రులకు బదిలీ చేసి ఇంకా వేదిస్తున్న సంఘటనలు అనేకం ఉన్నాయన్నారు. గృహ పని మరియు నిర్మాణం వంటి తక్కువ నైపుణ్యం కలిగిన రంగాలలో పని కోరుకునే భారతీయ వలసదారులు వివిధ దేశాలకు వలసల పేరుతో కార్మికులు అక్రమ రవాణాలో చిక్కుకుంటున్నారని తెలిపారు. ఇంటర్నేషనల్ జస్టిస్ మిషన్ (ఐజేఎం) ఎన్జీవోల బృందం మానవ అక్రమ రవాణా నేరాలకు సంబంధించిన దర్యాప్తు ఆధారాలను సేకరించడం, ప్రాణాలతో బయటపడిన వారిని విడిపించడం, అక్రమ రవాణాదారులను అరెస్టు చేయడంలో పోలీసులకు సహకారం అందించి బాధితులకు తగు న్యాయం చేసేలా కృషి చేస్తోందని ఆ బృందం సభ్యులు ఈ శిక్షణలో బోధించారు. కార్యక్రమంలో తెలంగాణ మీడియా అకాడమి కార్యదర్శి నాగులపల్లి వెంకటేశ్వర రావు, ఐజేఎం మీడియా కమ్యూనికేషన్స్ అధిపతి ప్రియా అబ్రహం, ఐజేఎం ప్రతినిధులు, తదితరులు పల్గొన్నారు.



# విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పు

- విద్యార్థులకు గుణాత్మకమైన విద్యా బోధనను అందించాలి
- ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన మౌలిక వస్తువుల కల్పన
- రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్




హైదరాబాద్ (జనంసాక్షి) : విద్య వ్యవస్థలో ఒక విప్లవాత్మక మార్పు తెచ్చిందని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మంగళవారం అబిడ్స్ లోని స్టాండ్లీ కాలేజీలో విద్యాశాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం -2025 సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హరి చందన దాసరితో కలసి మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జన్మనిచ్చిన తల్లిదండ్రుల తర్వాత స్థానం గురువులకే దక్కుతుందని మంత్రి స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పు తెచ్చిందని, ప్రతి విద్యార్థికి గుణాత్మకమైన విద్య బోధన అందించే దిశగా ఉపాధ్యాయులు ప్రత్యేక కృషి చేయాలని మంత్రి సూచించారు. సెప్టెంబర్ 5 సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకుంటామని, ఆరోజు రాష్ట్రస్థాయి కార్యక్రమాలు ఉన్నందున హైదరాబాద్ జిల్లా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు మంగళవారం జరుపుకుంటున్నామని మంత్రి పేర్కొన్నారు. హైదరాబాద్ జిల్లాలో 108 మంది ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు అందుకుంటున్న వారందరికీ ప్రత్యేక శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు. ఈ పురస్కారం నిరంతర శ్రమకి, అంకిత భావానికి దక్కిన గుర్తింపు మాత్రమేనని ఆయన అన్నారు. ఉపాధ్యాయులు పాఠ్యపుస్తకాలోని పాఠాలు చెప్పే యంత్రాలు కాదు విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే శిల్పులని అన్నారు. విద్యార్థులలో జ్ఞానాన్ని నైతిక విలువలను క్రమశిక్షణ నింపి వారిని ఉత్తమ పౌరులుగా మార్చే మహోన్నతమైన బాధ్యత ఉపాధ్యాయులకే ఉంటుందని అన్నారు. విద్యార్థులే దేశ సంపద అని తరగతి గదిలో దేశ భవిష్యత్తు ఉన్నందున మీరు నాటే జ్ఞానబీజాలే రేపటి సమాజానికి ఫలాలను ఇచ్చే మహ వృక్షాలుగా విద్యార్థులు ఎదుగుతారని మంత్రి పేర్కొన్నారు. హైదరాబాద్ నగరం ఐటీ ఫార్మా రంగాలకే కాదని విద్య రంగానికి కూడా రాజధాని గా విలసిల్లుతుందని అన్నారు. జిల్లా అక్షర శాతం 83 కి పైగా ఉండడం మనందరికీ గర్వకరణమని అన్నారు. ప్రజాపాలన ప్రభుత్వంలో విద్యా వ్యవస్థను సమూలంగా ప్రక్షాళన చేసి ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలను మార్చేందుకు కంకణం కట్టుకున్నామని స్పష్టం చేశారు. జిల్లాలో అమ్మ ఆదర్శ పాఠశాల ప్రోగ్రాం కింద పాఠశాల మరమ్మత్తులు చేయడం, డిజిటల్ తరగతి గదులు, ఏఐ పాఠాలు, యంగ్ ఇండియా ప్రభుత్వ పాఠశాలలు వంటి ఎన్నో కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని అన్నారు. తల్లిదండ్రులతో సమానంగా గౌరవించబడే వృత్తి లో ఉన్న ఉపాధ్యాయులు రాబోయే సమాజాన్ని తయారు చేసే బాధ్యతను ముందుకు తీసుకెళు తున్న మీ అందరికీ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు అభినందనలు తెలిపారు. మరింత గురుతర బాధ్యత అనే అంశాన్ని సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా మనం జ్ఞాపకం చేసుకోవడమే ఉపాధ్యాయ దినోత్సవమని మంత్రి స్పష్టం చేశారు. గతంలో పేదలకు ఇవ్వడానికి భూములు ఆర్థికంగా సహకరించడానికి భూములు ఉండే ఇప్పుడు సమాజానికి ఇవ్వడానికి అభివృద్ధికి ఉపయోగపడేది ఒకేఒకటి విద్య మాత్రమే అని రాష్ట్ర ముఖ్యమంత్రి గారు చెప్తున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యాబోధన నామోషి కాదని విద్యార్థులందరినీ విశ్వాసం కల్పిస్తూ పుణాత్మకమైన విద్య అందించి ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దడానికి మీరే వారదులని మంత్రి స్పష్టం చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ హరి చందన దాసరి మాట్లాడుతూ మొదటి గురువు తల్లిదండ్రులు, తరువాత ఉపాధ్యాయులేనని విద్యారంగంలో ప్రభుత్వం సమూల మార్పులు తెచ్చామన్నారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370